
ఆంధ్రసచిత్రవార
పత్రిక




"జ్వాలా ద్వీప రహస్యం"లో కృష్ణకుమారి.

శరవేగంతో వస్తోంది!

పద్మశ్రీ వారి
సమ్మోహనాస్త్రం


ప్రేమించి చూడు



నాగేశ్వరరావు ♡ జగ్గయ్య
రేలంగి ♡ గుమ్మడి ♡ చలం
రాజశ్రీ ♡ కాంచన ♡ గిరిజ
శాంతకుమారి
అల్లు రామలింగయ్య | రావికొండలరావు

మాటలు: ముళ్ళపూడి వెంకటరమణ
పాటలు: ఆత్రేయ. ఆరుద్ర. దాశరధి. సి. నారాయణరెడ్డి. శ్రీశ్రీ. ముళ్ళపూడి
సంగీతం: వేణు. ఫోటోగ్రఫీ: పి. ఎల్. రాయ్. కూర్పు: NM శంకర్

నిర్మాత: వి. వెంకటేశ్వర్లు B.A.
దర్శకుడు: పి. పుల్లయ్య
శ్రీ ఫిలింస్ విడుదల


జగపతి పిక్చర్స్
అంతస్తులు
దర్శకత్వం
నిర్మాత
వి.మధుసూదనరావు...వి.రాజేంద్రప్రసాద్, B.Sc.,
వాణీ రిలీజ్
REVATHI
Roopkala

మనలో మాట

జవహర్‌లాల్ నెహ్రూ మరణించి ఇప్పటికి ఒక సంవత్సరం కావస్తోంది. ఆయన ఈ దేశంలో తీసుకురావటానికి ప్రయత్నించిన ఎన్నో మార్పులలో ఒకదానిని గురించి ఒక విలేఖరి వ్రాసిన వ్యాసం ఒకటి మాత్రం ఈ సంచికలో వేస్తున్నాము...

*　　　*　　　*

శ్రీ కె. వి. గోపాలరత్నంగారి వ్యాసం ఒకటి ఇంతకుముందు ప్రచురించాము. ఈవారం వేసిన వ్యాసంలో ఆయన క్రీడారంగంలో ఆడవారు మగవారిని ఎదిరిస్తే ఎటువంటి పరిణామాలు ఏర్పడుతాయో ఊహించినట్లు కనిపిస్తుంది...

*　　　*　　　*

'సంపెంగలు - సన్నజాజులు' సీరియల్ నవల యీ వారంతో అయిపోతున్నది. వచ్చేవారం ప్రారంభం కాబోయే సీరియల్‌కు సంబంధించిన ప్రకటన ఒకటి ఇదే పేజీలో చూడవచ్చు. కొత్త సీరియల్ రచయిత మా పాఠకులకు సుపరిచితులే.

*　　　*　　　*

న్యూస్ ప్రింట్ 'కు సంబంధించిన అంశులు కొనసాగుతున్నప్పటికీ యీ వారం అతికష్టంమీద అదనంగా ఎనిమిది పేజీలు వేయగలిగాము.

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 28—5—'65
విశ్వావసునామ సం॥ వైశాఖమాస బహుళ ద్వాదశి
సంపుటము : 57 సంచిక 39

స్థాపితము :
1908

*

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీథి, మద్రాసు-1

చందా వివరాలు

ఇండియా రూ. 15.60. ఇతర దేశాలకు ఓడమీద (Sea Mail) రూ. 28 60. విమానం ద్వారా (Air Mail) బ్రిటన్, జర్మనీ, ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాలు రూ. 120 00. అమెరికా రూ. 176.80. ఆస్ట్రేలియా రూ. 148.20.

విడిప్రతి	30 పై.
సంవత్సర చందా	15.60 పై.
6 మాసాల చందా	7.80 పై.

విషయానుక్రమణిక

ముఖచిత్రం : నాగరత్నం (ఫొటో: ప్రభాకర్)

మధ్యపేజీలలో :
"ప్రేమించి చూడు"లో కాంచన, జగ్గయ్య.

ఉత్తరాలు

ముఖచిత్రం

వారపత్రిక సినీనటి రాజసులోచన ముఖచిత్రముతో చూడముచ్చటగానున్నది. రాబోవు వార పత్రికలు కూడా ఈ విధముగనే వెలువడవలెనని కోరుచున్నాను

కె. భాస్కర్ జయచంద్ర (అనంతపురం)

బాలసాహితి

ఈమధ్య పత్రికలో వెలువడుచున్న బాలసాహితి చదువు చున్నాను. మవుల్వీనసీరుద్దీన్ కథలు చదువు చున్నాను. చాలా బాగుంటున్నాయి.

బొమ్మకంటి రమేష్ (తుని)

క థ లు

పత్రికలో ప్రకటింపబడిన "శ్రుతి తప్పిన వీణ" చాల బాగుంది.

ఇందులో ప్రవీణ పాత్ర చాల ఆకర్షణీయముగాన గాను, అందముగాను వుండి, ప్రవీణ స్నేహితురాలు నర్మద కరుణాకరము, ప్రవీణాల సంబంధము తెలుసుకొన్న పిదప స్త్రీపై ఇచ్చిన ఉపన్యాసము చాల మృదు మధురమై, రమ్యముగా, సులభశైలితో వర్ణించబడి చాల బావుంది పాఠకులను ఆకర్షించి ఉంటుందను కొంటాను

రచయిత్రి వర్ణించిన స్త్రీ స్వేచ్ఛ చాల బాగుండి, నన్ను ప్రఫుల్లితునిగా చేసింది. రచయిత్రిగార్కి నా హృదయపూర్వక అభివందనలు అందచేయ గలరని కోరుచున్నాను

పి చంద్రశేఖర్ (జోగిపేట్)

* * *

"ఆఫీసర్‌తో కాంప్‌కి" అనే కథ చదివాను చాలా బాగుంది ప్రసాద్‌గారి మాదిరిగానే నేను కూడా ఆంధ్రప్రదేశ్‌నుండి వెయ్యి మైళ్ల దూరంగా (ఢిల్లీ) లో ఉద్యోగం చేస్తున్నాను ప్రసాద్ గారు కథను చాలా అనుభవముతో రాశారు. నేను చాలామందిని చూశాను యిక్కడివాళ్లు హిందీ ఎక్కువగా మాట్లాడుతారు యిక్కడ వీళ్ళకు యింగ్లీష్ సరిగ్గా రాదు ఉదాహరణగా 'ఆఫీసర్ లేదా?' అన్న ప్రసాద్‌గారి ప్రశ్నకు యిక్కడివాళ్లు యిచ్చిన జవాబు యిది "గ, నోవిల్ కేమ్ యిన్ హాఫ్ అవర్" అన్నారు ఎంత పెద్ద తప్పు చూడండి! యిల్లాగే మాట్లాడుతారు యిక్కడివాళ్లు ఆంగ్లభాషకింత గతి పట్టిందని రచయితతోపాటు నేను ఆశ్చర్యపోతున్నాను రచయితగారు కథను చాలా వాస్తవికంగా వ్రాసినందులకు నా అభివంద నములు.

ఆర్ వెంకటరెడ్డి (న్యూఢిల్లీ)

* * *

వారపత్రికలో శ్రీ చిత్రపు హనుమంతరావు గారు వ్రాసిన 'సిరివరిస్తే' కథ మనస్సుకు హత్తు కునేటట్లుగాను, సిరివరిస్తే కూడా బలీయమయిన విధి దానిని ఎలా అడ్డం త్రిప్పుతుందో వివరిస్తూ చాలా బాగా వ్రాసారు.

ఈ కథకు, గంగాధర్‌గారు వేసిన బొమ్మకు ఏమీ సంబంధం లేదు కథలో 'ప్లాట్‌ఫారం మీద కిరసనాయిలు దీపాలు అంధకారాన్ని ప్రాల ద్రోలడానికి వృథా శ్రమపడి తున్నాయి' అని ఉంది బొమ్మలో ప్లాట్‌ఫారం మీద ఎలక్ట్రిక్ స్తంభం కనబడుతుంది. యిటువంటివి దృష్టిలో వుంచు కుని కథకు కాలానుగుణంగా బొమ్మలు వేస్తే కథలు యింకా రక్తికడ్తాయి.

పాతిమున్నీసా బేగం (భీమవరం)

సీరియల్ కథ

శ్రీ అవసరాల రామకృష్ణారావుగారి "సంపెంగలూ—సన్నజాజులూ" నవల జీవితానిక ప్రతిబింబంగా వాస్తవిక వాతావరణంలో నడుస్తోంది సశేషం అన్న మాట చూడగానే మిప్పైన ఎనలేని కోపం వస్తున్నది.

ఈవారం ప్రచురితమైన "శృతి తప్పిన వీణ" నిజంగా చక్కగా ఉంది. నర్మదచే పలికించిన ప్రతీ మాటా పచ్చి సత్యం. ఇహ చిన్న పాత్రయినా నర్మద పాత్ర సజీవమై నిలచింది. విజ్ఞతతో కూడిన ఇటువంటి పాత్రలంటే నాకుగల అభిమానమే ఈ ఉత్తరం వ్రాయటానికి గల కారణం.

రమాలక్ష్మి (నిజామాబాదు

సినిమా బాలట్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక సంపాదకులకు 7—5—1965 మన వారపత్రికలో సినిమా బ్యాలెట్ అన్న శీర్షికలో విజయవాడనుంచి ఒక పాఠకుడు వ్రాసిన లేఖను చూచి విస్తుపోయాను. ఆ లేఖలో జనవరి 14 న విజయవాడలో ఏ సినిమా థియేటరులోను బాలట్ కాగితాలు ఇవ్వలేదని ఆ పాఠకుడు వ్రాసినది నిజంకాదు. ఆరోజున నేను మొదటి రెండవ ఆటలకు వరుసగా రెండు సినిమా లకు వెళ్ళాను. ఆ రెండు థియేటర్లలోను (శ్రీరామా టాకీస్, శ్రీ దుర్గాకళామందిరము)లలో బ్యాలెట్లు ఇచ్చారు

వీరబొట్ల వెంకటసుబ్బారావు (విజయవాడ)

న్యూఢిల్లీ లేఖ

7—5—1965 పత్రికలో శ్రీ కృష్ణగారి న్యూఢిల్లీ లేఖలో చిన్న పొరపాటు దొర్లింది శ్రీ శాస్త్రిగారి అమెరికా పర్యటనను శ్రీ జాన్సన్ రద్దు చేసుకొనమని ఢిల్లీకి వర్తమానం వచ్చినట్లు వ్రాశారు గాని నిజానికి శ్రీ శాస్త్రిగారి అమెరికా పర్యటనను వాయిదా వేసుకొనమని శ్రీ జాన్సన్ కోరారు

ఈ వారం పత్రికలో 'మయసభ' కథ చాల బాగున్నది రచయిత శ్రీ వై. వి రామారావుగారికి ప్రచురించిన మీకు నా కృతజ్ఞతలు 'శ్రుతితప్పిన వీణ'నర్మద పాత్ర ద్వారా ప్రేమ వివాహాలపై తమ కున్న వ్యతిరేకాభిప్రాయాలను రచయిత్రి వెలి బుచ్చారు

సినీ శీర్షికలో ఇకముందు పేజీలు ఎక్కువగా కేటాయించమని మా మనవి

ఏకం గోవింద్‌రావ్ (రాజమండ్రి)




జవహర్ లాల్ నెహ్రూ

పాశ్చాత్య ప్రభావాల వల్ల భారతీయ మేధావులలో చాలామంది మానవజాతి హేతువాదాన్ని స్వీకరించి పురోగమించగలదనే అభిప్రాయంతో, మొత్తం మీద ఏకీభవిస్తున్నారనటంలో అతిశయోక్తి లేదేమో; కాని, మళ్లీ పాశ్చాత్య భావాలవల్లనే అధికంగా వృద్ధి పొందిన, జాతీయభావాలు అటువంటివారిని ఈ దేశ చరిత్ర విషయంలో మాత్రం మరోకవాదాన్ని బలపరచేట్లు చేస్తాయేమో అనిపిస్తుంది. కృతయుగం నుంచి కలియుగంలోకి దిగజారిపోయినట్లు ఈ దేశంలో ఎప్పుడో ఒక స్వర్ణయుగం ఉండేదనీ, అది క్రమంగా చెడిపోయి, చివరికి పరదేశాలవారికి లొంగిపోవడంతో బాటు ఇక్కడి సంస్కృతి బాగా దిగజారిపోయిందనీ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నవారు ఎందరో నమ్మినట్లు మనం ఊహించవచ్చు. ఈ నమ్మకం కలవారి ఊహాలు స్పష్టంగా వారికే అర్థం అయినా అవకపోయినా వారివైఖరి మీద దీని ప్రభావం బలవత్తరమయినదే అని చెప్పాలి. ఒకవైపు ఆధునిక యంత్ర, విజ్ఞానయుగంలోకి రావాలనే అభిలాష ఉన్నప్పటికీ మరోకవైపు ఇటువంటి అభివృద్ధికి 'సహేతుకం కాని' అభిమానాలు అడ్డువచ్చే అవకాశం ఉంటుంది. ఇతర దేశాలపట్ల అహంకారంతో ప్రవర్తించే ధోరణి సంగతి సరేసరి. భారతీయులు తక్కిన 'జాతుల' వారి కన్నా ఎక్కువ 'ఆధ్యాత్మికచింతన' 'ఆత్మవికాసం' కలవారనే ఆత్మస్తుతి మనదేశంలో చాలా తరచుగా వినిపిస్తూ ఉంటుంది. ఆత్మగౌరవం, దేశాభిమానం లేకపోతే జాతి సమైక్యత, దానివల్ల లభించే పురోగమనం సాధ్యం కావనే వాదాన్ని కొట్టిపార వెయ్యలేము. ఇటువంటి భావాలు లేకపోయినట్లయితే, జాతీయోద్యమం ఉండేదే కాదు, భారతదేశ ప్రజలలో ఎన్నో కొత్త చైతన్యాలు కలిగి ఉండేవే కావు. పురాణ యుగాలు స్వర్ణయుగాలు అని వాదించే బదులు ఒకప్పుడు భారతదేశంలో తక్కిన సమాకాలీన సమాజాలలో లేనివికాసం ఏర్పడిందనీ, ఏవో కొన్ని కారణాల వల్ల ఇంకా వికసించటానికి బదులు ఇక్కడి సమాజం, లేక సమాజాలు, స్తంభించిపోవటం జరిగిందనీ అంగీకరించటం సత్యానికి దూరం కాకుండా ఉండటమే నేమో! ఇలా అంగీకరించిన తర్వాత పరస్పర విరుద్ధంగా కనిపించే వాటిని కొన్నిటిని మనం స్వీకరించవచ్చు. పాతకాలపు విషయాల మీద ద్వేషంతో మన సాంస్కృతికి చైతన్యాన్ని రూపుమాపాలనే ప్రయత్నాన్ని విరమించుకొని ఆధునిక నాగరిక జీవనంతో దానిని సమ్మేళనం చేసే ప్రయత్నాలు చేసుకోవచ్చు.

జవహర్ లాల్ నెహ్రూ జీవితం ఈ రకం సమ్మేళనం సాధించే ప్రయత్నానికి ఒక గొప్ప నిదర్శనం అన్నా అతిశయోక్తి లేదు. పరిపాలకుడుగా, రాజకీయ నాయకుడుగా నెహ్రూ ఎటువంటి వాడని మనం అనుకున్నా, సాంస్కృతికాభిమానాలు రాజకీయ, సాంఘికాభిమానాలుగా మారే ప్రమాదాన్ని ఆయన చాలా మట్టుకు అరికట్టారని అంగీకరించాలి. కాని మత సంబంధమయిన అంత్యక్రియలు అక్కర లేదని జవహర్ లాల్ నెహ్రూ కోరినప్పటికీ వాటిని ఆయన దేహానికి జరపడం ఒక ఆందోళన కలిగించే ధోరణికి చిహ్నమేమో అనే అనుమానం కూడా మనల్ని పీడిస్తుంది.

—(ఒక విలేఖరి)


గుండె బాగానే కొట్టుకుంటున్నది
మీగుండె కూడా దివ్యంగా వుంది
కోసిగిన్
చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకొని ఏం లాభం?
శాస్త్రి గారి మాస్కో ప్రయాణం
ఇండియా రష్యా ఏకీభావం
భారత ప్రధానికి ఘనస్వాగతం
డెప్యూటీ లీడర్ ఎన్నికలో
శాస్త్రి గారికి విజయ లక్ష్మీ వందనం
మొరార్జీకి దుర్వార్త
OOMMEN
వేడి మరీ ఎక్కువై పోతున్నదే!
ప్రజల ఆగ్రహం
జయప్రకాష్


గుండె బాగానే కొట్టుకుంటున్నది
మీ గుండె కూడా దివ్యంగా వుంది
కోసిగిన్
చేతులు కాలిం తర్వాత ఆకులు పట్టుకొని ఏం లాభం?
శాస్త్రి గారి మాస్కో ప్రయాణం
ఇండియా రష్యా ఏకీభావం
భారత ప్రధానికి ఘనస్వాగతం
డెప్యూటీ లీడర్ ఎన్నికలో శాస్త్రి గారికి విజయలక్ష్మి వందనం
మొరార్జీకి దుర్వార్త
వేడిమిరి ఎక్కువైపోతున్నదే!
ప్రజల ఆగ్రహం
జయప్రకాష్
COMMEN

న్యూఢిల్లీ లేఖ

కాంగ్రెసులో నాయకత్వపు కొరత!

లోక్‌సభలో బడ్జెట్ సమావేశం అనిశ్చితంగా వాయిదా వేయబడింది ముఖ్యంగా ఈవారం సమావేశంలో పాకిస్తాన్ దురాక్రమణ ప్రముఖ స్థానం వహించింది లోక్‌సభలోని పార్లమెంటు సంఘాలపై ఆరుగురు సభ్యులుగల సంఘ మొకటి దాడి జరిపింది కాంగ్రెసులో రెండవపార్టీ తల ఎత్తుతున్నది.

చైనా పాకిస్థాన్ దురాక్రమణలకు ఇండియా బాగా ఉపయోగపడింది. మిలిటరీ సంబంధంగా గత పదిహేడేళ్ళనుంచి ఇండియా బలహీనంగానే ఉన్నది. అదే ఈ దురాక్రమణకి కారణం. అంతేగాక అసలు కాంగ్రెస్‌లో సరైన నాయకత్వమే కొరవడిందని చెప్పవచ్చు. రైల్వేమంత్రి శ్రీ హెచ్. ఎం. పటేల్ తమ 60వ జన్మదినోత్సవ సందర్భంలో మాట్లాడుతూ కొన్ని వాస్తవాలను బహిర్గతం చేశారు. స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ తన దృష్టిని జైళ్ళకు వెళ్ళటంమీదే కేంద్రీకరించింది కాని సరైన పరిపాలకులను తయారుచేయటం పట్ల చాలా అలక్ష్యాన్ని ప్రదర్శించింది నిజమైన కాంగ్రెస్ వాదిగా ఆయన ఈ నిజాల్ని బయటపెట్టి ఉండకూడదు. ఆ మాటకొస్తే బ్రిటిష్ వాళ్ళంత తేలికగా, త్వరగా దేశాన్నుంచి వెళ్ళగొట్టబడ్తారని మహాత్మాగాంధీ కూడా ఊహించలేదు.

ఎలా చూసినా, ఏ స్థానంలో చూసినా సరైన నాయకత్వమే కొరవడింది ఉదాహరణకి విషయం చెప్పుకుందాం రెండవ ప్రపంచయుద్ధంలో డన్‌కిర్క్ పతనానంతరం కన్సర్వేటివ్ ప్రభుత్వం పడిపోలేదు సరైన నాయకుడు సిద్ధంగా ఉన్నాడు కాబట్టి అది తన నాయకుణ్ణి మార్చుకున్నది అసమర్థత, అప్రయోజకత్వం కేంద్రంలో కొనసాగుతున్నయంటే దానికి కారణం డిప్యూటీ మంత్రుల దగ్గర్నుంచీ ప్రతి వ్యక్తి తమతమ స్థానాలను సురక్షితం చేసుకోడమే

ఇంత సుస్థిరంగా ఉంటూ కూడా పాకిస్థాన్ దురాక్రమణదారుల దయాదాక్షిణ్యాలకు దేశాన్ని వదిలిపెట్టే స్థితికి రావటానికి కారణం ఏమిటన్నదానికి కాంగ్రెస్ సంజాయిషీయివ్వాల్సిఉంటుంది. అదిఎంత అచంచలంగా ఉన్నప్పటికీ. సమాజవికాసం, సాంఘిక సంక్షేమం; ఖాదీ, హింది వ్యాప్తి; భారత్ సేవక్ సమాజ్‌లాంటి సంస్థలపై తేలిగ్గా కోట్లకొద్దీ రూపాయలు ఖర్చవుతున్నాయి. దీన్నిబట్టి చూస్తే ఇండియా తన ప్రభుత్వానికి ఆర్థికంగా ఏ లోపం చేయటం లేదన్న విషయం తేటతెల్లమవుతుంది. మరి దురాక్రమణదారులకి అలెక్కువ సరిహద్దు గస్తీకి 200 మంది కావల్సి వస్తారు పన్నెండు గంటలకి ఒకర్ని చొప్పున పెట్టినా 400 కంటే ఎక్కువ మనుష్యులు అవసరంలేదు దేశంలో నిరుద్యోగ సమస్య ప్రబలంగా ఉంది అనవసర విషయా లెన్నింటికో మానవశక్తి వృధా అవుతోంది ఇలాంటి పరిస్థితిలో సరిహద్దు రక్షణకి తగిన మనుష్యులు దొరకరన్నది సత్యదూరం మానవశక్తి, ఆర్థిక సహకారం బాగానే లభిస్తున్నది కానీ లోపించినవి సరైన నాయకత్వమూ, నిజాయితీ అన్నవే. నెహ్రూగారు పంచశీలే శాంతిని స్థాపించగల ఏకైక శక్తని అపోహపడి రక్షణ సదుపాయాలు ఏర్పరచుకోడం అనవసరమని భావించారు

పాకిస్తాన్‌కి చెప్పుకోదగ్గ రక్షణ సదుపాయాలు లేకపోయినా అమెరికానుంచి 1500 కోట్ల రూపాయల విలువగల ఆయుధాల్ని పొందింది పంచశీలపై సంతకాలు చేసి కూడా చైనా పుష్కలంగా ఆయుధాలను సమకూర్చుకున్నది

1962 తర్వాత యిప్పుడు కూడా

కోట్లకొలది వృధా ఖర్చు: రక్షణ ఏర్పాట్లలో వైచిత్రి!!

దేశాన్ని అప్పగించాల్సిన దుస్థితి ఎందుకు ఏర్పడింది?

ఇండియా రక్షణ విషయంలో ప్రభుత్వ విధానము ఎటువంటి విపరీతానికి దారితీసిందో ఓ సందర్భాన్ని బట్టి చూస్తే తెలుస్తుంది భాగ్యవంతమైన దేశాలయిన అమెరికా, ఫ్రాన్సులు ఒకే రకమైన విమానాలను కలిగిఉన్నయి—ఆ దేశాలకి సంబంధించినవి మొన్న మొన్నటివరకూ బ్రిటిష్ వాళ్లకి బ్రిటిష్ విమానాలే ఉంటేవి. ఇప్పుడు వాటికి తోడు అమెరికన్‌వి కూడా ఉన్నాయి. బీద స్థితిలో ఉన్న మన దేశం బ్రిటిష్, అమెరికన్, కెనడియన్, ఫ్రెంచి, రష్యన్ విమానాలతో నిండిపోయింది శిక్షణ కాక 500,000 భాగాలను—ఎడిభాగాలను సక్రమంగా పనిచేసేటట్లు చూచుకోవాలి ఈ ఖర్చు తటస్థ విధానం కోసం ఇండియా చేస్తున్నది


సరిహద్దులో గస్తీ రాష్ట్ర ప్రభుత్వానికి వదిలిపెట్టబడింది. ఢిల్లీ దృష్టి మాత్రం ఏనాడో రాష్ట్రాలకు అప్పగించబడిన విద్య, ఆరోగ్యం, వ్యవసాయం మొదలైనవాటిమీదే ఉంది సరిహద్దు రక్షణ విషయం చూడటానికి మాత్రం తీరికలేదు

అసలు సమస్యని గురించి ఆలోచిద్దాం ఇండియా పాకిస్తాన్ సరిహద్దు సుమారు వెయ్యి మైళ్లు ఉందనుకుందాం ఒక సైనికుడు తేలిగ్గా రోజుకు అయిదు మైళ్ళు గస్తీ తిరుగుగలడు.

ఏవిధమైన అడ్డంకులులేకుండా పాకిస్తాన్ దురాక్రమణ జరుపుతున్నది. తటస్థరాజ్యాలు తటస్థంగానే ఉన్నాయి. యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌తోసహా ముస్లిమ్ రాజ్యాలన్నీ తమకు పట్టనట్లుఊరుకున్నయి. చైనా చూద్దామంటే పాకిస్థాన్ స్నేహితుడే! ముఖాముఖీ చర్చలు జరుపుకోమని సోవియట్ రష్యా రెండు దేశాలకూ సలహా ఇచ్చింది. బ్రిటన్ కూడా మధ్యలో కలిగించుకుంటున్నది సదుద్దేశ్యంతో మాత్రం కాదు. హితుల్ని దూరం చేసుకోడంలోనూ, శత్రువుల్ని పెంచుకోడంలోనూ ఇండియా విదేశీవిధానం ఎంత ఘనవిజయాన్ని సాధించిందో దీన్నిబట్టి చూస్తే తెలుస్తున్నది.

మా విలేఖరి అమెరికావి గురించి









న్యూఢిల్లీ లేఖ

ఏమీ తక్కువ చెప్పటంలేదు. దేశ క్షేమం దృష్ట్యా, ముఖ్యంగా రక్షణ విషయంగా కొందరు అమెరికన్ 'డిప్లొమాట్స్' యిచ్చిన హామీలకు మన వాళ్లెంతవరకూ తలలూపా రన్నదే ముఖ్యమైన ప్రశ్న.

స్పీకర్ మెత్తగా ఉండటంవల్ల పార్లమెంటు సమావేశంలో ఒక సంఘం విజృంభించింది ఈ సంఘంలో డా. రామ్‌మనోహర్ లోహియా, శ్రీ మణిరాం బగ్రీ, శ్రీ మధులిమాయే ఉన్నారు. ప్రశ్నా సమయము కాగానే వాళ్ళు అర్ధంలేని ప్రశ్నలతో కలవరాన్ని రేకెత్తించడంలో సఫలీకృతు లవుతున్నారు జనసంఘ్ నాయకుడు శ్రీ కాచ్‌వాయ్ పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో తప్ప మిగతా విషయాలలో ప్రావీణ్యతను పొందాలని ప్రయత్నిస్తున్నారు అస్సామ్ ప్రొఫెసర్ శ్రీ హేమ్ బార్వా చిక్కు ప్రశ్నలను వేయటంలో కృతకృత్యు లవుతున్నారు ఎస్. ఎస్. బెనరీ ఇప్పుడిప్పుడే కోపాన్ని తెచ్చుకుంటున్నారు ఇదంతా ప్రజాస్వామ్యానికి, ముఖ్యంగా పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి గొడలిపెట్టు, దీనికవకాశం యిస్తున్న ప్రభుత్వాన్ని కూడా నిందించాల్సి ఉంటుంది మొదటిది, సమాధానం చెప్పటమనేది డెప్యూటీ మంత్రులకి వదలివేయబడ్తుంది. తర్వాత, చాలామంది కాబినెట్ మంత్రివర్యులు, రాష్ట్ర మంత్రులూ సభకు తయారై రావటంలేదు. వాళ్ల సమాధానాలు చాలావరకూ ఎలాగో అలా తప్పించుకు పోదామనే ధోరణిలోనే ఉంటాయి

ప్రధానికి పరిపాలనా యంత్రాంగాన్ని చక్క దిద్దుకోవాలని, పార్టీలో క్రమశిక్షణను సరిగా ఉంచాలని ఉద్దేశ్యం లేదనిపిస్తుంది ఈ విధానంవల్ల ఆయన ఏ ప్రమాదం లేకుండా వచ్చే జనరల్ ఎన్నికలదాకా కాలం గడపగలరేమో గాని కాంగ్రెస్ పార్టీ మాత్రం తీవ్రమైన నష్టానికి లోనవుతుందనేది మాత్రం వాస్తవం. ఇప్పటికే కొందరు 'వ్యతిరేకులు' కేరళ, మైసూర్, ఇంకా కొన్ని ప్రాంతాలలో వాళ స్వంత కాంగ్రెస్ పార్టీని స్థాపించుకున్నారు. నెహ్రూగారి హయాంలో ఈ వ్యతిరేకుల సంఖ్య స్వల్పం, ఇప్పుడు చాలా అధికం అయింది ఇదివరకు వాళ్లలో వాళ్ళు గుసగుస లాడుకొనేవారు కానీ యిప్పుడు లౌడ్‌స్పీకర్లలా తయారయ్యారు.

—శ్రీకృష్ణ ★

ఇ.ఐ.డి. ప్యారీ ఎరువుల డిస్ట్రిబ్యూటర్లు చాలామంది స్వతహా వ్యవసాయదారులే! అతనికి ఇ.ఐ.డి. ప్యారీ ఎరువులు క్రిమినాశనుల వలన లాభాలు తెలుసు. ఇ.ఐ.డి. ప్యారీ నిపుణుల సలహా సౌకర్యాలు వుండడం వల్ల ఇవి విశిష్టమైనవి అనికూడా అతనికి తెలుసు.

ఇ.ఐ.డి ప్యారీ ఎరువులు,క్రిమినాశనులు,అమ్ముతున్నాడంటే కేవలం వ్యాపారమే కాక, అధికాహారోత్పత్తికి జరిగే కృషి అని కూడా అతను నమ్ముతున్నాడు.

అతని కొట్టుకి వచ్చే రైతులు ఎరువులు, క్రిమినాశనుల తోబాటు వ్యవసాయానికి సంబంధించి అమూల్యమైన సలహాలు తీసికెడుతూ వుంటారు. ఆ ప్రాంతంలోని ఇ.ఐ.డి. ప్యారీ ఫెర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్ సేల్స్‌మన్ కూడా ఈ విషయంలో రైతులకు సహాయంగా వుంటాడు.

ఆహారం నేటి ముఖ్య సమస్య. వ్యవసాయదారులు మరింత పంట పండించే విధంగా సహాయపడుతూ అధికాహారోత్పత్తి సాధించడమే ఉత్తమమైన దేశ సేవ అని ఇ.ఐ.డి. ప్యారీ లిమిటెడ్, వారి ఫెర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్ సేల్స్‌మెన్, డిస్ట్రిబ్యూటర్ల దృఢనమ్మకం.

ఇ.ఐ.డి.ప్యారీ లిమిటెడ్ డేర్‌హౌస్ మద్రాసు.

ఇతడే ఇ.ఐ.డి. ప్యారీ ఎరువుల డిస్ట్రిబ్యూటరు



స్నేహమూ, పగా రెండూ.

కె. వి. గోపాలరత్నం

'అరబ్బా అతని లొట్టి సిట్టా' కథ విన్నారు కదూ? ఇదీ అంతే. ముందు ఓటింగు హక్కులన్నారు, తర్వాత సమానత్వం వచ్చిందన్నారు. "వాట్ యు కాన్ డు ఐ కాన్ డూ బెటర్" అని పాడింది. 'ఆనీ గెట్ యువర్ గన్" సినిమా నాయిక.

ఇప్పుడేమిటీ, అంటే గడియారం పెండులం ఈ వైపునుంచి ఆవైపుకి మొగ్గుతోంది. 'జీవితంలో మగవారికి అన్యాయం జరుగుతోంది,' అంటా డొక ఫ్రెంచి రసికుడు. పిల్లాడు పుడ్తే కానుకలు అతన్ని కన్నతల్లికి ఇస్తారు. పెళ్లిలో కానుకలూ ఇంచుమించు అంతే! చివరికి ఒకడు చచ్చినా ఇన్సూరెన్సు డబ్బు అతని భార్య(?)కే వెడుతుంది గదా!

పోటీల్లో కూడా అంతేనా, అనిపిస్తుంది కొన్నిప్పుడు—జూదంలో పార్వతిని గెలవలేక పోయిన శివుడు చివరికి దొంగ పాచికలు వాడవలసి వచ్చిందిట! తన వింత తీర్పుతో షయిలాక్‌ని తికమకచేసింది (పురుషవేషంలో ఉన్న) షేక్‌స్పియర్ కథానాయిక పోర్షియా.

1930 ప్రాంతాలలో 'టెన్నిస్ మాంత్రికుడు' బిల్ టిల్డెన్‌కి ఎదురుగా మేడమ్ కింగ్లెన్‌ని ఆడమన్నారు కొందరు పెద్దమనుషులు. ఎవరు గెలుస్తారు? చివరికి సరిగ్గా ఆట మొదలవటానికి ముందు మేడమ్ కింగ్లెన్ వెనక్కి తగ్గింది. కాని ఎవరు గెలిచినట్లు?

అలహాబాదులో (1935) శ్రీ ఎన్ కృష్ణస్వామికి పార్ట్నర్‌గా వచ్చిన జెన్నా శాండిసన్ చాకచక్యం వల్లనే వాళ్ల జట్టు మాచ్ గెలిచింది. శ్రీ కృష్ణస్వామి అంతకుముందు మరొక మాచ్ ఆడి ఓడిపోవటంచేత అలిసిపోయి ఉన్నమాట నిజమేకాని 'శక్తి' అనేమాటకి ఎంతోఅర్థం ఉందని మరవరాదు!

ఫుట్‌బాల్‌లో ఆడవారి నైపుణ్యం ఎటువంటిదో మనకి సరిగ్గా తెలీదు — అయితే కాలితో తన్నటం స్త్రీలకి రాదనుకున్నారా? (శ్రీమతి అమృత కవుర్ అలాగే అనుకుంది కాబోలు ఆడవారు కాలి బంతి ఆట ఆడటం బావుండదని నిషేధించారు.) ఎవరు ఎవరిని తన్ని ఏ దివ్య పుష్పాన్ని సంపాదించారో గుర్తుకి తెచ్చుకోండి!

హాకీమాటేమిటి? ఒకసారి ఇటువంటి పోటీ ఏర్పాటు చేశారు. అయితే మగవారంతా 'ఎడం చేతులతో' ఆడారు. ఆడినా గెలిచారనుకోండి! అది వేరే సంగతి (వేరే సంగతేనా?)

క్రికెట్‌లోనూ పరిస్థితి పెద్దగా వేరుగా




లేడీ డాకర్‌కి సలహా ఇస్తున్న లెన్ హటన్. తర్వాత పోటీలో ఆడవారిదే గెలుపు!

లేదు. కాని, రాజకపూర్, నర్గీస్‌లవంటి వారు క్రికెట్ గ్రవుండులో తీవ్రంగా పోటీ పడుతూ ఉంటే చూడని వారెవరుంటారు?

మానవజాతిలో రెండు ఉపజాతులు— పురుషులు, స్త్రీలు. వారిమధ్య పోటీలే జీవితానికి కొత్త అర్థాన్ని, ఆహ్లాదాన్ని ఇస్తాయి. జపాన్‌రాజు తన కాబోయే భార్యని మొదటిసారి టెన్నిస్ కోర్టులో ఎదుర్కొన్నాడుట ఆడ, మగ పోటీలో ఎవరు గెలిచినా వారి హృదయం అవతలివారు దొంగిలిస్తారని ఒక రసికుడు ఊరికే అనలేదు. ★



'ఆడ' వెర్సస్ 'మగా' హాకీ మాచ్. బొమ్మలో ధ్యాన్ చంద్‌నీ పాటోడీ నవాబ్‌నీ చూడవచ్చు.



ఒకరోజున తెల్లవారుతూనే మౌల్వీ నసిరుద్దీన్‌కి కొంచెం హెచ్చు మొత్తం డబ్బు అవసరమయింది. చేతిలో ఒక్క కానీలేదు. వచ్చేదారి కనిపించలేదు. ఎలుగెత్తి అల్లాకు విజ్ఞప్తిచేస్తూ ప్రార్థనచేసేడు.

"అల్లా! అల్లా; ఇంతవరకు నాకు ధలానాది కావాలని ఎప్పుడూ అడుగలేదు. ఇప్పుడు తప్పలేదు. వావిడిచి అడుగుతున్నాను. వంద దీనారాలు అత్యవసరం అయ్యేయి. అసలు అల్లా అనేవాడీవంటూ ఉంటే ఈసాయం చెయ్యి."

ఆయన ప్రక్కనే నిలబడిఉన్న ఆయన భార్య ప్రార్థనలో ఒక చిన్న సవరణ సూచించింది.

"వందకి కాస్త తక్కువైనా ఫరవాలేదని చెప్పు"

ఆ సలహాని మౌల్వీ ఏమాత్రం ఒప్పుకోలేదు.

"ఛాట్! వందకి ఒక్క దీనారం తక్కువైనా పుచ్చుకోను. నా కక్కర్లేదు. విసిరి అవల పడేస్తాను"—అన్నాడు.

మౌల్వీ ఇంటపక్కనే నో భాగ్యవంతుడున్నాడు. ఆయన ఆ ప్రార్థనా, సంభాషణా విన్నాడు. అయివా ళ్లగాడి నిజాయితీ ఏమిటో పరీక్షిద్దామనుకున్నాడు. లెక్కపెట్టి తొంభై తొమ్మిది దీనారాలు మూట గట్టేడు. గోడమీదినుంచి లోపలి వాకిట్లో పడేలాగ విసిరేడు.

వాకిట్లో ఘల్లున నోమూట పడడం చూసి మౌల్వీ ఆశ్చర్యపడ్డాడు. విప్పి చూస్తే తొంబయి తొమ్మిది దీనారాలు ఉన్నాయి. మౌల్వీ విసిరి మూటను ఇంట్లోకి పారేసేడు.

"ఫరవాలేదు. తొంభైతొమ్మిది దీనారాలిచ్చినవాడు ఆ నూరోది ఇవ్వకపోడు బహుశా దగ్గర లేదో ఏమో ఉన్నప్పుడే ఇస్తాడు అంత వరకూ తొందరేముంది?"—అన్నాడు పెళ్లాంతో.

పక్కింటి భాగ్యవంతుడు గోడ దగ్గరే కని పెట్టుకూర్చున్నాడు మౌల్వీ విసిరిపారేసినప్పుడు మూట తీసుకోవాలి కాని, మూట పడలేదు ఓ రోజంతా చూసేడు ఇంక ఉండబట్టలేక మౌల్వీ ఇంటికి వచ్చేడు తన డబ్బు ఇమ్మని కూర్చున్నాడు.

"మౌల్వీసాబ్! మరి నా డబ్బు నాకు పారెయ్యి"

"ఏం డబ్బయ్యోయి? నీకు మతిగాని పోలేదు గద? నీకు నేను అసలు డబ్బు ఎందుకివ్వాలి?"—అన్నాడు మౌల్వీ

భాగ్యవంతుడికి కోపం వచ్చింది

"బాగుంది వరస. మీ లోపలి వాకిట్లోకి దీనారాల మూట విసిరింది ఎవరనుకున్నావు? నేనే"

"మా లోపలి వాకిట్లోకి డబ్బు మూట విసిరేవా? ఎందుకు?"

"నిన్న పొద్దున్నే నూరు దీనారాలిమ్మని దేవుణ్ణి ప్రార్థించేవు"

"నేను ఏం ప్రార్థించలేదు."

"ఒక దీనారం తక్కువైనా విసిరి పారేస్తా నన్నావు కూడాను"—అన్నాడు ఆ భాగ్యవంతుడు, జ్ఞాపకం చేస్తున్నట్లు.

మౌల్వీ అపని తాను చేసేవాడివే అన్నట్లు తల వూపేడు.

"తప్పకుండా చేస్తాను."

"చెయ్యలేదు నీ నిజాయితీ ఏమిటో చూద్దామనే ఆ మూట నేను పడేశాను"

భాగ్యవంతుడు డబ్బుమూట పడవెయ్యడం తనకేమీ తెలియదని మౌల్వీ ఖచ్చితంగా చెప్పేడు

కాని, ఆ భాగ్యవంతుడు వదలలేదు

"నువ్వు లెక్కపెడుతూంటే నే విన్నా."

మౌల్వీ చిరాకు పడ్డాడు.

"ఇది మరీ బాగుంది. ఆ దీనారాలు మా ఆవిడకి వాళ్ళ వాళ్ళు ఇచ్చేరు. నేను వూరికే లెక్కపెట్టేను."

వాగ్వాదం చిలికి చిలికి గాలివానలాగ పెరిగింది. మౌల్వీనుంచి డబ్బు తిరిగి వచ్చే సూచన కనబడ లేదు, భాగ్యవంతుడికి

"అల్లా అయితే నడు కాజీ దగ్గరికి పోదాం. ఆయన విచారిస్తాడు." అన్నాడు.

కాజీ దగ్గర ఫిర్యాదుచేస్తే మౌల్వీ కేమన్నా భయమా? నడవమన్నాడు

"న్యాయానికి కట్టుబడే మనిషిని నేను కాజీ దగ్గరికి రావడానికి పిసరంత కూడా భయంలేదు" అన్నాడు.

అయితే ఒక చిన్న ఇబ్బంది లేకపోలేదు. దాప రికం ఎందుకు? చెప్పేసేడు

"నేను ముసలివాణ్ణి అయిపోతున్నాను నడిచే వోపికలేదు పైగా కీళ్లనొప్పు లొకటి కాస్త మంచిగాడిదని చూడు వెంటనే బయలుదేరుదాం" అన్నాడు

తన చేతులతో తానే పారేసిన డబ్బును ఎల్లాగైనా తెచ్చుకోవాలనే ఆశతో ఆ భాగ్యవంతుడు సరే నన్నాడు. తన దగ్గరున్న వాటిల్లోకల్లా మంచి గాడిదని ఏరి తోలుకొచ్చి మౌల్వీ వాకిట్లో నిల్పో పెట్టేడు.

"రా ఇంక వెడదాం"

కాని, మౌల్వీ నిల్చున్నపాటున బయలుదేరలే నన్నాడు

"నా కోటు నిన్ననే ఉతికి ఆరేసుకొన్నా ఇంకా ఆరలేదు తడికోటు తొడుక్కుని రాలేనుసుమా, జబ్బు చేస్తుంది"—అన్నాడు

డబ్బు ఎంత తొందరగా వసూలుచేద్దామా యని ఆ భాగ్యవంతుడు ఆతురత పడుతున్నాడు. వెంటనే ఇంటికెళ్లి మంచి కోటు ఒకటి తెచ్చి మౌల్వీను తొడుక్కోమన్నాడు

"ఇంక బయలుదేరు"

ఈమారు మౌల్వీ కేమీ ఆటంకంలేదు.

ఇద్దరూ కాజీ దగ్గరికి వెళ్లేరు భాగ్య వంతుడు తన కథనంతా చెప్పుకొని, తన డబ్బు తిరిగి ఇప్పించమన్నాడు

"ఏమయ్యా! ఏమంటావ్?"—అని కాజీ మౌల్వీని అడిగేడు.

"తమరు ధర్మదేవతలు ఒక్క సంగతి గమ నించాలి. ఆయనకి మతి స్థిమితంలేదు."—అన్నాడు మౌల్వీ

ఆ మాటతో భాగ్యవంతుడికి పిచ్చికోపం వచ్చింది

"నాకా పిచ్చి? ఈయనకే పిచ్చి." అని పెద్ద పెద్ద కేకలు వేసేడు.

మౌల్వీ ఉద్రేకపడకుండా నచ్చచెబుతున్నట్లు నెమ్మదిగా వివరించేడు.

"ఎవరైనా, తొంభై తొమ్మిది దీనారాలు మూటగట్టి పొరుగునవున్న వాళ్ళింట్లోకి విసి రేస్తారా? ఎంతమతిలేని వాడైనా? మీరే చెప్పండి" అన్నాడు మౌల్వీ

"నేను పడేసేను నేనే పడేసేను" అని ఆ భాగ్యవంతుడు గుండెలు చరుచుకుంటూ ఆ కథ నంతనూ మళ్ళీ ఏకరువు పెట్టేడు

"అసలీ మౌల్వీ తనమాట మీద ఎంతవరకు నిలబడతాడో చూద్దామని చేసేను"—అన్నాడు.

మౌల్వీ మళ్ళీ తన గాథ చెప్పేడు

"తమరు ధర్మాధికారులు చిత్తగించాలి. నా భార్యకి వాళ్ళబాబు కొంత డబ్బు ఇచ్చేడు,

ఎంత ఇచ్చేడో అని లెక్కపెట్టిన మాట నిజం. బహుశా ఈయన ఏకిటికీలోంచో చూసివుంటాడు. ఆడబ్బు కాస్తా కాజేద్దామని బుద్ధి పుట్టివుంటుంది. ఈయన వరస చూస్తే నే వెక్కి వచ్చిన గాడిదకూడా తనదే అనేలా వున్నాడు.''—అన్నాడు.

తన గాడిదను మౌల్వీ నాదంటున్నాడని భాగ్యతుడికి కంగారు పట్టుకొంది. వెర్రిగా అరిచేడు.

“ఆగాడిద నాదేనండి.”

మౌల్వీ బహు తాపీగా సమాధానం ఇచ్చేడు.

“అదిగో చూశారావరు. ఆమాట మాండుగానే విన్నవించుకొన్నాను. ఇతగాడికి మతి స్థిరం లేదండి. ఇంకాస్సేపుంటే నేను తొడుక్కున్న కోటు కూడా తనదే అనేస్తాడు. ఏం సందేహం లేదు.'' అన్నాడు.

భాగ్యవంతుడికి వెర్రికోపం వచ్చింది. నిజంగానే మతిపోయినవాడిలా అరుపులు సాగించేడు.

“కాజీగారూ! నిజంగా ఆకోటు నాదేనండోయ్'' అని కేకలు పెట్టేడు.

మౌల్వీ శాంతంగానే చెప్పి వేశాడు.

“ధర్మం తెలిసినవారు. అన్నీ చిత్తగించారుకదా.”

ఆ భాగ్యవంతుడు నిజంగానే పిచ్చివాడని కాజీ నమ్మేడు. ఫిర్యాదు కొట్టేశాడు.

మౌల్వీ కోటూ, గాడిదతో ఇంటికెళ్ళేడు.

“అల్లా దగ్గరికి ఇంకా ఆ ఒక్క దీనారా రాలేదు కాబోలు. పోనీ సరుకు ఇచ్చేడు.''—అంటూ భార్యని పిలిచేడు.

“అల్లా చాలా మొహమాటస్తుడు సుమా!'' ★



నాకీ జీవితం చాలు



పి.ఎస్.నారాయణ   గంగాధర

"అమ్మా! నే నిది సహించలేనమ్మా ! నే నిప్పుడే వెళుతున్నాను పెండ్లి ఎలా అవుతుందో చూస్తాను ! . ఈ వివాహం జరగటానికి వీల్లేదు !" రాజశేఖరం ఆవేశంగా అన్నాడు

తల్లి దగ్గరకు వస్తూ అన్నది . "రాజా ! పెద్దదాన్ని చెబుతున్నాను విను . ఎవరి పాపాన వాళ్లే పోతారు మనం మధ్యలో కల్పించుకొని భారతి జీవితాన్ని ఎందుకు నాశనం చేయాలి ?... వద్దు నాయనా ! నేను చెబుతున్నాను విను !"

"భారతి జీవితం నాశనం అంటున్నావ్ ! ఒక వైపు శేషగిరి జీవితం అలా నాశనం అవుతుంటే నే నెలా చూస్తూ వూరుకోగలను ? రేపు వివాహం అయిన తరువాతయినా తెలియకపోదు . మిత్రుడివి నీవే యిలా మోసం చేశావే తెలిసీ దాచిపెట్టావే అని మొఖాన పట్టుకు అడిగితే నేనేం చెప్పేది ? అటు నా మిత్రుడిని మోసంచేస్తూ నా ఆత్మను నేను వంచించుకోలేను ! "ఒక్క క్షణం ఆగాడు. తల్లి మొఖంలోకి దీక్షగా చూస్తూ "లాభంలేదమ్మా ! వాడి తెలివితేటలు వాడిని యూనివర్శిటీలో ఫస్టుగా నిలబెట్టినయి .. వాడి అందం చుక్కల్లో చంద్రుణ్ణి గుర్తుకు తెస్తుందమ్మా . వాడు నాడు త్వరలో అమెరికా వెళ్లబోతున్నాడు వచ్చి ఎక్కడో ప్రొఫెసర్ అవ్వగలడు అటువంటి వాడి జీవితం ఇలా నాశనం చేయటం .. వాడి ఆశలను మొగ్గలోనే త్రుంచివేయటం .. వాడి కోరికలన్నీ గగన కుసుమాలు చేయటం నేను సహించలేను .. నేను చూడలేను !" తల విదిలించాడు

"రాజా !" గంభీరంగా అన్నది "శేషగిరి నీ మిత్రు డవ్వవచ్చు భారతి నా అన్నయ్య కూతురని గుర్తుంచుకో భారతి వివాహం నీవు ఆపటానికి వీల్లేదు .. ఆపలేవు .. అది జరిగి తీరాలి !"

రాజశేఖరం ముందుకువచ్చి, పిడికిలి బిగించి తల్లి మొఖంలోకి భయంకరంగా చూస్తూ, "ఆ నీ అన్నయ్యకూతురు భారతినే నీ కోడలిగా చేసుకోవటానికి ఎందుకు తిరస్కరించావో మరి ? ... చెప్పు అమ్మా చెప్పు ! ఆనాడు నీ అన్నయ్య వచ్చి కాళ్లా వేళ్లా పడుతూ బతిమాలినప్పుడు ఒటికగుండెతో 'వీల్లేదు' అనే మాట తప్ప ఆ రోజుల్లా మరోమాట నీ నోటినుండి రాలేదే .. ఈనాడు నీ అన్నయ్యమీద, నీ అన్నయ్యకూతురు భారతి మీద అంత ప్రేమ, అంత జాలి ఎలా వచ్చింది ?" అన్నాడు రాజశేఖరం

ఆమె మొఖం తెల్లబడిపోయింది రెండు చేతుల్లోనూ మొఖాన్ని దాచుకొని వలవలలాడింది

రాజశేఖరం ఒక్క క్షణం ఆగాడు "అవునమ్మా భారతిని నీ కోడలిగా వూహించుకోలేకపోయావ్ ! . ఫిట్స్ వచ్చే భారతిని నీ రాజశేఖరం ప్రక్కన భార్యగా నిలబెట్టలేకపోయావ్ ! అవునా ? . కానీ, ఈనాడు ఆ భారతే ఆ ఫిట్స్‌తో బాధపడే భారతే నా మిత్రుడు శేషగిరికి భార్యగా వెళుతున్నప్పుడు నీవు నిమ్మకు నీరెత్తినట్లులా ఉండగలుగుతున్నావ్ ? . వాడిని ఆ భయంకర నరకూపంలో పడకుండా చూడబోతున్న నన్ను ఎందుకు వారిస్తావ్? నీది గుండెగాదు నీది నీది " ఆవేశం ఆపుకోలేకపోయాడు విసురుగా బల్లమీద పెట్టిఉన్న హ్యాండ్‌బ్యాగ్‌ను తీసుకున్నాడు. వడివడిగా రోడ్డుమీదకు నడిచాడు.

"రాజా ! ...."

" . . . . "

"నాయినా ! .... రాజా !"

* * *

"మావయ్యా !"

చేతిలోని సంచీని వాల్చిఉన్న మంచంమీద పడేసి హాల్లోకి నడిచాడు ఇరవైనాలుగు గంటలలో జరగబోయే ఒక పవిత్రకార్యం ఆగిపోయేందుకు గాను హవిస్సు వేయటానికి హాల్లో కాలు పెట్టాడు.

"మావయ్యా !"

అపుడే హాల్లోకి వచ్చిన అరవయ్యేళ్ళ వృదు ని చూస్తూనే, "శుభలేక పంపకుండానే ఎలా వచ్చానా అని విభ్రాంతి చెందుతున్నావా మావయ్యా ! నిజంచెప్పు ! భారతికి ఫిట్సు వస్తున్నయని శేషగిరికి ముందుగా చెప్పావా ? చెప్పు మావయ్యా . అది కనుక్కునేందుకే వచ్చాను . చెప్పు !"

ఆ వృద్ధుని మొఖం రాజశేఖరం ఆకారం చూస్తూ

నెల్లబడిపోయింది. కళ్ళు గుంటలు పడిపోయినయి. మొఖంలో కాంతి క్షీణించిపోయింది. విగ్రహంలా నిలబడిపోయారు

"లేదు !" అంతకుమించి నోరు పెగల్లేదు.

"అయితే ఈ వివాహం జరగటానికి వీల్లేదు !... జరగటానికి వీల్లేదు మావయ్యా ! ఫిట్స్ వచ్చే భారతిని అతడికి అంటగట్టి, అతడిని పరిస్థితుల అడకత్తెరలో ఇరికించి, అత్యున్నత సోపానాల నెక్కవల్సిన అతని జీవితాన్ని దిగులుతో వేదనతో క్షీణింప చేయవద్దు.... అతడిని నాశనం చేయవద్దు !"

"రాజా ! .. . కూర్చో నాయినా ! .... నేను చెప్పేది సావకాశంగా విను !"

"ఇందులో చెప్పించుకోవల్సింది, వినవల్సింది ఏమీలేదు మావయ్యా ! శేషగిరి నాశనం అవ్వటం నేను చూడలేను . అందుకే నా యీ బాధంతా . ఈ వివాహం జరగటానికీ వీల్లేదు .. . వాళ్ళు వచ్చారా ! . వచ్చి ఉంటారనే అనుకుంటాను అందుకనే ఇక్కడికి ముందు వచ్చాను . వాళ్ల వూరు దగ్గరయినట్లయితే ముందు అక్కడికే వెళ్లేవాడినే !"

రంగనాథంగారు రాజశేఖరంమీద చేయి వేశారు

రాజశేఖరం ఒక్కసారి నలువైపులా చూచి ఉలిక్కిపడ్డాడు. తెరచివున్న తలుపులను కప్పేస్తూ వివాహానికి వచ్చిన బంధువులంతా నోళ్ళు తెరుచుకొని లోపలికి చూస్తున్నారు వింతగా.

క్షణం రాజశేఖరం తనను తాను చూచుకొని సిగ్గుపడిపోయాడు తరువాత కర్తవ్యం గుర్తుకు వచ్చింది—'ఈ వివాహం జరిగిలిరటానికి వీల్లేదు !'

"నాయినా ! రాజా ! ఈలారా ! కూర్చో !"

ఆయన కంఠం గద్గదిగ మయింది

"చూస్తూ చూస్తూ, అత్యున్నతస్థాయి నందుకోవల్సిన అతడిని ఈ ఉచ్చుతో ఎలా బంధించగలుగుతున్నావ్ మావయ్యా ! . . నేను భరించ లేకుండా ఉన్నాను .... నేను వూహించలేక పోతున్నాను !"

"నాన్నా ! రాజశేఖరం . వృద్ధుడైన అరవైయ్యేళ్ల నీ మావయ్య బతిమలాడుతున్నాడురా ! .. కూర్చో చెప్పేది సావకాశంగా విను !"

రాజశేఖరం చటుక్కున కూర్చున్నాడు బిగుసుకు కూర్చున్నాడు

రంగనాథంగారు మూగిన జనాన్ని చూస్తూ, "వెళ్లండి .. . మీ పన్లు మీరు చూసుకోండి !" అన్నారు విసురుగా విసుగ్గా.

"నాయినా ! రాజశేఖరం ! ... ఈ ముసలివాడి వేదనా నీవు కాస్త అర్థంచేసుకుంటావు గదూ ? నాకు అరవయ్యేళ్లు నిండాయి నా కూతురు, పెండ్లికావాల్సిన భారతి కొద్దిరోజుల్లో ఇరవై అయిదో సంవత్సరంలో కాలు పెట్టబోతున్నదిరా . దానిలోని లోపం నాకు తెలుసు, నీకు తెలుసు, మీ అమ్మకు తెలుసు, మన బంధువులకు తెలుసు . ఆ కారణంతోటే ఒకనాడు భారతిని మీ అమ్మ కోడలిగా స్వీకరించలేకపోయింది. ఇవన్నీ ఏదో ముసలివాడు మభ్యపెట్టటానికి చెబుతున్నా డనుకునేవ్ ! .. సావకాశంగా విను నాయినా ! నేను భారతిని చూపించని డాక్టర్లు లేరు అంతే కాదు—కొందరు అదొక గాలన్నారు కొందరు మరేదో అన్నారు, కొందరు పూజలు చేయా లన్నారు. కొందరు మరేదో చేయాలన్నారు .... నేనందరి మాటలకూ విలువ యిచ్చి డబ్బుకు గూడా లెక్కచేయకుండా అన్నీ చేశాను—కాని ఫలితం లేకపోయింది !"

ఆయన ఒక్క క్షణం ఆగారు. ముడతలువడ్డ నుదుటిమీదగా జారుతున్న చెమట బిందువులను తుడుచుకున్నారు.

" .. నెలరోజుల క్రితం ఒకరి సలహామీద, మద్రాసులో—విదేశాల్లో చదివి వచ్చిన—ఒక డాక్టరుకు భారతిని చూపటం తటస్థించింది .... ఆయన పరీక్షించారు . ఒకరోజు గాదు, పది రోజులు ఒకసారి గాదు పదిసార్లు ... అందునా ఒకసారి అది సరిగ్గా ఫిట్ వచ్చిన సమయంలో. .. అంతా పరీక్షించి దానికి మరో పద్ధతి లేదన్నారు వివాహం చేస్తేనేగాని తగ్గదన్నారు ! ... ఆయన మాటలను నమ్మాను ఆఖరి ఆశగా ఆయన మాటల్లో విలువ వుంచి ఇందుకు సిద్ధపడ్డాను ఇక అప్పుడు నిన్నే అల్లుడుగా ఎందుకు నిర్ణయించుకోలేదని నీవు అడగవచ్చు ! ఒక డాక్టర్ సలహామీద నా చెల్లెలు దీనికి అంగీకరిస్తుందని నే నాశించలేదు నా చెల్లెలు తత్వం నాకు తెలుసు . బూడిదలో అడుగువేయమన్నా నిప్పు లుంటయేమోనని భయపడే రకం— అందుకే పరాయి సంబంధం వెతుక్కోవల్సి వచ్చింది ఇక నిన్ను పిలవకుండా, నీకు తెలియకుండా ఈ వివాహం జరుపుదామని నేను కల్లో గూడా అనుకోలేదు నేను నీకు శుభలేఖ పంపాను. అది ఎందుకు అందలేదో నాకూ అర్థంకావటంలేదు !"

ఆయన చెప్పటం పూర్తయినట్లుగా ఆగారు రాజశేఖరం ఏదో అనపోయాడు గాని, ఆయన అతడిని వారిస్తూ, "ఈ ఒక్కమాట వినరా నాన్నా ! నేను నిజం దాచకుండా చెప్పాను ! ఇక నీవు ఏంచేసినా ఆపేశక్తి నాలో లేదు .. నీ యిష్టం ... ఇక నీ యిష్టంరా రాజశేఖరం . . నీ యిష్టం ... అరవయ్యేళ్ల వృద్ధుని జీవితం నీ చేతుల్లో ఉన్నది!" అన్నారు ఆవేశంగా.

ఆయన మాటలకు రాజశేఖరం హృదయం ద్రవించింది తలెత్తి ఆయన కళ్లల్లోకి చూడలేకపోయాడు ఆయన వేదననుండి దూరంగా తప్పుకోలేకపోయాడు ఆయన బాధ అతడిని నలిపివేసింది ..

" కాని కాని శేషగిరి?"

"మావయ్యా ! " అదే అనబోయాడు.

"నాయినా రాజశేఖరం . నాపని అయిపోయింది నా శక్తి క్షీణించిపోయింది ఇక నీకు నేనే సమాధానమూ చెప్పలేను పక్క గదిలో భారతి ఉన్నది అదే నీకు చెప్పాలి అదే నీకు చెప్పగలగాలి వెళ్ళు నాయినా !" అన్నారు అంటూనే రెండు చేతుల్లోనూ మొఖం దాచుకున్నారు

రాజశేఖరం హృదయం ఆ దృశ్యానికి కదలిపోయింది

"ఛీ ! నేను మానవత్వం కోల్పోతున్నాను !" అనుకున్నాడు. బాధగా మూలిగాడు

అక్కడ ఉండలేకపోయాడు తప్పటడుగులతో గదిలో కాలుపెట్టాడు ఇరవైనాలుగు సంవత్సరాలు తన సర్వస్వంలా మెలిగిన భారతి గదిలో తలవంచుకు కాలుపెట్టాడు. ఆమె హృదయంలో రేగుతున్న మంటలను చూచేందుకు అక్కడ కరుడుగట్టిన హృదయంతో కాలు పెట్టాడు. ఆమె కనులు వర్షిస్తుంటే తను నిలదొక్కుకు చూడాలి... పగిలిపోయే ఆమె హృదయాన్ని నిబ్బరంతో పరిశీలించాలి ..

.. . కాని .... ఎందుకు ? .... తన శేషగిరి కోసరం .... అమెరికా వెళ్లబోయే తన శేషగిరి కోసరం ! .... ఆనందదీపాల వెలుగుతో విరబూయ వలసిన అతడి జీవితం కోసరం !

ఒక మూలగా నిలబడి ఉన్నది భారతి !

సంవత్సరం క్రితం ఎలా ఉన్నదో గుర్తుకు తెచ్చుకోవల్సిన అవసరం కలిగేలా ఈనాడు ఉన్నది. ఆమె శరీరంలో ఆనాటి కాంతి ఈనాడు లేదు. ఆమె చెంపల్లో ఆనాటి వెలుగు ఈనాడు లేదు .... కాని ఆమె కనురెప్పలక్రింద ఆనాడులేని నల్లటి చారలు ఈనాడు ఉన్నాయి ఆమె తలకట్టులో ఆనాడులేని పేలవత్వం ఈనాడు ఉన్నది ...

"భారతి !"

"బావా !" ఆనాటి గొంతులోని మృదుత్వం గూడా ఈనాడు లేదనిపించింది

"నన్నర్థం చేసుకో భారతి ! .. నేను తప్పు చేస్తున్నా నంటావా ? ... నా ప్రవర్తన ఏహ్యకరంగా ఉన్నదా ?"

"ఎవరనగలరు బావా ఆమాట ! .. . మేం చేస్తున్నది తప్పే, కాదనను దాని కంతటికీ కారణం నేను . నా జీవితం నాలో ఇంకా జీవించాలనే ఉన్న బలీయమైన కోరిక నేనే నీ మిత్రుడి ఆనందాన్ని, ఆధిక్యాన్ని సమాధిచేసి, అసంతృప్తితో, వేదనతో గూడిన జీవితంలోకి త్రోసినా త్రోసివేయవచ్చు . నేను కాదనను నేనే కాదు .. ఎవరూ కాదనరు నీవన్నది నిజం ! నీమాట నిజం ! " ఆమె బాధతో, కసితో పెదిమలు కొరుక్కుంది

రాజశేఖరం అడుగు ముందుకువేశాడు.

"మేము అత్యున్నత సోపానాల నెక్కవల్సిన ఒక వ్యక్తిమీద ప్రయోగం లాంటిదే చేస్తున్నాం . అతడి జీవితంతో ఆటలాడుతున్నాం ... అతడి ఆనందాన్ని, సుఖాన్ని లాటరీ పెట్టాం . నిజం బావా ! . నిజం! ఒప్పుకున్నాను నేను కాదనను . ఎవరూ కాదనరు ఇంకా ఇంకా .. " ఆమె ఆవేశంలో తల విదిలించింది

ఆమె ముఖాన ఉదయాన పెట్టిన కల్యాణం బొట్టు అతడి గుండెలమీద కత్తిలా పొడుచుకుంది అతడు చచ్చిపోయాడు !

చటుక్కున వెనక్కు తిరిగాడు !

భారతి అతడు ఉలిక్కిపడేలా అతడి చేయి పట్టుకుంది ఆమె చేతిలో అతడి చేయి నలిగిపోయింది విరిగిపోయింది

"ఈ క్షణంలో—కల్యాణపు బొట్టుతో, కాళ్లకు పారాణితో, నూతన వస్త్రాలతో నీకు వాగ్దానం చేస్తున్నాను బావా .. ప్రతిజ్ఞ చేస్తున్నాను .. మీ మిత్రుడి ఆనందాన్ని, భావి జీవితపు ఆధిక్యాన్ని నేను హరించటమే గనుక నిజమయితే—ఈ భారతి జీవించటం నిజంగాదు ! . ఇది నా మాట ! .. నా హృదయం చెప్పినమాట ! నా మనస్సంతా ఆవేదించిన మాట !"

"భారతీ !" పిచ్చిగా అరిచాడు.... ఆమె మాట లకు తల్లడిల్లిపోయి ఏడ్చాడు రాజశేఖరం !

వేయబోతున్న అడుగులను భారతి మాటలే తాళ్ళయి బంధించినయ్

"ఒక్క కోరిక ! చిన్న కోరిక ! లేదనకు బావా ! .... అది నాలో గూడుకట్టుకున్న కోరిక .. పీటల మీద కూర్చున్న మమ్మల్ని దీవించి వెళ్ళు బావా !"

"భారతీ !"

"మన కోరికలను విధి నలిపివేసింది ... మన జీవిత సుఖస్వప్నాలను దేవుడు కాలితో నలిపి వేశాడు కాదనను ... నీవు కాదనవు . ఎవరూ కాదనలేరు . కానీ, నా కోరికను నీవుమాత్రం కాదనకు బావా ! అదే నాకు తృప్తి అదే నా జీవన సౌభాగ్యం . అదే నా భావి జీవిత విజ యానికి నాంది !"

ఆమె వెక్కివెక్కి ఏడ్వసాగింది

క్షణం క్రితం మావయ్యా మాటలనే ఈ వరి వరాల నుండి శేషగిరిని గూడా విధికి వదిలివేసి పారి పోదామనుకున్న రాజశేఖరం ఆమె మాటలకు వివశు డయిపోయాడు. ఓడిపోయాడు అక్కడినుండి ఒక్క అడుగు ముందుకు వేయలేకపోయాడు — విధి బలీయమైనది !

* * *

కడుపులో దాచుకున్న రహస్యంతో విడిదింటికి వెళ్ళిన రాజశేఖరానికి పరిస్థితులే ఎదురుతిరుగగా విషం తిన్నట్టు గిలగిల లాడిపోయాడు !

శేషగిరి తనలోని నిప్పునుగాని చూడలేదుగదా ?

పూర్తిగా తెలిసినా ఇంత బాధ ఉండేదిగాదు తెలిసీ తెలియని అయోమయంలో పడి కొట్టుకుపో సాగాడు !

—రాజశేఖరం రాకకు శేషగిరి ఎంతగానో హర్షాన్ని వెలిబుచ్చాడు తండ్రికి పరిచయం చేశాడు 'ఇడుగో ! ఇడే నా రాజశేఖరం !' అంటూ తల్లికి చూపించాడు అతడి ఆనందం వర్ణనాతీతం !

కాని, శేషగిరి ఆనందం రాజశేఖరాన్ని బల్లెమై పొడుస్తోంది !

నాకి జీవితం చాలు

"ఏంవిటి, పెట్టె బెడ్డింగ్ లేక ఇట్లా వచ్చావ్ ? .... వెంటనే వెళ్ళిపోవా లనుకోవటం లేదుగదా ?"

"శేషగిరీ !" రాజశేఖరం గొంతు తడబడింది "ఈనాటివరకు మనం ఆత్మీయులమైన మిత్రులం ఈనాటినుండి . ఈనాటినుండి మనం బంధు వులం కూడా శేషగిరీ !"

శేషగిరికి తను ద్రోహం చేస్తున్నాడు !

"రాజా ! " చటుక్కున భుజాలమీద చేతులు వేశాడు శేషగిరి.

"ఏంవన్నావ్ ?...! మనం బంధువులం అవు తున్నామా ? . భారతి నీకేమౌతుంది ?"

"భారతి !.." మొఖం పక్కకు తిప్పు కున్నాడు "భారతి మా మావయ్య కూతురా శేషగిరీ !"

"ఓ! నిజంగానా ?' శేషగిరి గొంతు పీర సించిపోయింది

రాజశేఖరం చటుక్కున తలెత్తాడు.

కన్నీటి భారతి కళ్ళముందు మెదిలింది పెదా లకు చిరునవ్వు పూసుకున్నాడు. తలవంచుకున్న శేషగిరి భుజం తడుతూ, "నీకు ఆనందంగా లేదూ శేషగిరీ నిజం ! ఈనాటినుండి మనం బంధు వులం !" అన్నాడు

"అంతకంటే కావాల్సిం దేవున్నది భాయ్ !" వెనక్కు తిరిగాడు శేషగిరి

రాజశేఖరానికి అతడి వింత ప్రవర్తన అర్థం గాలేదు భారతి తన మావయ్యకూతురు అని చెప్పగానే అతడిలో ఎందుకు అంత మార్పు వచ్చిందో ఊహకు అతీతమే అయింది !

* * *

మంగళసూత్రధారణ జరిగిన తరువాత హృదయ పూర్వకంగా దీవిస్తూ అక్షింతలు చల్లాడు దంప తులమీద రాజశేఖరం మద్రాసులో డాక్టరు చెప్పి నట్లుగా ఈదినమే ఆమె సుఖమయ జీవితానికి మొదటిరోజు అవ్వాలని పదేపదే భగవంతుని ప్రార్థిం చాడు

ఈ వివాహం జరగకుండా చూడాలని వచ్చిన రాజ శేఖరం హృదయపూర్వకంగా వధూవరులను దీవించి మరీ బయల్దేరాడు—తను అన్న మాటలు, తను చేసిన పని గుర్తుకొస్తుంటే అతడికే విచిత్ర మేస్తోంది !

—కాని అతడికి అర్థంకానిదల్లా శేషగిరి తన యందు చూపిస్తున్న ముభావమే ! తననుండి తప్పుకు తప్పుకు తిరగాలనుకునే అతడి ధోర ణయమే !

అతడికి అర్థంగాలేదు.

—దానికి తోడు ఆనాడు సాయంత్రం శేషగిరి మాటలు అతడిలో విచిత్ర భావనలను రేకెత్తించి నయ్. ఆలోచనా వెల్లువలో గడ్డిపోచలా కొట్టుకు పోసాగాడు మనిషిని అనుమానపు భావనలు ఆవ రించగా జీవితమే దుర్భరమనిపించింది . భరించ లేక బాధపడ్డాడు. ఫలితమే మావయ్య ఎంతగా బతిమలాడినా మరొక్కనాడు కూడా ఉండకుండా పెండ్లిపందిటిలోనుండి నడిచి బయటకు వచ్చే శాడు

—ఆసాయంత్రం—పెండ్లిపందిట్లో ముత్త యిదువులు ఆనందంగా తిరుగుతుండగా—పిల్లలు కేరింతలుకొడుతూ ఎగురుతుండగా—

ముభావంగా, భారంగా కూర్చున్నది ఇద్దరే ఇద్దరు—

మొట్టమొదటివాడు—రాజశేఖరం-తరువాత ఎదు రుగా శేషగిరి !

ఉన్నట్టుండి శేషగిరి ముందుకువంగి అడిగాడు, "రాజా ! భారతిని నీ వెందుకు చేసుకోలేదు !"

రాజశేఖరం ఉలిక్కిపడ్డాడు. మొఖాన ఎవరో చాచి బలంగా కొట్టినట్లయింది శేషగిరి యిలా అడుగుతాడని అతడు కలలో గూడా అనుకోలేదు .. తనలో చిన్నచిన్న మొలకెత్తుతున్న అనుమానాలు బలమైన వేళ్ళను నాటుకుంటున్నాయి . అతడికి నోటివెంట మాట పెగల్లేదు ... తను ఏం చెప్పాలి ? . ఏలా చెప్పగలడు ?

ఫిట్స్ వచ్చే భారతిని మా అమ్మ కోడలిగా అంగీ కరించలేక పోయిందని చెబుతాడా ?

శేషగిరికి చూచాయగా ఆ విషయం తెలిసే ఏమైనా అడుగుతున్నాడేమో ?

అతడికి అర్థంకాలేదు తల తిరగసాగింది

"కొన్ని కారణాలవల్ల .." అన్నాడు తలెత్త కుండానే


"అంత బలవత్తరమైన కారణాలా ?" సూదుల్లా మాటలను శరీరంలోకి పొడిచాడు

"శేషా ! " నిగ్రహించుకోలేకపోయాడు కళ్ళు తిరిగినయి

తన హృదయానికి హృదయమైన శేషగిరిలో అనుమానపు బీజాలు అంకురించినయి తన అతడిలో నీచుడయి పోతున్నాడు తన సౌట్యా నీచత్వాన్ని అల్లుతున్నాడు. తనమీద హీనభావాల కేంద్రీకరిస్తున్నాడు

తన స్నేహానికిది పతనం తన నడుమ సన్నిహితత్వానికి ఈ లక్షణాలు కత్తెర్లు !

కాని, తనేం చేయగలడు ? . . తనేలా చెప్ప గలడు ? .... తన మనస్సును ఏలా అదుపులో






పుష్పదళము ...సుందరమైన, సున్నితమైన రూపము కొరకు...

లక్మె ఫేస్ పౌడర్ రాసికోగానే రూపములో ఒక అద్భుతమైన ఆకర్షణ కలుగుతుంది. చర్మము కాంతివంతముగా నగును. మీ ముఖ చర్మమునకు అనుకూలముగా నుండునట్లు ఇది 8 ఆకర్షణీయమైన రంగులలో దొరుకును. దీని వలన మీ సౌందర్యము హెచ్చును. చర్మము మీద నుండు జిడ్డును పోగొట్టుటకు ఇది చాలా ఉపయోగమైనది. మీ రూపము పుష్పదళము వలె సున్నితముగా, సుందరముగా నగుటకు లక్మె ఫేస్ పౌడర్ రాసుకోండి.



లక్మె ఫేస్ పౌడర్





నాకీ జీవితం చాలు

పెట్టుకోగలడు ?

—ఆలోచ నొకటి తటుక్కున మెరిసింది.

"క్షమా ! .... అసలు భారతిమీద నా కలాంటి భావనే లేకపోయింది .. మే మెవ్వరం అలా వూహించుకోలేదు .... మా కుటుంబాల్లో ఎందు కనో అయిన సంబంధాలు కలిసిరాలేదు అలా చేసిన ఒకళ్లిద్దరూ సుఖపడకపోగా ఎవరో ఒకరు చచ్చిపోవటం తటస్థించింది.... " అబద్ధాల భవం తుల నడుమ నిట్టూర్పులు విడిచాడు. గుండె నిబ్బరం చేసుకున్నాడు.

ఇదంతా తను శేషగిరికి చేస్తున్న ద్రోహం .... ఎవరూ, ఏ మిత్రుడూ, హృదయానికి హృదయ మిచ్చిన ఏ మిత్రుడూ— వూహించనంత ద్రోహం !

కాని .... దీని కంతటికీ కారణం .... తను పరి స్థితుల చేతిలో కీలుబొమ్మవ్వటమే !

శేషగిరి ప్రశ్నే తను అక్కడనుండి పరారవ్వ టానికి కారణం ! పారిపోవటానికి కారణం.

రైలు ఎక్కి కూర్చొని ఎదురుగా ప్లాట్‌ఫారం మీద నిలబడి ఉన్న శేషగిరిని చూస్తూ, గుండె పగిలిపోతుండగా, "శేషగిరీ ! భారతికి ఫిట్స్ వస్తుండటమే నేను ఆమెను భార్యగా స్వీకరించక పోవటానికి కారణం !" అని పెద్దగా అరుద్దా మన్నంత ఆవేశం వచ్చింది గాని, సిగ్గు, భయం అతడి నోటిని బంధించివేసినయి.

రైలుకూత కూసి పోతూవుంటే శిలావిగ్ర హంలా కూర్చొని శేషగిరి మొఖంలోకి చూస్తూ ఉండిపోయాడు—అతడి మిత్రుడు రాజశేఖరం !

* * *

"క్షమా !"

మిత్రమా ! ఏమని వ్రాసేది ? .... ఏమని వ్రాయగలను ?

నాలో పెరిగిపోతున్న ఈ లావాలాంటి భయం కర మోసం—మిత్రద్రోహం— నన్ను నిలువునా కూల్చివేస్తోంది. నన్ను మింగివేస్తోంది. నేను ఈ దుర్భరలక్షణాలను ఈ ఉత్తరం ద్వారా వదలించు కుంటున్నాను .... నా కీక తప్పదు భారతి జీవితపు ఆనందపు విలువమీదన్నా నా పరే నేని బాధ భరించలేను .... నా కదే దారి ... నా కంత కంటే దారిలేదు శేషగిరీ ! ....

భారతి నా భార్య కాకపోవటానికి కొన్ని సంవత్స రాలబట్టీ ఆమెను పట్టి పీడిస్తున్న ఫిట్స్ కారణం !....

నీవు పెళ్లిలో నన్ను అడిగినా కావాలనే ఆత్మను వంచించుకొని మభ్యపెట్టాను !

క్షమించగలిగే శక్తి నీలో ఉంటే నన్ను క్షమించు.

ఇట్లు,
రాజ

ఉత్తరం వ్రాసిన అతడిని తెలియని తృప్తి ఆవరించింది

గుండెలమీద నుండి ఏదో బరువు తొలగిపోయి నట్లుగా ఫీలవసాగాడు.

లేచి చొక్కా తొడుక్కుని బయటకు నడి చాడు. ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా తన చేతిలోని ఆ మోయలేని బరువును వదిలించుకోవాలి !

నడుస్తుంటే భారతి కన్నీటితో కాళ్లకు బంధాలు వేసింది. నీ చేతులమీదగా ఆనాడు నా వివా హము జరిపి, ఆ చేతులతోటే ఈరోజు నా జీవి తాన్ని త్రుంచివేస్తావా అంటూ నిలవేసి ప్రశ్నిం చింది !

తనేం చెప్పగలడు ? తనేం సమాధానం చెప్ప గలడు ?

ఆత్మజ్ఞానము అనే కత్తెర్లతో ఆ బంధాలను త్రెంచివేసుకొని, కన్నీటి భారతిని కాళ్లకు దూరంగా లాగివేశాడు.

తన కంతకంటె మరో దారి లేదు !

భారతికి డాక్టరు చెప్పినట్లుగ తగ్గిపోతే ఏ భయమూ లేదు. తగ్గకపోతే ఈపాటికి ఆ విషయం శేషగిరికి తెలిసే ఉంటుంది.

ఇప్పుడు తను ఈ ఉత్తరం వ్రాయటంవలన ఎవరికీ హాని చేసినవాడవ్వటంలేదు — కాకపోగా తనలోని పాపాన్ని కడిగివేసుకుంటున్నాడు !

వివాహమయిన తరువాత తిరిగివచ్చిన రాజ శేఖరం మూడు నెలలు వేదనను, బాధను, భయాన్ని హృదయంలో పెంచుకొని ధైర్యంచేసి వదిలించుకున్నాడు ఆరోజు !

* * *

రాజశేఖరం ఆశలు అడియాశలయినయి.

శేషగిరి తనను తిట్టిపోస్తూ ఉత్తరం వ్రాస్తా డనుకున్నాడు. అలా వ్రాసి ఉన్నా ఎంతో తృప్తి పొంది ఉండేవాడు

కాని ఎందుకో వ్రాయలేదు— ఎందుకు వ్రాయ లేదు ?

అసలు జాబే లేదు.

వివాహమయి అప్పుడే అయిదు నెలలు గడిచి పోయింది. తను ధైర్యంచేసి వ్రాసిన ఉత్తరం గూడా అతడికి చేరి రెండునెలలయి ఉంటుంది.

తను క్షమించబడలేని ఒకపని చేసి, తమ నడుమ సాన్నిహిత్యాన్ని తిరిగి కలవలేని విధంగా త్రుంచివేశాడు.

ఆనాడు మావయ్యా, భారతీ కన్నీటితో తనని మోసం చేశారు తనని బలిపీఠమెక్కించేశారు. తమ నడుమ స్నేహాన్ని సర్వనాశనం చేశారు.

శేషగిరికి దూరమయి, శేషగిరికి శత్రువుగా తనెలా బ్రతగ్గలడు? తనెలా జీవించగలడు?

అసలు శేషగిరి ఇన్ని రోజులబట్టీ తన కెందుకు జాబు వ్రాయలేదు. వారం రోజులు తననుండి జాబు రాకపోతే గిజగిజ లాడేవాడు నానా హంగామా చేసేవాడు. అటువంటివాడు తనను ఇన్నాళ్ళు మౌనంగా ఉన్నా, తన సంగతి పట్టించుకోనట్లే వూరుకున్నాడేం ?—జాబైనా రాయలేదే ?

అవును.. ఎలా వ్రాస్తాడు ?

అంత హృదయపూర్వకంగా ప్రేమించే రాజశేఖ రమే నిలువునా మోసం చేస్తే శేషగిరి ఇంకేం చేయగలడు ?—దుర్భరజీవితం గడపటంకన్నా అత డికి మిగిలిందేమిటి ?

ఒకవేళ భారతికి ఫిట్స్ తగ్గినయేమో ?

ఏమో ?

అలా తగ్గితే శేషగిరికి తనమీద ఎందుకు కోపం? ఎందుకు ఉత్తరం వ్రాయటంలేదు ?

ఏమో ... ఏమో .

ప్రపంచమే గిర్రున తిరుగుతున్న ట్లనిపించింది బలంగా కళ్లు మూసుకున్నాడు రాజశేఖరం !

* * *

ఆనాడు ఆఫీసుకు వెళ్లేటప్పటికల్లా హైద్రా బాదులో ఉన్న హెడ్డాఫీసుకు అర్జంటు పనిమీద పోయిరమ్మంటూ ఆర్డర్సు చేతి కిచ్చారు రాజశేఖ రానికి.

వారంరోజులు పని !

తప్పేదేఉన్నది—పెట్టె బెడ్డింగుతో బయ ల్దేరాడు

ఒకవిధంగా హైద్రాబాదు వెళ్లటం వింతో షంగా ఉన్నది— అటు బాధగాను, భయంగాను ఉన్నది.

అంతదూరం వెళ్లి శేషగిరిని కలవకుండా తనెలా రాగలడు ?

శేషగిరిని తను చూస్తే ! ... ఇన్నాళ్లూ తన కెందుకు ఉత్తరం వ్రాయలేదూ అని నిలదీసి ప్రశ్నిస్తాడు ! . —తను శేషగిరిని చూడకుండా ఉండలేడు . తను వెంటనే వెళ్లి కలవాలి—ఒక విధంగా ఇదే క్రమ్ముకున్న మబ్బులను విడదీసి ఆహ్లాదాన్ని చేకూర్చే అవకాశం !—సదవకాశం !

హైద్రాబాదు వచ్చాడన్నమాటే గాని శేష గిరిని చూడాలంటే భయంవేసింది ఎక్కడ కన బడతాడో అని దొంగలాగా తప్పుకుని తిరిగాడు మనిషిని మానసిక బలహీనత ఆవ రించగా శరీరాన్ని నీరసం ఆవరించింది

ఒక్కొక్క క్షణంలో అనిపిస్తుంటుంది—శేష గిరి కోసరం కాకపోయినా, భారతి కోసరమైనా ఒక్కసారి వాళ్లింటికి వెళ్లిరావాలని . ఒక్కసారి భారతిని చూచిరావాలని కాని భారతి తనని గురించి ఏమనుకుంటుంది ?

తను ఆమె జీవితంలో నిప్పులు పోయ ప్రయ త్నించాడు ఆమె జీవితపు మలుపులో ఆనాడు చేయూతనిచ్చి ఈనాడు నట్ట నడిసముద్రాన నీటి లోకి అనహాయంగా త్రోసివేశాడు

అతడి తల తిరిగిపోసాగింది.

తనకు ఇద్దరూ ముఖ్యులే—తను ఇద్దరికీ అన్యాయం చేశాడు !

అసమర్థుడి జీవితానికి తను నిదర్శనం ! మిత్ర ద్రోహానికి తను నిదర్శనం మాటయిచ్చి నిల బెట్టుకోలేకపోవటానికి తన అసమర్థతే నిదర్శనం !

తను అసమర్థుడు—తను ఎందుకూ పనికిరాని పిరికిపంద !

* * *

శేషగిరిని చూస్తూనే రాజశేఖరం కొయ్యలా బిగుసుకుపోయాడు

వాడు తన శేషగిరేనా ? అందానికి ప్రతిబింబ మైనవాడు అలా నీరసించి, కృశించి ఎముకల గూడులా ఉన్నాడేం ?

జబ్బుగాని పడలేదుగదా ?

రెండు నిముషాలవరకు మాట్లాడలేకపోయాడు. విచిత్రంగా, కన్నార్పకుండావున్న అతడిని వింతగా చూస్తూ, "నేను రా! రాజశేఖరాన్ని!" అన్నాడు

"కూర్చో!"

కూర్చున్నాడు చచ్చిపోయి కూర్చున్నాడు రాజ శేఖరం

తను శేషగిరితో ఏం మాట్లాడగలడు? ఏమని మాట్లాడగలడు?

క్షణ క్షణం తను చేసిన మోసం, అన్యాయం అసహ్యపు చూపులతో ఏంది మీది కొస్తోంది

"శేషగిరీ నే నిజా బ్రతకలేను!" పెద్దగా అయిదాపినికన్నాడు. "నే నీ బాధ భరించలేను!"

కొన్ని నిముషాలు వాళ్ళకు భయంకరభూతాలే అయినయి!

శేషగిరి ఆకారం చూస్తుంటే భారతికి ఫిట్స్ తగ్గలేదనే అనిపించింది.

—ఆ కళ్ళల్లో వేదన, ఆమె మొఖంలో దిగులు, అతడిలో నిర్లిప్తత, స్పష్టంగా అతడిలోని బాధను తెలియబరుస్తున్నాయి!

భారతికి ఫిట్స్ తగ్గలేదు!

తన చేతులతో శేషగిరి జీవితాన్ని సర్వనాశనం చేశాడు.

అతడు ఈనాడు ఇలా క్రుంగి, కృశించిపోవ టానికి కారణం తను!

శేషగిరి లేచాడు.

"కేవలం చెప్పివస్తాను... అలా వెళ్దాం!"

అతడి మాటలకు దొంగలా వణికిపోయాడు రాజశేఖరం! . .ఇక్కడయితే భారతి వింటుందని బయటకు తీసుకువెళ్ళి నాలుగు మాటలు అడిగేం దుకా? కోపంతో తిట్టిపోసేందుకా?

తడబడ్డాడు రాజశేఖరం.

"లేదు శేషగిరి! నేను వెంటనే వెళ్ళిపోవాలి. ఆఫీసు పనిమీద వచ్చాను .... ఇక్కడ ఉండటా నికి వీల్లేదు!"

శేషగిరి అట్టహాసం చేశాడు

తరువాత ఒక్క క్షణానికి ఉన్నట్టుండి తల ఎగర వేశాడు కళ్ళను ఎర్రటి జీరలు అలుము కున్నయి. మనిషి బిగుసుకుపోయాడు. ముందుకు అడుగులువేస్తూ, "అయితే ఎందుకు వచ్చావ్?. ... ఎందుకు వచ్చావు నీవు రాజశేఖరం మా ఇంటికి . .. నీ శేషగిరి సౌభాగ్యాన్ని, నీ శేషగిరి సౌఖ్యాన్ని, నీ శేషగిరి అందాన్ని, నీ శేషగిరి ఆనందాన్ని చూద్దా మని వచ్చావా? . . .ఇక చూచావుగా వెళ్ళు...... ఊఁ. . వెళ్ళు .. వెళ్ళు రాజశేఖరం... .వెళ్ళిపో ... నీ మొఖం నేను చూడలేను . .వెళ్ళిపో, యు ఫెలో . వన్స గెటౌట్ !" పెద్దగా పిచ్చిగా అరిచాడు.

అతడి ఆకారానికి, మాటలకు నిర్ఘాంతపడయ్యాడు రాజశేఖరం శరీరం వణికింది గొంతు తడబడింది

వంగి వంగిగా, "నన్ను క్షమించలేవా?" గొణి గాడు

"యూ రాస్కెల్ గెటౌట్!"



తుటుక్కున వెనక్కు తిరిగాడు రాజశేఖరం. పరుగెడుతున్నట్లుగా గేటు దాటాడు. అడుగులు అతిరయంగా పడుతున్నాయి.

రాజశేఖరం తేలిపోతున్నాడు తనకు తన శాస్తి జరిగింది. తన హృదయం ఇప్పు డెంతో తేలిగ్గా ఉంది. హాయిగా ఉంది. ఆనందంగా ఉన్నది. తనలో ఇప్పుడు ఏలాంటి బరువూలేదు. వేదనలేదు. బాధ లేదు. భయంలేదు.

తను చేసిన తప్పుకు— తాను ఫలితం అనుభ వించాడు! అది చాలు!

రైలెక్కాడు.

తన వూళ్లో దిగాడు.

* * *

సరిగ్గా మూడు రోజుల తరువాత ఒకనాడు మధ్యాహ్నం ఆఫీసులో కాగితాల పనిఎక్కడి దక్కడ వదిలేసి, గుడ్ల నీరు క్రుక్కుకుంటూ ఇంటికి పరుగెత్తుకుంటూ వచ్చాడు రాజశేఖరం. అతడి చేతిలో ఆరోజు టపాలో వచ్చిన ఉత్తరం నలిగి పోయి ఉన్నది అతడి హృదయం కరిగిపోయింది. అతడు నలిగిపోయి ఉన్నాడు.

ఇంటిముందు వరండాలో నిలబడి 'అమ్మా' పెద్దగా పిల్చాడు

ముందు వచ్చి నిలబడ్డ ఆమె ముందు చేతిలోని ఉత్తరాన్ని విసిరివేశాడు రాజశేఖరం.

అందులో ఇలా ఉంది

"బావా!

నాకు అనిపిస్తుంటుంది ఒక్కొక్క క్షణంలో— ఈ ప్రపంచమంతా ఇంద్రజాలం లాంటిదని! కోరికలు గుర్రాలై స్వారి చేస్తుంటే మనిషి మాన వత్వమే కోల్పోతున్నాడు— రేపటిమీద ఆశ మనిషిని అధఃపాతాళానికి తీసుకు వెళ్తోందని!

అది నిజం బావా!

మొన్నటి దినాన నీవు మా గడపలో కాలు పెట్టి, వారిచేత వెళ్ళగొట్టించుకోబడినవాడు, నీవు వెనుదిరుగుతున్న సమయంలో నీ మొఖంలో నేనేదో తృప్తి చూచాను. అలాగే నిన్ను నానా దుర్భాషలాడి లోపలికి వచ్చిన ఆయన మొఖంలో అలాంటి తృప్తే చూచాను!

మీ ఇద్దరిలోనూ ఆ తృప్తిని చూచిన ఈ భార తికి ఈ జీవితంమీదే తృప్తి తీరిపోయింది—అది నీ కర్థంగాదు—

నీ ఉద్దేశ్యంలో— నేను నీ మిత్రుణ్ణి సర్వ నాశనం చేశాను— నీ మాటల్లోలాగా అత్యున్నత సోపానాల నెక్కవలసిన •నీ మిత్రుణ్ణి అధః పాతా ళానికి త్రోసివేశాను అతని ఆనందాన్ని, సౌఖ్యాన్ని, సౌభాగ్యాన్ని, అతడికి మిగలకుండా దంగరించి త్రాగి వేశాను—నేను— ఫిట్స్‌తో బాధపడే భారతిని!

ఇది నీకు తెలిసిన సత్యం—నీ మిత్రుడి మొఖంలో నీవు చూచిన సత్యం!

కాని— జరుగుతున్న చరిత్రవేరు—రోజు రోజుకు 'ముందడుగు' వేస్తున్న మానవుల్లో ఇంకా 'శిలా కాలం' నాటి వ్యక్తులు ఉన్నారని నీకు తెలిసి ఉంటే—నీవు ఆనాడు మా నాన్నముందు—అంత ఆవేశాన్ని చూపించిఉండే వాడివేగాదు—పోనీయ్ గతాన్ని తవ్వుకొని నేను పొందుకునేదేమిటి?

మూఢనమ్మకాలు జలగల్లా పట్టి పీడిస్తుంటే హితా హిత జ్ఞానాన్నే కోల్పోతున్నాడు మానవుడు—

అయినా [illegible] మానవుడా—కానీ ప్రముఖ్యుడు పెద్దైన తల నెరిసిన పెద్ద మానవుడు!

చాలా ఆశ్చర్యంగానూ, అసహజంగానూ, నమ్మలేనిదిగానూ ఉండే ఈ విషయాన్ని నీకు వ్రాయకుండా ఉండలేను బావా!—నీకు తప్ప మరెవరికీ వ్రాయలేను గూడా!

నాకీ జీవితం చాలు

నీ మిత్రులయిన, పూజనీయులయిన నా భర్తగారికి—మానవుడు గీసిన జాతకాల్లో రెండవ పెళ్ళి వ్రాసి పెట్టారట— అందువా మొదటి వివాహమయిన మొదటి సంవత్సరం తిరక్కముందే మొదటి భార్య వియోగం సంభవించటమూ ఖాయమేనట!

—అందుకనే అసలు భార్యగా కావాల్సిన కల్యాణీ, అనే ఒక అందమైన మేనగోడలును జీవితాంతం భార్యగా అట్టే పెట్టుకునేందుకుగాను ఈ భారతిని బలియివ్వదలుచుకున్నారు!

హా.....ఆలోచించు బావా.....మానవుడు ఎంతగా పురోగమిస్తున్నాడో ఆలోచించు!

నేను ఇదంతా నీ మిత్రుల నెత్తిన రుద్దటంలేదు. ఒక విధంగా జాలి చెందుతున్నాను గూడా ఎందుకంటే ఆయనకు 'అంతగా' ఇలా చేయటం ఇష్టంలేకపోయినా ఆయనను 'ఒప్పుకునేటంతగా' మార్చి ఈ వివాహం చేశారు—నాచే పాదపూజ చేయించుకోదగ్గ ఘనులు—పెద్దలు—ఆయన తల్లిదండ్రులు!

కాని అనుకోకుండా—త్వరలో అమెరికా వెళ్ళబోయే ఆయన జీవితంలో పిడుగు పడింది—ఆయన మొదటి భార్యగా—నేనైన భారతి ఆయన అప్త మిత్రుడైన నీ మేనగోడల్నవ్వటం తటస్థించింది.

ఆయన ఈ నిజాన్ని భరించలేకపోయారు. విలవిలలాడిపోయారు. గిజగిజలాడిపోయారు. బాధ, భయం, సిగ్గు, ఆవేదన, దిగులు భరించలేక చచ్చిపోయారు!

ఒక్కొక్కళ్ళు తను చేసిన తప్పుకు భయపడి దొంగలాగా ప్రవర్తిస్తుంటారు—ఆయనా అలాగే ప్రవర్తించారు—నీయందూ అలాగే ప్రవర్తించారు—ఆనాడు నీవు మా గృహంలో కాలు పెట్టిననాడు ఆయనలో వెలువడిన ఆవేశానికి హేతువు ఆయనలోని పిరికితనమే—ఆయనమండి కోపంగా వెలువడిన మాటలు దానికి ప్రతిబింబమే!


నీకు చాలా పెద్ద ఉత్తరం వ్రాశాననుకుంటున్నావు—ఎందుకిదంతా!.....

అందుకే...ఆనాడు నీకు మాట ఇచ్చానుగదా కల్యాణి బొట్టుతో, కాళ్ళకు పారాణీతో, మాతృ వస్త్రాలతో......నీకు వాగ్దానం చేశాను . నీ మిత్రుడి ఆనందాన్ని, భావి జీవితపు అధిక్యాన్ని నేను హరించటమే నిజమయితే....అవును.. నిజం..,

నేను ఈనాడు హరించటమే నిజమయింది బావా! . మద్రాసులో డాక్టరు చెప్పింది అక్షరాలా నిజమే అయినా.... మరోవిధంగా ఆయన్ను హింసిస్తున్నాను అందుకే ఈ ఉత్తరం నీకుఅందేనాటికి ఈ భారతి జీవితం—మానవుడి పిచ్చిగీతలకు ఒక రూపాన్నిస్తూ (తప్పక!)—ఈ భూమ్మీద 'నిజం' గాకుండా—అనంతవ్యాప్తమయిన (ఏవో అక్కడేఁ ఉంటుంద నాకు తెలియదు!) కలిసిపోయిఉంటుంది

నా కీ జీవితం చాలు బావా! . నా ఈ కొన్ని జీవితంలోనే నేను ఈ ప్రపంచంలో ఎన్నో నేర్చుకున్నాను—ఎన్నో నేర్పించుకున్నాను—అందుకే ఈ సమయంలో ఒక్క బొట్టు కన్నీరు కార్చటంగూడ 'వృథా' అనిపిస్తోంది.....

—భారతి. ★





28-5-1965 శుక్రవారం మొదలు
3-6-1965 గురువారం వరకు.

మేషం : ఈవారం వృత్తి వ్యాపారాల్లో క్రమాభివృద్ధిని సాధించగలరు. సమయానికి యేదో ఒక విధంగా డబ్బు అందడంవలన అన్ని వ్యవహారాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరుతాయి భారీయెత్తున చేసే వ్యాపారాల్లో యిదివరకు యేర్పడిన అవరోధాలు చాలవరకు తొలగి పోతాయి వృత్తిలో పోటీవారితో పోటీ తగ్గడం వలన మానసికంగా విశ్రాంతి లభిస్తుంది రాజకీయ వ్యవహారాల్లో మీరు యేమాత్రం అశ్రద్ధగా ఉన్నా, అవతి వారిది అనుభవం మరొకరిది కాగల పరిస్థితి యేర్పడుతుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగానే ఉంటుంది సాంఘిక కార్యక్రమాలు సంతృప్తికరంగానే నెరవేరుతాయి.

వృషభం : వారం ప్రారంభంలో కొద్ది చికాకులు కలిగినా వారాంతానికి వృత్తి వ్యాపారాల్లో సంతృప్తికరమైన పరిస్థితి యేర్పడుతుంది కేవలం మీస్వంత పనులే కాకుండా మిత్రుల వ్యవహారాలను కూడా చూడవలసిన అవసరం యేర్పడడం వలన కార్యభారం పెరుగుతుంది ఉద్యోగంలో పలుకుబడి బాగా ఉంటుంది ఆర్థిక వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. శుభకార్యాల విషయంలో బంధువులతో అనుకూలతను సాధించగలరు ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు యిదివరకటికంటే బాగా ఉంటాయి సాటివారిలో గౌరవం లభిస్తుంది.

మిథునం : ఈవారం మీ పరిస్థితి యింట్లో కి యిత్తడిపూస బయటకు బంగారపు పూసవలె ఉంటుంది ఇతరుల నిమిత్తం మీరు యే ప్రయత్నంచేసినా, నిరాటంకంగా నెరవేరుతుందికాని మీ స్వంతపనుల్లో మాత్రం చాలా ప్రతిఘటనను యెదుర్కోవలసి వస్తుంది ముఖ్యమైన వ్యవహారాలు భాగస్వాముల నిర్ణయానికి వదలివేయడం మంచిది వారం రెండవ భాగంలో అన్ని వ్యవహారాల్లోను కొంచెం మెరుగు కనిపిస్తుంది అధిక వ్యయం జరగడంవలన ఆర్థికంగా ఒత్తిడి రావచ్చును ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది

స్త్రీలకు— ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది బంధువులకు సహాయం చేస్తారు విలాస వస్తువులు కొంటారు

కర్కాటకం : ఆర్థికంగా యీవారం బాగానే వుందికాని వారాంతంలో అననుకూలమైన వార్తలను వినగల సూచనలు ఉన్నాయి వ్యాపారంలో మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి వారం మొదటి భాగంలో సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా లాభిస్తాయి భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాల కంటే మీరు స్వంతంగా చేసే వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి. వారాంతంలో చేసే ప్రయాణాల్లో

మీ	మే	వృ	మి
	చం బు	ర గు శు రా	
శ	వారఫలం		
	మహేష్		కు
	కే		

మీ తాలూకు వస్తువులు పోయే సూచనలు ఉన్నాయి ఆరోగ్యం బాగానే ఉంటుంది

స్త్రీలకు— కుటుంబ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరుతాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది

సింహం : వృత్తి వ్యాపారాల్లో ఆదాయంకంటే హడావుడి అధికంగా ఉంటుంది భారీయెత్తున చేసే వ్యాపారాల్లో అనుకూలమైన సంఘటనలు జరుగుతాయి మీకు అంతగా సంబధంలేని వ్యవహారాల్లో శ్రమపొందినా చివరకు విజయాన్ని సాధించడంవలన సంతృప్తి లభిస్తుంది రావలసిన డబ్బు సమయానికి అందుతుంది వృత్తిలో మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరుతాయి కోర్టు వ్యవహారాల్లో వ్యయ ప్రయాసలకు గురి కాగలరు సాంఘిక కార్యక్రమాల్లో వాదప్రతివాదాలకు దిగడం మంచిదికాదు

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది బంధుమిత్రులను కల్సుకొంటారు వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

కన్య : ఈవారం వృత్తి వ్యాపారాల్లో కొంచెం అభివృద్ధిని సాధించినా, దాని నిమిత్తం మీరు చాలా శ్రమను పొందవలసి వస్తుంది వ్యాపార విస్తరణ ప్రయత్నాల్లో కొత్త సమస్యలు తలయెత్తుతాయి సాహసముతో కూడిన వ్యవహారాల్లో వారం ప్రారంభంలో నష్టం రావచ్చును వృత్తిలో మీకు విశేష ప్రాబల్యంగల వ్యక్తుల సహకారం లభిస్తుంది ఉద్యోగంలో సాటివారితో భేదాభిప్రాయాలు రాగల సూచనలు ఉన్నాయి సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి సజ్జన సాంగత్యం లభిస్తుంది

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది సంతానానికి అనారోగ్య సూచనలు ఉన్నాయి

తుల : వృత్తి వ్యాపారాల్లో కొంతమంది వ్యక్తులు మీ పట్ల [illegible] విధంగా ప్రవర్తించడంవలన మీ కార్యక్రమాలను మార్చుకోవలసి వస్తుంది వ్యాపారంలో ముఖ్యమైన వ్యవహారాలు మీరు స్వయంగా చూడడం మంచిది వృత్తిలో మీరు వారం మధ్యలో కొన్ని చికాకులకు గురి కావడంవలన తరువాత లాభం వచ్చే వ్యవహారాలను కూడా చూడలేని పరిస్థితి యేర్పడుతుంది

ఈ వారం ధరలు

అపరాలధరలు నిలకడగా ఉండి వారాంతానికి కొంచెం తగ్గుతాయి బెల్లం ధర క్రమంగా పెరగగల సూచనలు ఉన్నాయి పసుపుధర కొంచెం పెరుగుతుంది. నూనె, నువ్వుల ధరలు నిలకడగా ఉంటాయి. అలంకార వస్తువుల ధరలు పెరుగుతాయి.

స్థిరాస్థి వ్యవహారాలు యిదివరకటికంటే బాగా ఉంటాయి రాజకీయ వ్యవహారాల్లో యిదివరలో మీపక్షంలో యేర్పడిన భేదాభిప్రాయాలు తొలగి పోతాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగానే ఉన్నా కొంచెం బలహీనత కన్పిస్తుంది ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది

వృశ్చికం ; మీరు భవిష్యత్తునుయోచించి కొన్ని వ్యవహారాల్లో దృష్టిని కేంద్రీకరించడంవలన, ప్రస్తుతపు వ్యవహారాల్లో యిబ్బంది కలుగుతుంది వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. వృత్తిలో నూతనావకాశాల కోసం చేసే ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి ఉద్యోగంలో మీశక్తి సామర్థ్యాలు రుజువుకాగల సంఘటనలు జరుగుతాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో వారాంతంలో నష్టం వస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది విద్యా వైజ్ఞానిక రంగాల్లో నూతన గౌరవాన్ని పొందగలరు

స్త్రీలకు— కుటుంబ కార్యక్రమాలు కొద్ది మార్పులతో నెరవేరుతాయి సంతోషకరమైన వార్తలను వింటారు

ధనుస్సు : ఈవారంకూడా విశేషమైన ప్రయోజనాన్ని ఆశించడానికి అవకాశంలేదు కొన్ని వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలించినా, మరికొన్ని వ్యవహారాల్లో కొత్త చిక్కులు తలయెత్తడంవలన యీవారం మీరు సాధించినది యేమీ ఉండక పోవచ్చును వ్యాపారంలో సామాన్యమైన వ్యవహారాలకు కూడా విశేషమైన ప్రయత్నం చేయవలసి వస్తుంది వారం మధ్యలో మాత్రం కొంచెం అనుకూల పరిస్థితి యేర్పడుతుంది. నూతన వ్యవహారాలు వాయిదా వేయడం మంచిది రాజకీయ వ్యవహారాల్లో ప్రయోజనంలేని శ్రమ కలుగుతుంది


స్త్రీలకు— ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. సంతానానికి సౌఖ్యసంతోషలు లభిస్తాయి


మకరం, ఆదాయం బాగానేఉన్నా, వృత్తి వ్యాపారాల్లో అప్పుడప్పుడు కొన్ని అవాంఛనీయమైన పరిస్థితులు యేర్పడగల సూచనలు ఉన్నాయి భాగస్వాములతో స్వల్పభేదాభిప్రాయాలు రావచ్చును. కాని అందువల్ల యే వ్యవహారమూ నిలచిపోదు. వృత్తిలో సాటివారితో పోటీ చాలవరకు తగ్గిపోతుంది కోర్టు వ్యవహారాల్లో, అనుకూలమైన మార్పులు వస్తాయి ఆర్థిక వ్యవహారాలు బాగానే

దూరదృష్టితో పై బట్టలు కొనండి

ఎల్లప్పుడూ

ట్విన్ టస్కర్ కోరండి!







చిరకాలం మన్నే నాణ్యతకు మారుపేరే ట్విన్‌టస్కర్!

మధురై మిల్లుల హోదా, కీర్తి ప్రతిష్ఠలతో తులతూగే దివ్యమైన వస్త్రాల పరంపర. ట్విన్ టస్కర్ డ్రిల్, కేంబ్రిక్ రకాలు గట్టివే కాకుండా, చిరకాలం మన్నుతాయి కూడా. ఎన్ని ఉతుకులు పడినా, వస్త్రంలోని నైపుణ్యమూ నాజూకుతనమూ తగ్గవు. ట్విన్‌టస్కర్‌ను గుర్తుంచుకోండి — అంతటి సరసమైన ధరలకు ఇంతటి నాణ్యత గల మరే వస్త్రాలూ లభించవు.

ట్రౌజర్లకు ట్విన్ టస్కర్ డ్రిల్ రకం వాడుకోవచ్చును. బ్లౌజులకు, లాల్చీలకు, పైజామాలకు, దిండు గలేబులకు, పరుపు గలేబులకు సన్నని, తెల్లని, అందమైన "కేంబ్రిక్" వాడండి.

పాప్లిన్‌లు కూడా వస్తున్నాయి త్వరలో!

మధురై మిల్స్ కంపెనీ లిమిటెడ్, మధురై,
నాణ్యతగల నూలుకు ప్రపంచ ప్రసిద్ధి పొందినది.
మేనేజింగ్ ఏజెంట్లు: ఏ & యఫ్. హార్వే లిమిటెడ్.

హార్వే

ట్విన్ టస్కర్

డ్రిల్, కేంబ్రిక్.

మధురకు చేరిన హార్వేస్

SHB3/MMC/73 A TEL

ఉన్నా రావలసిన డబ్బు మీాద ఆధారపడి యితరులకు వాగ్దానం చేయడం తగదు సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి

స్త్రీలకు— కుటుంబ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరుతాయి శుభమూలంగా ధన వ్యయం జరుగుతుంది.

కుంభం : వృత్తి వ్యాపారాల్లో మీారు యిదివరకు ప్రారంభించిన వ్యవహారాలను యిప్పుడు పూర్తి చేయడంవలన ఆదాయం బాగా ఉంటుంది వ్యాపారం భారీయెత్తున చేయడం వలన అప్పుడప్పుడు ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది వృత్తి రీత్యా చేసే ప్రయాణాలు లాభదాయకంగా ఉంటాయి ఉద్యోగంలో మిత్రులకు ఉపకారం చేయగల అవకాశం లభిస్తుంది రాజకీయ వ్యవహారాల్లో నూతనోద్యమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. దైవకార్యాలు నిరాటంకంగా నెరవేరుతాయి అలంకార వస్తువులు కొంటారు

స్త్రీలకు— ఆరోగ్యం బాగానే ఉంటుంది

వారఫలం

బంధువుల వ్యవహారాల్లో అనుకూల వార్తలను వింటారు

మీనం : గడచిన వారంకంటే యీవారం అనుకూలంగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో మీాకు ముమ్ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించగలరు. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాల్లో యిదివరకు యేర్పడిన ఆటంకాలు తొలగిపోతాయి సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా స్వల్పంగా లాభిస్తాయి ఆర్థిక వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి వృత్తిలో ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. బంధువుల వ్యవహారాల్లో కొంచెం శ్రమపడినా, విజయాన్ని సాధించగలరు.

స్త్రీలకు — కుటుంబ కార్యక్రమాలు మామూలుగా జరిగి పోతాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. పుణ్యకార్యాలు చేస్తారు.

జన్మదినఫలం

మే-28

వృత్తి వ్యాపారాల్లో కొంతమంది మిత్రుల సహాయంతో స్వల్పాభివృద్ధిని సాధించినా, మీారు దాని నిమిత్తం పొందిన వ్యయ ప్రయాసలతో పోల్చినప్పుడు యీ సంవత్సరం సంతృప్తికరంగా ఉండదు మీారు సంవత్సరం మధ్యలో కొన్ని అనవసరమైన వ్యవహారాల్లో చిక్కుకొనే ప్రమాదం ఉంది భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాల్లో నూతనావకాశాలు లభిస్తాయి. వృత్తిలో యెవరినీ విశేషంగా నమ్మి వ్యవహరించడం మంచిది కాదు ఉద్యోగంలో మీాపరిస్థితి సామాన్యంగా ఉంటుంది ఆరోగ్యం బాగా ఉంటుంది కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది శుభమూలంగా ధన వ్యయం జరుగుతుంది విద్యార్థులు శ్రమమీాద కృతార్థులు కావచ్చును

మే-29

వ్యాపారంలో మీారు యిదివరకు ప్రారంభించిన వ్యవహారాలను యిప్పుడు పూర్తి చేయడం వలన ఆదాయం పెరుగుతుంది భారీయెత్తున చేసే వ్యవహారాల్లో మీాఆలోచనలకు తగిన అవకాశాలు లాభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయిగాని డబ్బు యిచ్చి పుచ్చుకోవడాల్లో చికాకులు వస్తాయి వృత్తిలో పోటీవారితో పోటీ తగ్గడంవలన కొంచెం మానసిక శాంతి లభిస్తుంది ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. సాహిత్య కళారంగాల్లో మీాకృషికి ఆటంకాలు రావచ్చును ఆరోగ్యం బాగానే ఉంటుంది కుటుంబ వ్యవహారాల్లో ఆడంబరం కోసం వ్యయం జరుగుతుంది సంతానానికి కించిదనారోగ్యం చేస్తుంది. విద్యార్థులు సామాన్యంగా కృతార్థులు కాగలరు.

మే-30

గ్రహబలం అనుకూలంగా ఉంది. ఈసంవత్సరం మీారు జరిపే వ్యవహారాల ప్రభావం రాబోయే సంవత్సరాల మీాదకూడా ఉంటుంది కాబట్టి ప్రతి వ్యవహారంలోను జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం. వ్యాపారంలో మీా ఆలోచనలు మీాకే కాకుండా మీా మిత్రులకు కూడా లాభదాయకంగా ఉంటాయి సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా కొంతవరకు లాభిస్తాయి వృత్తిలో నూతనావకాశాల కోసం మీారు చేసే ప్రయత్నాలు ప్రోత్సాహకంరగా ఉంటాయి ఉద్యోగంలో అనుకూలమైన మార్పులు వస్తాయి రాజకీయ వ్యవహారాల్లో బాధ్యతతో కూడిన పదవిని నిర్వహించగలరు ఆరోగ్యం బాగానే ఉంటుంది విద్యార్థులకు సెప్టెంబరు పరీక్షలు అనుకూలంగా ఉంటాయి.

మే-31

ఆదాయం మాట యెలాగఉన్నా, అన్ని వ్యవహారాల్లోను గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. వ్యాపారంలో మీాకంటే పెద్దవారు కూడా మీా సహాయాన్ని అపేక్షించే పరిస్థితి యేర్పడుతుంది వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ప్రారంభంలో సామాన్యంగా ఉన్నా, రానురాను ప్రయోజనకరంగా ఉంటాయి ఉద్యోగంలో మీా పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది ఉద్యోగంలో మీారు యితరులను నొప్పించడానికి వెనుకంజ వేయడంవలన మీారే కొంచెం శ్రమకు గురికావలసి వస్తుంది సంవత్సరాంతంలో ఉన్నత స్థానం లాభించగల సూచనలు ఉన్నాయి శుభకార్యాల విషయంలో మీా ఆలోచనలు ఫలిస్తాయి విద్యార్థులు మంచిమార్కులతో కృతార్థులు కావచ్చును.

జూన్-1

ఫలితం మాట యెలాగడున్నా, ప్రయత్నించిన ప్రతి వ్యవహారమూ సులువుగా నెరవేరడం వలన యీ సంవత్సరం సంతృప్తికరంగానే ఉంటుంది. వ్యాపారంలో మీారు యిప్పుడు జరిపే వ్యవహారాలవల్ల వెంటనే విశేషమైన ప్రయోజనం లేకపోయినా, ముమ్ముందు తగిన ప్రతిఫలాన్ని పొందగలరు. వృత్తి రీత్యా చేసే ప్రయాణాలు ప్రయోజనకరంగా ఉంటాయి ఉద్యోగంలో యిదివరకు యేర్పడిన భేదాభిప్రాయాలు తొలగిపోతాయి ఆర్థిక వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి కోర్టు వ్యవహారాలు మాత్రం అంతబాగా ఉండవు ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ కార్యక్రమాలు సంతృప్తికరంగా ఉంటాయి. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు.

జూన్-2

ప్రతిక్షణమూ హోరాహోరిగా పోరాడితేనేగాని యేకార్యాన్నీ సాధించలేరు కొంతమంది వ్యక్తులు మీాకు హితులుగానే నటిస్తూ, నష్టం వచ్చే వ్యవహారాల్లోకి మిమ్మల్ని దించడానికి ప్రయత్నం చేస్తారు మీారు స్వంతంగా చేసే వ్యాపారాలకంటే భాగస్వాములతో కలసి చేసే వ్యపారాలు బాగా ఉంటాయి సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది రావలసిన డబ్బు మీాద ఆధారపడి యితరులకు వాగ్దానాలు చేయడం తగదు బంధువులకు సంబంధించిన వ్యవహారాల్లో ఆందోళన కలుగుతుంది రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల బలం పెరగడం వలన మీా కార్యక్రమాలు మార్పులు వస్తాయి ఆరోగ్యం బాగా ఉంటుంది విద్యార్థులు కొంచెం శ్రమమీాద కృతార్థులు కావచ్చును.

జూన్-3

వృత్తి వ్యాపారాల్లో క్రమాభివృద్ధిని సాధించగలరు కొన్ని వ్యవహారాల్లో ఆకస్మికంగా చికాకులు రావచ్చును గాని సమయానికి కొంతమంది మిత్రుల తోడ్పాటులు లభించడం వలన కష్టనష్టాలకు గురికాకుండా తప్పించుకోగలరు. ఇదివరకు కొన్ని వ్యవహారాల చిక్కుల్లో ఉండిపోయిన డబ్బు యిప్పుడు తిరిగి చేతికి వస్తుంది. వృత్తిలో మీాకార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరుతాయి ఉద్యోగంలో పోటీవారిలో గౌరవం లభిస్తుంది స్వల్ప అనారోగ్యం చేయవచ్చును. కుటుంబ సంతోషం లభిస్తుంది అలంకార వస్తువులు కొంటారు విద్యార్థులకు సెప్టెంబరు పరీక్షలు బాగా ఉంటాయి పారిశ్రామిక వేత్తలకు కంట్రాక్టర్లకు యోగ్యవంతమైన సమయం.

★



జరిగిన కథ

మంజుల వివాహం అవుతుంది సహృదయం గల అన్న చెల్లెళ్ళని చదువుకోమని సలహా యిస్తాడు ఆరేళ్ళు గడిచేప్పటికి బి. య్యే. పట్టాతో బాటు నాలుగేళ్ల మధురిమను కూడా పొందుతుంది మంజు ఎం ఏ పరీక్షకు బలవంతంచేసి భర్తని ఒప్పిస్తుంది. కానీ ఆమె పాసవుతుంది, భర్త ఫెయిలవుతాడు తనకు చదువు మీద శ్రద్ధ లేదని చెప్తాడు మంజు అన్నయ్య సంసారం కుంటువడుతుంది భర్తకు తెలీకుండా తన నగను అమ్మి అన్నయ్య అప్పును తీరుస్తుంది భార్యా భర్తల మధ్య మనస్పర్థలు చెలరేగుతాయి ఎం ఏ. సెకండ్ క్లాస్‌లో పాసవుతుంది మంజు. హరిగోపాల్ తోచేరిన మంజుల భర్త ప్రవర్తన రోజురోజుకీ విపరీతంగా తయారౌతూ ఉంటుంది అన్నయ్యకు ప్రమాదంగా ఉందని తెలిసి భర్తకి చెప్పకుండా ప్రయాణమవుతుంది మంజు అన్నయ్య ఆరోగ్యం పూర్తిగా పాడై పోతుంది కంటి చూపు కూడా దెబ్బతింటుంది పరిస్థితి తనచేయి దాటిపోయిందంటాడు డాక్టరు అతని సలహామీదనే మరో ప్రసిద్ధి పొందిన డాక్టరు వద్దకు తీసుకు వెడతారు. ప్రసాదరావుని ప్రసాదరావు మరణంతో కృంగిపోయిన మంగళను, పిల్లలను ఊరడించి తన యింటికి తీసుకువస్తుంది మంజు మంగళను, పిల్లలను తమవద్ద ఉంచుకొని సంరక్షించటానికి మంజు భర్త విముఖుడుగా ఉంటాడు

23

ఆయన వాలుకుర్చీ మీద చెయ్యి వేసి అటు తిప్పుకో బోయారు కోపంగా నేను విదిలించి వేశాను భయంకరమైన నిశ్శబ్దం అయిదు నిముషాలపాటు రాజ్యం చేసింది నేను ఆయన దగ్గిరగా వెళ్ళిమ గోముగా ఆ మొహంలోకి చూశాను

'వదిన మనతో పాటు ఉండడం మీకు యిష్టం లేదా?'

'లేదు'

'ఇంత కఠినంగా మీరు ఉండగలరని నేనెప్పుడూ అనుకోలేదు అన్నయ్య నాకోసం తన సర్వస్వం అర్పించాడు తిరిగి ఈ విధంగా రుణం తీర్చుకో వచ్చునని యింత చిన్న విషయం మీకు తోచ లేదా? నాకు అన్న అయిన వారు, మీకు అన్యులవు తారా? ఆ ముక్కుపచ్చలారని ఆ పిల్లల్ని చూస్తూంటే మీ గుండె ద్రవించడం లేదా?'

ఆయన అయిష్టంగా నిలుచున్నారేగాని జవాబేమీ చెప్పలేదు.

'నాకా చదువుకోవాలని లేదు. పెద్ద చదువుల మాట అటుంచి కనీసం ఒక సెకండ్ గ్రేడ్ టీచర్ అయినా [illegible]

ప్యాసు కాలేదు పాపం నోరెరుగని పిల్లల్ని తీసుకుని ఆ అమాయకురాలు ఎక్కడికి పోతుంది? ఏ ఆధారమూ లేదుగదా, పిల్లల్ని ఎలా పోషిస్తుంది? వాళ్ళు నా రక్తాన్ని పంచుకు పుట్టిన మా అన్న పిల్లలు తిండికీ బట్టకీ దూరమై వాళ్ళు అలమటిస్తూంటే నేనెలా సుఖపడగలను? మీకూ మధురిమకూ సుఖాన్నెలా యివ్వగలను?'

'అబ్బబ్బ! ఎందుకు యీ విషయాన్ని పదే పదే చెబుతావ్? నా కావిడ యిక్కడ ఉండడం యిష్టంలేదని ఎన్నిసార్లు చెబితే నీకు బోధపడుతుంది? ఇంకే విషయమైనా మాట్లాడితేనే యిక్కడుండు లేకపోతే'

'లేదు నేను వెళ్ళను వెళ్లను ఈ విషయం మార్చనుకూడా ఇదే మాట్లాడుదామని మీదగ్గిరకు వచ్చాను'

'సరే నే వెడుతున్నాను'

'మిమ్మల్ని వెళ్ళనివ్వను కూడా'

గుమ్మానికి అడ్డంగా నిలబడి రెండుచేతులూ ఆయన్ని అడ్డు పెట్టను ఆయన విసుక్కుంటూ మంచం మీద కూచున్నారు

'ఇది కావాలని జీవితంలో మిమ్మల్నెప్పుడూ నేనడగలేదు అయితే ఆ ఘనత నాది కాదు ఆ అవసరం రాకుండానే కావలసినవన్నీ తెచ్చియిచ్చిన గొప్పతనం మీదే అందుకు బతికున్నన్నాళ్ళూ మీకు కృతజ్ఞురాల్ని ఈ నాడు నోరు విడిచి అడుగుతున్నాను చేయి చాపి ప్రార్థిస్తున్నాను ఆ అభాగ్యురాలిని మనతో ఒక మనిషిగా యిక్కడ ఉండనివ్వండి'

'అది ఒకరకం 'పరిస్థితుల్లోనే సాధ్యం' ఆయన మాటల్లో దృఢత్వమూ కళ్లలో కఠినత్వమూ చూసి నేను హడలి పోయాను 'ఏమిటా పరిస్థితులు? చెప్పండి. ఆమెకోసం నేను దేనికయినా సిద్ధమే'

'ఆమెకోసం నువ్వు దేనికయినా సిద్ధమేకదూ? సరే విను. ఆ పరిస్థితి ఏమిటో తెలుసా? నువ్వూ నేనూ ఒకరికొకరు శాశ్వతంగా దూరం కావడమే!'

నిలువెల్లా ఒణికి పోతూ నేనక్కడ కూలబడి పోయాను మరొక రెండు నిముషాలకిగాని తెప్పరిల్లలేదనుకుంటాను.

'ఇంతకంటే మంచిమాట చెప్పడానికి మీకేమీ తోచలేదా? మీరు కోరుతున్నది అంతేనా? మీలోని మానవత్వమంతా మాయమై పోయిందా? అలాగే ఆయే పక్షంలో అన్నయ్య చావుముందు ఎందుకంత సహాయం చేశారు? తరువాత వాళ్ళనిక్కడికి తీసుకొస్తూంటే అప్పుడే ఎందుకు అడ్డుకున్నారుకారు?'

'అయితే? అదికూడా తప్పే నన్నమాట అలా చెయ్యడం నేరమని యిప్పుడు నేను శెలవీయ కోవాలన్నమాట ప్రాణం పోయేవరకూ మా అన్నయ్య తెలివిగా ఉన్నాడుగదా, మీ వదిన్నీ పిల్లల్నీ నీకెందుకు అప్పజెప్పలేదు?'

'ఇలాంటి విషయాలు ఒకరు చెప్పేదేమిటి? చెప్పకుండానే గ్రహించగలరని మీ అన్నయ్య అర్థం చేసుకున్నట్లు స్పష్టంగా తెలియడం లేదా? ఏమండీ, యిదే ఆఖరుసారి ఇక మిమ్మల్ని అడగదల్చుకోలేదు పరాయివ్యక్తిగా కాక, తొక్కం ప్రదర్శించడంకాక, మనిషికి మనిషిలా జవాబు చెప్పండి. ఈ పరిస్థితుల్లో మనం వదిలేస్తే ఆమె ఎక్కడికి పోతుంది?'

'మంజూ నేనుకూడా ఆఖరిసారే జవాబు చెబుతున్నాను నన్ను మళ్లీ అడక్కు ఈయింట్లో ఏ విధమైన విషాద వాతావరణమూ నే నిక భరించలేను బతికున్నన్నాళ్ళూ హాయిగా, ఆనందంగా, ఆడుతూ పాడుతూ గడపడమే జీవితమని నా ఉద్దేశం మీ వదినే ఇక్కడుంటే ఆమెతో కబుర్లు చెబుతూ కూచుంటావు. ఆమె దుఃఖం ఆమెతో గాని పోయేదికాదు నువ్వొక కొత్తరకం చీర కట్టుకున్నా రంగురంగుల పువ్వులు పెట్టుకున్నా పక్కన మీవదిన ఉన్నదనే నీడలాంటి భావం నిన్ను వెంబడిస్తూనే ఉంటుంది ఇన్నాళ్లూ చూస్తున్నాను ఆమె పక్కన ఉండగా ఏరోజుకూడా నువ్వు ఫక్కుమని నవ్విందే లేదు మీ అన్నయ్య జ్ఞాపకాలు ఒక్క నిముషం నువ్వు మరచింది లేదు. ఇది ఇవాళతో వదిలిపోయే విషయంకాదు యావజ్జీవ సమస్య మీ అన్నపిల్లలు నీకు ప్రాణపదమైతే నా ఒక్క కూతురూ నాకు పంచ ప్రాణాలూను. వాళ్లని, దీన్నీ కలిపి నువ్వుగాని నేనుగాని సమదృష్టితో ఎలా చూడగలం? అందుకనే మంచిచెడ్డా పూర్వమూ పరమూ ముందే ఆలోచించమని మళ్లీ నీతో చెబుతున్నాను ఇందులో నాతో చెప్పకుండా నువ్వే ఒక నిర్ణయానికి వచ్చేశావని నాకు కోపమూ కాదు, నీతో చెప్పేదేమిటని నేను అనుకుంటున్నానని నువ్వు బాధ పడడమూ కాదు. ఇద్దరం కలసి ఆలోచించి ఓ నిర్ణయానికి వద్దాం. అందుకనే ఇంత దూరం చెప్పడం నువ్వామెకు సహాయం చేద్దామనుకుంటే ఇది మాత్రం పద్ధతి కాదు పిల్లల్ని తీసుకుని ఆవిడింటికి ఆవిణ్ణి వెళ్లి పొమ్మను. మన పిలుపి బట్టి నెలకు పదో పాతికో పంపుదాం'

చెప్పలేని దుఃఖం నాకు ముంచు కొచ్చింది ఒక పట్టాన నా నోటమ్మట మాట రాలేదు అందుకని నేను ఆగనూ లేదు.

'అవును మీరు చెప్పింది నిజం వాళ్లకి మనమేం సహాయం చెయ్యగలం? లక్షలకి లక్షలు విలువ చేసే మానవోత్తముణ్ణి కోల్పోయి చావలేక

ఠుకుతున్న మందభాగ్యులు వాళ్ళు. వాళ్ళకి నం ఏం యివ్వగలం, ఏమిచ్చి వాళ్ల లోటు తీర్చ ం? కేవలం తెలివి తక్కువ. కాని ఒక్కటి రచిపోకండి ధనహీనులుగాని మానధనహీనులు ాత్రంకాదు దిక్కులేని వాళ్ళుకావచ్చుగాని క్కువ రకంవాళ్ళు మాత్రంకాదు పుట్టెడు ష్టంలో ఉన్నారని, మనం తీసుకొచ్చేమని వచ్చారు ని యాచనకోసం ...'

'మంజా మంజా. నా ఉద్దేశం ...'

'నన్నాపకండి మీ ఉద్దేశం తెలుస్తూనే ఉంది ా దుర్మార్గం బయట పడుతూనే ఉంది మీరు న్నవాళ్ళు కావొచ్చు చదువుకున్న వాళ్ళు కావొచ్చు. ష్టమంటే ఏమిటో తెలియని అదృష్టవంతులు ావొచ్చు కాని లేనివాళ్లని యీసడించే అధికారం ీాకు ఎవరిచ్చారు? నెలకి పదో పాతికో పంపు ారా? వాళ్లేం ముష్టివాళ్ళు కాదే మీరు పెట్టే వయాధర్మ భిక్ష పట్టకపోతే వాళ్లకి రోజు వెళ్లక ాదే?'

'మంజా! ఊరుకున్న కొద్దీ రెచ్చి పోతున్నావు అర్థం చేసుకోకుండా ఆడిపోసు కుంటున్నావు'

'లేకపోతే ఏమిటి చెప్పండి. మీరు ఆడవలసిన మాటేనా అది? డబ్బు పెట్టవలసి వస్తుందనేగా మీకు యీ బాధంతా? అందుకనే నేను ముందే చెప్పబోయాను నా మాట మీరు వినిపించుకో లేదు. నేను మీ గురించి ఎంతగా ఆలోచిస్తు న్నానో మీరెప్పటికీ గ్రహించ లేరేమో! ఈ సర్వ సాధారణమైన విషయం మీరు కాదంటారని నేను కలలో అనుకోలేదుకూడా. మీ ఒకరి జీతంతో ఈరెండు సంసారాలూ నడవవని నాకెలాగా తెలుసు. అందుకని నేను చెప్పేది పూర్తిగా విన మని మరొకసారి మిమ్మల్ని వేడుకుంటున్నాను. ఈ ఊళ్లోని ఉమెన్స్ కాలేజీకి ఆర్ట్సు సబ్జెక్ట్సు అన్ని టికీ లెక్చెరర్సు కావాలని ప్రకటన మీరు చూసే ఉంటారు నాక్కూడా ప్రాణం విసిగెత్తినట్లుంది ఇంట్లో నేను ఉన్నా వదిన నన్నొక్కపనీ ముట్టు కోనివ్వదు కూడా పోనీ వేణ్ణీళ్లకు చన్నీళ్లు సాయంగా నేను ఉద్యోగంచేస్తే నష్టమేమిటి?'

మలినంగా తయారైన ఆ మొహంలోని భారం వాలిపోయిన కళ్లను బలవంతంగా ఎత్తి స్పష్టంగా అయిష్టంగా ఆయన అన్నారు.

'అంతకు ముందు నీ కొకటి జ్ఞాపకం చెయ్య వలసి ఉంది ఈ చదువే నాకు యిష్టంలేదని నేను స్పష్టంగా చెప్పినపుడు, చదవడమేగాని ఏ పరిస్థితు ల్లోనూ ఉద్యోగం చెయ్యనని నాకు మాట యిచ్చావు జ్ఞాపకముందా?' నేను ఒక్కక్షణం పట్టుబడి పోయినట్టు ఆగేను. కాని వెంటనే మొదలెట్టేను.

'అవును. అప్పటి పరిస్థితుల్లో నాకు ఉద్యోగం చెయ్యవలసిన అవసరం లేకపోయిన మాట నిజమే. కాని అన్నయ్య పోతాడని అన్నీ యిలా తలక్రిందు లవుతాయనీ నాకేం తెలుసు? ఇంతకీ యిదేం తప్పుపని కాదుగదా! ఇప్పుడు ప్రతి ఆఫీసులోను మొగాళ్లతో పాటు ఆడాళ్ళూ ఉద్యోగం చేస్తున్నారు. అలాటిది ఆ శారదా రామకృష్ణ కళాశాల ప్రత్యేకం స్త్రీలది ఇందులో మీరిక అభ్యంతర పెట్టడానికేముంది?'

'నేనిక అభ్యంతర పెట్టేదేమీ లేదు. పెట్టి లాభమూ లేదు. నీ దారి నువ్వు చూసుకోవచ్చు' అన్నారు ఆయన నిశ్చయంగా, పొడిగా.

'ఇదివరకు ఒకసారి 'అలా అయితే మనిద్దరం దూరం కావడమే'అన్నారు ఇప్పుడు నా దారి నన్ను చూసుకోమని సలహా యిస్తున్నారు. నన్నే మైనా బెదిరిస్తున్నారా, నేనేమైనా భయపడతానను కొంటున్నారా?'

'అలా ఎలా అనుకొంటాను? ఇంతటికి తెగిం చిన నిన్ను పిరికి దానివని ఎలా అనుకుంటాను? అయినా యిప్పుడు యింకొకరి అవసరమేముంది నీకు? నాకంటె రెండాకులు ఎక్కువే చదువు కున్నావు ఒకటంటే రెండు చదువుతున్నావు. పైగా నీకు మీ అన్నయ్య లేకపోయినా అంతకు మించిన వదిన ఉండనే ఉంది కాని మంజా, ఒక్కటి జ్ఞాపక ముంచుకో మనువులు చెడిపోయినా అతు



మరి అయుక్కోవు.'

గబగబ గడియ తీసి చరచర నడచి ఆయన క్రిందకు వెళ్ళి పోయారు. నే నలా శిలాప్రతిమలా కొంతసేపు కూచుండి పోయాను. 'ఒక్క అమాయకురాల్ని రక్షిద్దామనుకొంటే, ఒక్క మంచిపనికి పూనుకుంటే, ఎందుకు భగవంతుడా నన్నిన్ని విధాల పరీక్షిస్తున్నావ్!' అని ఎంతసేపు ఏడుస్తూ కూచున్నానో తెలీదు. లేచి మొహం కడుక్కొని లోపలికి

నర పెంగలూ సన్నాజాజులూ

వస్తూంటే వరండాలో ఎవరో నిలబడినట్టయింది. లైటు వేశాను. వదిన!

'ఎంత సేపయింది వదినా మేడ మీదకి వచ్చి?'

'చాలా సేపయింది మంజూ'

'అంటే?'

'నువ్వు గదిలో కనిపించక యివతలికి వచ్చాను. మీరు ఏదో వాదించు కుంటూంటే అలా మేడమెట్ల మీదకి వచ్చాను. అది నా గురించే అని తెలిశాక ... మేడెక్కి యీ వరండాలోకి వచ్చాను. అప్పట్నుంచి యిక్కడే ఉన్నాను'

'అయితే'

'నీ ప్రశ్న ఏమిటో నాకు తెలుసు. మీ సంభాషణ అంతా విన్నాను. అలా విన కూడదని నాకు తెలుసు. కాని విన్నందుకు విచారించడం లేదు!'

నేను ఆశ్చర్యంగా ఆమె వంక చూశాను.

'నీతో కొన్ని కబుర్లు చెప్పాలి. లైట్ ఆర్పెయ్. నీ కళ్ళలోకి అలా చూస్తూంటే నేను చెప్పేది

మిరచి పోతామె.'

నేను యాంత్రికంగా వెళ్ళి లైటు ఆర్పేసి వచ్చాను. వదిన నేల మీద కూచుంది నన్నూ కూచోమంది కూచున్నాను.

'మంజూ నా ఒడి మీద తల పెట్టుకుని పడుకో తల్లీ' ఆమె అలా ఎందుకందో నాకు తెలీదు. నేను దానికి అభ్యంతర పెట్టనూ లేదు.

'కంటి దృష్టిని కన్నీటి తెర కప్పి వెయ్యకుండా విపత్తులు విచక్షణాజ్ఞానాన్ని విచ్ఛిన్నం చెయ్యకుండా, అభిమానం అంధకారంలా అడ్డు పడకుండా ఇవాళ మనం కొన్ని సంగతులు మాటాడుకోవాలి. అలాగేనా?'

నేను ఊఁ అన్నాను, మంత్రముగ్ధలా. వదిన నా ముంగురుల్ని ప్రేమతో సవరించింది నా బుగ్గల్ని చేతితో స్పృశించింది తన తల నీలయినంత వరకు వంచి నన్ను ముద్దు పెట్టుకుంది.

'నేనూ నా పిల్లలూ ఏమై పోతామో అన్న జాలీ బాధా నీ నరనరాలూ నిండి ఉందే, యింతటి ప్రేమా, ప్రేమామృతం పంచి పెట్టడానికి నేను నీకేం చేశాను? మంజూ నా పిచ్చి తల్లీ, నేను నీకే మవుతాను?'

ఈ మధురభావన తృటిలో తటిల్లతలా నా శరీరమంతా ప్రసరించి నావొళ్ళు పులకరించింది. చేతులు చాచి ఆమె మెడను చుట్టి బెట్టి చంటి పిల్లలా ఆమె శరీరానికి అతుక్కుపోయాను.

'మంజూ చెప్పవేం, మన మధ్యనున్న మధురానుబంధం పేరేమిటి? నన్నేమని పిలుస్తావు? వదినా అనా? అమ్మా అనా? అక్కా అనా? నీకు నే నెవర్ని?'

'ఈ రాత్రి వేళ యిదేం ప్రశ్న? నాకు నువ్వు నువ్వే. మరెవరూ కాదు, అంతే' వదిన చిన్నగా నవ్వింది

'ఆ అభిమానాన్నంతా కూడగట్టుకుని నువ్వు నాకో వాగ్దానం చెయ్యాలి చేస్తావా?'

'నీ కోసం ఏదైనా వదులుకోడానికి నేను సిద్ధమే అని చెప్పేను గదా వదినా? నీ చెవులతో నువ్వే విన్నావు కదా, మళ్ళీ వాగ్దానం కూడా దేనికి?'

'అలాకాదు. నాకు మాట యిచ్చానని నువ్వు అనాలి'

'అలాగే మాటయిస్తున్నాను. సరేనా? ఇంతకీ ఏం కావాలి నీకు?'

'మళ్ళీ దాన్ని కాదనవుగా!'

'అలాగే అని ఎన్నిసార్లు చెప్పను? చెబుదూ చంపక'

'నీకు నామీద ఉన్న అవ్యాజమైన అభిమానాన్నంతా కలబోసి నేను చేసేదాన్ని కాదనని మాట యిచ్చేవ్ కదూ—సరే. పిల్లల్ని తీసుకుని రేపొద్దుట మా ఊరు నేను వెళ్ళి పోతున్నాను. కాదనకు. అంతే'

ప్రతి అక్షరం స్పష్టంగా నొక్కి చెప్పింది వదిన. ఆదరాభిమానాలు మారువేషాలు వేసుకుని కన్నీటి ధారలై నా కళ్ళ నుండి ప్రవహించాయి.

'వదినా ఎప్పుడూలేంది ఎందుకిలా మాట్లాడుతున్నావు? ఇప్పుడు నువ్వు ఎక్కడికి వెళిపోతావు? వెళ్ళి పిల్లల్ని ఎలా పోషించుకుంటావు?'

'అది నీ కనవసరం. అది నావ్యక్తిగత బాధ్యత' అని జవాబు చెప్పి ఆయన మాటల్ని దెప్పుతుందేమో అనుకున్నాను. కాని ఆమె ఇదివరకు ధోరణిలోనే అతి నెమ్మదిగా జవాబు చెప్పింది.

'మంజూ! లోకంలో నే నొక్కర్తెనే కాదు. నాలాంటి, నన్ను మించిన నిర్భాగ్యులు చాలామంది ఉన్నారు వాళ్ళు తమనీ, పిల్లల్నీ ఎలా పోషించుకుంటున్నారు?'

'ఇదేంప్రశ్న, అర్థంలేని ప్రశ్న! వాళ్ళకి ఏ పెద్దవాళ్ళో ఉంటారు. ఏ ఆధారమో ఉంటుంది. ఇంత అన్యాయం ఎక్కడా ఉండదు!'

'పిచ్చిదానా మళ్ళీ అలాగే ఆలోచిస్తున్నావ్. లోకంలో దురదృష్టానికీ, నిర్భాగ్యతకీ అంతేమిటి? ఇప్పుడవన్నీ ఎందుకు గాని నువ్వు కాదనడం లేదు కదూ?'

'నేను ఏమంటానో నీకు తెలుసు అంతగా అభిమానించి నందుకు నువ్వే నన్ను విడిచిపెట్టి వెళ్ళి పోతానంటున్నావు పైగా నన్ను అనుమతి కూడా అడుగుతున్నావు. ఎలాగా కాదంటానని అన్నివిధాల వాగ్దానాలు కూడా చేయించుకున్నావు. నువ్వు కూడా నన్ను మోస పుచ్చేవు కావియ్ మీరందరూ కలిసి నన్నేం చెయ్యగలరు?'


వదిన నవ్వ బోయింది. కాని ఆమె ప్రయత్నం మధ్యలోనే భగ్నమయింది. దుఃఖ తరంగాలు బహిరంగం కాక తప్పలేదు ఒక్కసారి గట్టిగా ఏడ్చేసింది. అంతలోనే కుడిచేత్తో నీళ్ళు తుడి చేసుకుంది. ఎడంచేత్తో నోరు నొక్కుకుంది. ఆ విషాద సంఘటనమూ ఆ విఫల ప్రయత్నమూ చూస్తూంటే నా కడుపు దేవేసినట్లయి పోయింది.

'వదినా! అన్నయ్య నన్ను విడిచి వెళ్ళి పోయాడు. నువ్వూ నన్ను విడిచి వెళ్ళి పోతావా? వాడు మొగాడు. కఠిన హృదయుడు. మెత్తని నీ హృదయం కూడా సమ్మతించిందా? నాకళ్ళలోకి చూస్తూ చెప్పు. నన్ను విడిచి వెళ్ళిపోతావా? వెళ్ళి పోగలవా? అలా వెళ్ళి పోగలిస్తే ఎప్పుడో రేపొద్దున కాదు, ఇంకో అరగంటలో నీ పిల్లలు వస్తారు. వాళ్ళను తీసుకుని వెంటనే వెళ్ళి పో' నా వదిన బుగ్గ పట్టుకుని యిటు తిప్పబోయాను గాని ఆమె బలవంతాన మొహం అటు తిప్పేసుకుంది

'పోనీ వెళ్ళి పోయేదానివి ఆ ఊర్నించి అలాగే ఎందుకు వెళ్ళి పోయావు కావు? ఇక్కడికి ఎందుకొచ్చావు? వచ్చినా ఎందుకున్నావు? ఇప్పటి కిప్పడు ఇలా హఠాత్తుగా బుద్ధి పుట్టకపోతే ఇన్నాళ్ళా ఒక్కనాడైనా మాట మాత్రంగా నైనా నాతో ఎందుకు చెప్పేవుకావు?'

'నిజమే. ఈ ప్రశ్నకు జవాబు చెప్పవలసిన పూచీ నాకుంది, నువ్వు అడక్కపోయినా సరే. ఎప్పటి కప్పుడు చెప్పవలసిన అతి ముఖ్య విషయాలను అలాగే వెనక్కి నెట్టేసి అపోహలకి అవకాశాలు కల్పిస్తాం. ఇలాంటి నేరాలు నిజానికి క్షంతవ్యాలు కావు. కాని, నా జవాబు నాకుంది నా సర్వస్వం అను కున్నవారిని కోల్పోయాక కొన్నాళ్ళు ప్రపంచానికి అర్థమే కనిపించలేదు. కేవలం తినడం, పడు కోవడం తప్ప యీ దిక్కుమాలిన బ్రతుక్కి మరో ప్రయోజనమే కనిపించలేదు. ఎలా బతుకుతున్నానా, ఎందుకోసం బతుకుతున్నానా అన్న ప్రశ్నకు నాకు జవాబే దొరికేదికాదు. ఈ శరీర మమకారం విడిచి ఆయనతో నడిచి వెళ్ళలేక పోయాను. మొదట వెలుగే భరించలేకపోయేదాన్ని. పదిమంది పొరుగే భరించలేక పోయేదాన్ని. తరు వాత తరువాత నేను మనిషినే అని తెలుసు తున్నాను. ఒకప్పుడు మీరు పిలిస్తే వచ్చి నాలుగ మెతుకులు కొరికి అలా వెళ్ళి పడుకునేదాన్ని. ఏదో తప్పుచేసినట్లూ, అందుకనే తగిన శిక్ష విధిం బడ్డట్లూ గడగడ వణికిపోయేదాన్ని. అలా అక్క ణ్ణుంచి ఆయింటికి వెళ్ళిపోతే ఏ అఘాయిత్యం త పెట్టి ఉండునో, నా పిల్లలు ఏమైపోయి ఉండుర నాకు తెలీదు. అంతటి దుఃఖసముద్రంలో చెరో చెయ్యీ పట్టుకుని మీ రిద్దరూ నన్ను యి తలికి యీడ్చుకొచ్చేరు దిక్కులేని దుర్భరావస్థ నేను దిక్కు ఉన్నానని చేయూత యివ్వడం కం ప్రపంచంలో ఉత్తమమైన ఉపకారం ఉండే నాకు తెలీదు మీరు చేసిన సహాయానికి జ జన్మాలూ ఋణపడి ఉండడం తప్ప నేను ప్రత్యు కృతి ఏం చెయ్యగలను ! మళ్ళీ ఆ యింటిని తల కుంటే గుండె బ్రద్దలయేది అక్కడి స్మృతుల కలవరానికి నేను తట్టుకోగలనా పించేది కాని ఎప్పటికైనా నా స్థానం నా పిల్లలకూ, నాకూ మనుగడ అక్కడే గడి మౌన దినాలు చాలు. చేసిన ఆలస్యాలు చాలు. ఆటంకపరచకు '

'వదినా ! చుట్టూ తిప్పి జవాబుచెప్పి నా కప్పాలని చూడకు మా యిద్దరి మధ్యా జరి వాగ్వివాదం వింటే ఏ అభిమానవతీ యిక అక్క ఉండాలని కోరదు అందులో నీలాంటిది అక్కడ క్షణం ఉండలేదు. అందుకే నువ్వు అప్ కప్పుడు ప్రయాణం కడుతున్నావు. అందు యివాళ ఆయన అడిన మాటలు నీ మన



...షిగావి ఆయన హృదయం ఆ మాట అనదగి న కఠినం కాదు. ఆయన్ని నువ్వు సరిగా అర్థం ...కుంటే అలా అనుకోవు'

'నువ్వే సరిగ్గా అర్థంచేసుకోలేదని నా ఉద్దేశం. ...కాదు. నీకంటే బాగానే నే నతన్ని అర్థం కున్నానని నా నమ్మకం.'

సంపెంగలూ సన్నజాజులూ

'అదేమిటి ?'

'అవును. అతన్ని నువ్వు అర్థం చేసుకుంటే అలా వాదించి ఉండవు నీ అభిమానమూ నేనేమై పోతానో అనే నీ బెంగా నేను ఏనాడో రుచి చూశాను. ఈరోజు మీ సంభాషణ విన్నందువల్ల నేను గ్రహించే దేమిటో తెలుసా ? అరుదైన నీ అదృష్టమూ మహత్తరమైన అతని మంచి తనమూ !'

'వదినా, నీకేం వెర్రిగాని ఎత్తలేదుగద ! మాన వత్వాన్ని కోల్పోయి, కష్టంలో ఉన్నా నిన్ను కనికరించని ఆయన మంచితనం నిన్ను మెప్పించిందా ?'

'అవును. ఏనాడూ అతన్ని నువ్వు అపార్థమే చేసుకున్నావు అప్పటికప్పుడు ఆయన్ని జీప్‌లో ఆసుపత్రికి చేర్చడానికి సాయపడిం దెవరు ? పుట్టెడు దుఃఖంలో నేను ఏడుస్తూంటే నన్నిక్కడికి తీసుకొచ్చి మళ్లీ ప్రజల మొహం చూపించిం దెవరు ? నువ్వేనా ? నువ్వే అనుకొంటున్నావా ? ఈ పనులలో నీ భర్తకి ప్రధమపాత్ర లేదా ? ఈనాడు నీకు నువ్వుగా కదుపుతే గాని అతను ఈ వూసు ఎత్తలేదు అదైనా పిసమెత్తు అహం కారం ప్రదర్శించలేదు 'అవిణ్ణి యిక్కడ ఉంచ డానికి నాకు యిష్టంలేదు అంతే దీనిమీద యింకేం మాటాడేది లేదు' అనే మొగతనం చూపించలేదు. నిన్ను కూచోపెట్టి, అతనితో పాటు సరిసమానంగా స్థానమిచ్చి నీ భావ ప్రదర్శ నానికి అవకాశమిచ్చి మంచీ చెడ్డా ముందుగా నీతో పాటు ఆలోచించడమే కదూ అతడు చేసిన నేరం ?'

'ఎందుకు వదినా ఆయన్ని వెనకేసుకు వస్తావ్ ? నేను చదువుకుంటే ఆయన వోర్చలేకపోయారు. నేను ఉద్యోగం చేస్తానంటే అనుమతించలేక పోయారు.

'అవును ఒక ఉద్దేశమంటూ లేకుండా మొదలు పెట్టిన చదువు నీది ఎందుకు చదువుతున్నావంటే నువ్వే చెప్పలేవు దాని కింకొకరి ప్రోత్సాహం లేదని విచారం దేనికి ? ఇక ఉద్యోగం చెయ్యవలసిన అవ సరం లేనప్పుడు, భర్త అనుమతి లభించనప్పుడు ఆడదానికి ఉద్యోగం చెయ్యడం తప్ప మరో ఉద్యోగమే లేదా ?'

'నువ్విలా ఆయన పక్షాన యివాళ ఎందుకు వకాల్తా పుచ్చుకున్నావో నాకు తెలియడంలేదు. అన్నీ వదిలిపెట్టు. పదో పాతికో దయాధర్మ భిక్ష కింద ఆయన నీకు నెలనెలా పంపిస్తూ న్నారు. అంతకంటె సిగ్గుచేటు విషయమూ, అవమాన కరమూ మరొకటి లేదుగదా !'

'జరిగే విషయం ఏదైనా ఉంటే అదే అతడు చెప్పడం జరిగింది అదైనా నీకంటె ఎక్కువగా నన్ను అవమానపరచలేదు.'

'నేనా ?'

'అవును నువ్వే పరీక్షలు పాసై ఉద్యోగం చెయ్యడానికి తగిన సమర్థత సంపాదించినదానివి. నేను అన్నివిధాలా నీ దృష్టికి తక్కువదాన్ని, అందుకు అవమానించావు నీ తప్పేముంది ?'

నా పెదవులు ఒణికాయి.

'వదినా, నిన్ను, నేను, అవమానించానా ? నువ్వేనా ఈమాట అంటున్నది ?'

'నేనే, నిన్నే అంటున్నాను. నే నిక్కడ ఉండి పోతానని నువ్వు అనుకున్నావు. దేన్నిబట్టి అను కున్నావు ? నీతో నే నిక్కడ ఉండిపోతానని చెప్పేనా, లేదే ! లేనిదే ఆ నిర్ధారణకు ఎందుకొచ్చావు ? నన్ను అడక్కుండా, నా అనుజ్ఞ తీసుకోకుండా నాకు యిష్టమున్నదో లేదో కనుక్కోకుండా నీ యిష్ట

మెచ్చినట్టు వూహించి ఆ ప్రకారం నీ భర్తతో వాదించి నన్ను అవమానపరచడానికి నీ కెవరిచ్చారు అధికారం ? నీ భర్త నన్ను వెళ్లిపొమ్మన్నాడని అది నన్ను అవమానపరచడమనీ అనుకుంటున్నావు, నా అనుమతి తీసుకోకుండా నే నిక్కడ ఎల్లకాలం ఉండిపోతానని నువ్వు వూహించడం నన్ను అవమానించడం కాదా ? ఇటు ఆర్థిక బాధలకు లోనై అటు అనారోగ్యంపాలై మంచంమీద పడిఉన్నా, మానుష్యం కోల్పోక, నీనుంచి ఒక్క నగ తీసుకోవలసి వచ్చిందని బతికున్నన్నాళ్లూ దుఃఖపడిన మానధనుడి భార్యను నేను నీచేతో నీ భర్తచేత పోషింపబడుతూ యావజీవం జీవచ్ఛవంలా ఇక్కడే పడుండేటంత నీచంగా నన్నెలా వూహించుకున్నావు? మంజూ, తల ఎత్తు సూటిగా నా కళ్లలోకి చూడు దాతృత్వం, ధర్మగుణం అని నువ్వనుకోవచ్చు పరిగ్రహణం బాధాకరం అని నీకు తెలీదా ?'

లైటు వేశారు ఎవరో నేను అటుతిరిగి ఆశ్చర్యపోయాను, ఆయన ! ఎప్పు డక్కడికి వచ్చి నిలబడ్డారో తెలీదు వారి మొహం చెప్పలేనంతగా మారిపోయింది ఆ కళ్లలో నీటిచుక్కలు ఎలక్ట్రిక్‌లైటు కాంతిలో స్పష్టంగా మెరుస్తున్నాయి మే మిద్దరం లేవబోతుంటే వారించి ఆయన అక్కడికి వచ్చి కూచున్నారు వదినవైపు తిరిగి అన్నారు

'మీ మౌనబాధలోని మానవతను పోల్చుకోలేని సామాన్యుణ్ణి నేను నన్ను క్షమించండి ఇన్నాళ్లూ మీగురించి విన్నా, చూసినా యింతసేపూ వింటేనే గాని మీ ఔన్నత్యం నాకు అర్థమవలేదు బాహ్యమైన పశు ప్రవృత్తినుండి ఆత్మగతమైన అంత స్సౌందర్యం వైపుకి మీ శీలం నన్ను మళ్లిస్తోంది '

ప్రేమగౌరవాలతో నిండిన హృదయంతో—యిప్పుడే ఉదయించాడా, యితడే పూర్ణచంద్రుడా —అన్నట్టు కరువుతీరా ఆయనవైపు చూస్తున్నాను ఆయన అన్నారు

'మీ రిద్దరూ మాకు మార్గదర్శకులు ఆయన లేకపోయినా మీరు మాకు ఉన్నారు' మీకంటే మాకు పెద్ద దిక్కూ, ధ్రువతారా మరొకరు లేరు ఈమాట అంటున్నది మంజూల కాదు, నేను అవమానపరచే అజ్ఞానంతో కాదు, ఆరాధించే విజ్ఞాపనతో

వదిన మాటాడలేదు విప్పారిన కళ్లతో మా యిద్దర్నీ చూస్తూ కూచుంది ఆయనమళ్లీ అన్నారు

'మేము అనేకవిధాల మీకంటే చిన్నవాళ్లం మీ పిల్లలు తప్పులుచేస్తే క్షమించరా, అలాగే మమ్మల్నీ క్షమించండి మీరుంటే మా సుఖానికి అడ్డువస్తారేమోనని నే నన్నమాటలు మరచిపొండి వయసులో ఉన్న భార్యాభర్తలు తప్ప యిక ఏ యింట్లోనూ అనాథలూ, ముసలివారూ ఎవరూ ఉండరా ? వాళ్లుంటే పిల్ల సుఖం అడ్డిపోతుందా? మీరు మాకు రక్తబంధువుల్ని మించినవారు ఆప్త స్నేహితుల పై వర్గంలోనివారు మిమ్మల్ని ఎలా పోషిస్తాం అన్నది కాదు సమస్య, మీరు యిక్కడ ఉంటారా ఉండరా అన్నది దయఉంచి మమ్మల్ని విడిచి ఎక్కడికీ వెళ్లొద్దు '

వదిన పమిటచెంగుతో మొహం తుడుచుకుంది ఎన్నిసార్లు మేమిద్దరం ఆవిషయం గురించి చెప్పినా ఎందుచేతనోగాని ఏం మాటాడలేదు

'ఇలారా బాబూ, ఇలారా మంజూ' అని మా యిద్దర్నీ దగ్గరగా ఆప్యాయంగా పిలిచింది ఇద్దరి తలలమీదా చెరో చెయ్యీ వేసి అంది.

'మంచి మనసులు మీవి. గొప్ప హృదయాలు మీవి. పది కాలాలపాటు హాయిగా బతకండి'

పెద్ద చప్పుడు చేసుకుంటూ పిల్లలు మేడ మీదికి వచ్చేశారు మేము లేచిపోయాం వదిన క్రిందికి వెళ్లిపోయింది

*   *   *

పొద్దుట లేచేసరికి ఇంట్లో వదిన గాని, పిల్లలు గాని ఆమె సామానులుగాని కనపడలేదు ఆమెకు సంబంధించినది ఇక మాయింట్లో ఏమైనా మిగిలితే అది ఆమె రాసిన ఉత్తరమే ఆమెకు అలవాటైన గ్రాంధికం వాడుకభాష చేసుకుంటే ఆ లేఖ యిదీ

నాకోసం అలమటించే

నా ఆప్తులకు—

మిమ్మల్ని విడిచిపెట్టి వెళ్లిపోతున్నాను. మీతో చెప్పి వెళ్లడానికి మీరు నాకు అవకాశం యివ్వరు అందుకని ఇలా చాటుగా దాటిపోవలసి వచ్చినందుకు నాకు విచారంగానే ఉంది కాని, ఏం చెయ్యను ? ధర్మపథం కూడా ఒకొక్కప్పుడు సూటిగా ఉండదు

నా జన్మలో ఒక భాగం అని నే నెప్పుడూ గర్వంగా చెప్పుకునే నా సాంప్రదాయమూ, నా ప్రాణంతో ప్రాణమై తను విడిచినా నను విడువని నా సత్సాంగత్యమూ నేను ఆచరించేది సరియైనదనే నాకు సమాధానం చెబుతున్నాయి

ఈ పిల్లల్ని నా కంఠానికి చుట్టబెట్టి నా భర్త తనదారి తను చూసుకున్నారని ఒకప్పుడు నేను దుఃఖపడేదాన్ని కాని అది అవివేకమని నా కిప్పుడు తెలుస్తోంది తన దారి తను చూసుకునేముందు నాకు నా దారి చూపించే ఆయన వెళ్లిపోయారు డబ్బుతో నన్ను ఉద్ధరిద్దామని, ధనమిచ్చే సుఖాలతో నా పిల్లలికి సంతృప్తి యిద్దామనీ ఉబలాటపడే అమాయకులకు నా హృదయపూర్వక దీవనలు కాని నాకు ఆయన యిచ్చిన ఆస్తి అలాంటిది కాదు మన నరనరాలలో నిలిచిపోయేలాగ తరతరాలనుండీ ధర్మమూర్తులు కూడబెట్టిన ఆస్తి అది ప్రపంచంలో కుచేలుడికన్న గొప్పవాడు లేడని తెలుసుకునే జ్ఞానం ఆయన నాకు ప్రసాదించినపుడు నాకంటె నిర్భాగ్యురాలులేదనుకోవడం ఎంత కృతఘ్నం !

మీరు ఎ(డను ఎరుగని ఏ చోటికే నేను పోవడములేదు మా వూరికే మా యింటికే వెడుతున్నాను. నేను అక్కడే ఉండడం మీకు యిష్టమైతే నా కెటువంటి సహాయమూ చెయ్యవద్దు నా పిల్లల్ని నేనే పోషించుకుని ఆయన అడుగుజాడలలో పెంచగల అభిమానవతిగా నేను తయారవాలని మీకుంటే నా కెటువంటి ఉపకారమూ చెయ్యొద్దు

నేను ఏమైపోతానో, నా పిల్లలు ఏమైపోతారో అనే జాలి మీకు వద్దు ఒకరి దగ్గర చెయ్యి జాచకుండా ప్రపంచంలో బతికే మార్గాలు చాలా ఉన్నాయని నా పిల్లలికి నేను బోధించగలుగుతే అంతకు మించిన ఐశ్వర్యం నేను కోరను దిక్కులేనివారికీ దిక్కు ఉన్నవారికీ కూడా దిక్కు అయిన దేవుడు, దిక్కు ఎటో తెలిసినవారికి దిక్కు ఎందుకు కాడు?

ఎక్కడున్నా మిమ్ము ఆశీర్వదిస్తూ—మంగళ

*   *   *

'మంజూ ! మంజూ !' ఆయన గట్టిగా తట్టి లేపుతున్నారు

'పోనీ, చల్లగాలికి నిద్రపట్టిందేమో' అని నేనూ మధూ లోపలికి వెళ్లిపోయాం అది అన్నం తినడం నిద్రపోవడం అన్నీ అయిపోయాయి ఎన్ని గంటలని అలా ఆరుబయట పడుకుంటావ్, ఇంక ఆ ఆలోచనలకీ అంతూ ఎంతూ లేదన్నమాట !' ఊరికే నిద్రపోవడం లేదనీ, జీవితంలోని పుటలన్నిటినీ తిరగేస్తున్నాననీ, రకరకాల పరిమళాలను ఆఘ్రాణిస్తున్నాననీ ఆయనకేం తెలుసు ?

'మంచు కూడా కురుస్తోంది ...ంపతి రొంప చేశేను లోపలికి పద' ఆయన నన్ను నెమ్మదిగా నడిపించుకుని ఇంట్లోకి తీసుకుపోయారు

*   *   *

అన్నయ్య ఇన్సూరెన్సుకు వచ్చిన మూడువేలలోనూ అయిదువందలు అప్పులు తీర్చి మిగిలిన సొమ్ము బ్యాంకులోవేసి దానిమీద వచ్చే వడ్డీతోనూ తను రెండు గదుల్లో ఉండి మిగిలిన వాటా అద్దెకిచ్చి వచ్చే డబ్బుతోనూ వదిన గుట్టుగా కాలక్షేపం చేస్తున్నదట క్లుప్తతా గుప్తతా నిర్లిప్తత మేళవించిన మహనీయులు చేయలేని దేముంది


'నీకు చెయ్యాలంటె ఉద్యోగం చెయ్యి' అని వారు మనస్ఫూర్తిగానే చెప్పేరుగాని నాకే ఏమిటో అంతగా మనస్కరించలేదు నేను కలలో కూడా వూహించనంత పట్టుదలగా కట్టి ఆయన మ్రొ ఎం ఏ ప్రీవియస్ అయిందనిపించారు ఈ ఏడాది ఫైనలుకి వెడతారు కూడా

*   *


ముందే చెప్పేగా జీవితంలో ఎన్నోరుకాయలు బ్రహ్మచెముడు ముళ్లూ నా కాళ్లకి అడ్డుపడలేదన్నం చెయ్యనేలేకపోయాయనీ ! అందుకే యీరోజు అంతా ఆలోచించి చూస్తే జరిగిన కొన్నిటికి విచారించినా, విచారమే నాకు మిగల్లేదు ఇందుకు కారణం ఇదివరకు చెప్పినదే—

ఇంత సంక్షోభంలోనూ సౌందర్యం ఉంది.
ఇంత సంతాపంలోనూ సౌజన్యం ఉంది
ఇంత సంరంభంలోనూ సౌరభ్యం ఉంది.
ఇందుకే యిది పూలతోట.
ఇట్టే, ఇదే మంచిబాట.

అయిపోయింది








'ప్రేమించి చూడు' లో కాంచన, జగ్గయ్య.

రచయితలకు విజ్ఞప్తి

తమ రచనలతో కాక విడిగా స్టాంపులు పంపే వారి రచనలు తిప్పి పంపడం సాధ్యంకాదు
ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపే అవకాశంకూడా లేదని గుర్తించ ప్రార్థన. సం॥



CB744-2 TL



సాఫల్యం

భూపతి

పెద్దకథ: 4 వ భాగం

(గత సంచిక తరువాయి)

తెల్లవారింది సుశీల మా యజమాని కొడుకు పుట్టినరోజు పార్టీ సంగతి గుర్తుచేసి, "నా మహా బలిపురం ప్రోగ్రాం పోయింది" అంది.

సాయంత్రం ఇద్దరం వెళ్లాము. ఆయన, ఆవిడ చాలా ఆప్యాయంగా పలకరించారు. నన్ను ఆయన తన చుట్టాలకు పరిచయం చేశారు సుశీల వచ్చేవరకు ఆవిడ వెనకాలే ఉంది. రాత్రి పదిన్నరకి ఇంటికి వచ్చాము "ఆవిడ చాలా మంచిదండి" అంది సుశీల. "అవునమ్మా" అన్నాను నేను.

* * *

సుశీలకి మంచి సంబంధంచూసి పెళ్లి చెయ్యాలి. వంట మనిషిని పిలిచి, "నేను మా వూరు వెళ్లాలి. అమ్మాయిని జాగ్రత్తగా చూసుకో" అన్నాను. "అలాగేబాబూ" అంది. సుశీల చిన్నతనంనుంచీ వంటమనిషి పని చేస్తోంది. చాలా మంచి మనిషి, నమ్మకస్తురాలు కూడా. సుశీలతో కూడా నా ప్రయాణం సంగతి చెప్పి విశాఖపట్నం వెళ్లాను సంబంధాలు చూడడంకోసం. నా విషయం తెలిసిన వాళ్లు తెలియని వాళ్ళకి చెప్పారు.

"వాళ్ళమ్మ లేచిపోయిందట! తండ్రి ఉరిపోసుకున్నాడట!! ఇతను బ్రహ్మచారిట!! ఆయన మేనమామ కూతురు సాయబుతో లేచిపోయిందట!!! అన్నమాటలు నా చెవికి సోకాయి. ఆనాడు పడ్డంత బాధ నేను ఎన్నడూ పడలేదు. వెధవలోకం. ఎందుకలా ఆరాలుతీసి మనిషిని హింసించందే వూర్కోదు? వీళ్ళకేం వస్తుంది?

సుశీలకు సంబంధాలు చూడడం నా చేతకాని పనేమో అనిపించింది. భయం వేసింది. ఆ విషయం ఆలోచించుకుంటూ బీచ్‌కి వెళ్ళి కూర్చున్నాను. ఆలోచిస్తే తేలే విషయం కాకపోవడంవల్ల తెగ లేదు. ఏడున్నరవరకు బీచ్‌లోనే ఉన్నాను. జనం పల్చబడ్డారు. మెల్లిగా లేచి, పడక ప్రారంభించాను.

ఒకచోట ఒకావిడ కూర్చుని ఉంది. ఆవిడ చాలా సేపటినుంచి నాకేసి చూడడం చూశాను. ఆవిడ పక్కగా నడిచినపుడు ఆవిడ లేచి నిలబడి, "మీరు" అంది. వెంటనే నేనూ గుర్తు పట్టాను.

జయ!!

జయ నన్ను చూసి బ్రహ్మానందపడింది. "భగవంతుడు నాలో ఉన్నాడు పాప ఏది? కులాసాగ ఉందా! ఎలా ఉంది? ఏం చేస్తోంది" అంటూ వెయ్యి ప్రశ్నలు వేసింది. అన్నిటికి సమాధానం చెప్పాను తన కథ చెప్పింది.

"అయిపోయిందండి ఇక చివరిదశ ఆయన నన్ను వదిలేశారు. రెండేళ్లయ్యింది. మళ్లీ నాక బిడ్డా పాపా లేరు ఈ రెండేళ్ళూ మీకోసం తిరగ వూరులేదు చచ్చిపోయేలోగా మిమ్మల్ని కలుసుకోవాలి పాపని చూడాలి అని నాలో ఆత్రం హెచ్చింది ఎప్పుడో మీరు విశాఖపట్టణం, అ ధాన్నగారు అని ఏదో సందర్భంలో చెప్పారు. అ గుర్తుంచుకుని ఈవూరు వచ్చాను. వాళ్ళింటి గుర్తుల యూనివర్శిటీలో తెలుసుకుని ఇంటికి వెళ్ళాను వాళ్ళు సింహాచలం వెళ్ళారట. తెల్లారి వస్తార చెప్పారు ఇంతలోకి మీరే కనుపించారు" అంది.

"అయితే సుశీలని తీసుకువెళ్ళిపోతావన్నమాట నువ్వు ఇంతకాలం దానికి తల్లిని, తండ్రిని కూడ నేనే అయ్యాను" అన్నాను జయ తల అడ్డంగ వూపి, "లేదు ఒక్కసారి చూస్తే చాలు. ఇక నాక జీవితంలో ఏ ఆశాలేదు" అంది.

"మరొక విషయం— సుశీల నా కూతురుగానే చలామణీ అవుతోంది. నేనే దానికి తండ్రిని" అన్నాను నా కళ్ళవెంట నీరు తిరిగింది. అంతమాట స్వార్థమేమో అనిపించింది జయ బాధ పడుతుందను కున్నాను. కానీ "నేను తల్లినయినట్టు దానికి కలలో కూడా తెలియనివ్వను ఒక్కసారి దానిని చూస్తే ఇక నేనీ తనువు చాలించవచ్చు" అంది కన్నీరు తుడుచుకుంటూ.

"ఛీ. అలాంటి మాటలనకు నువ్వు కూడ మాతోనే ఉండవచ్చు. నీకు ఏ అడ్డూలేదు" అన్నాను.

ఆ మర్నాడు ఇద్దరం మద్రాసు చేరాము.

జయని సుశీలకు పరిచయంచేస్తూ, "మన చుట్టాలు వీళ్ళు" అని చెప్పాను. నా మనస్సు అంతకుమించి చెప్పనివ్వలేదు జయ సుశీలని గమ్మున కౌగలించుకుంది సుశీల అనుకోని ఆ సంఘటనకు ఉక్కిరి బిక్కిరి అయిపోయింది

జయ ఇక్కడ ఉండడం మంచిదికాదని నా మనస్సు ఘోషించింది సుశీల నా కూతురు. ఇన్నాళ్లు పెంచి, ఇవాళ పరాయివాడిగా అయిపో డానికి నా మనస్సు అంగీకరించలేదు.

అపూట వంట జయే చేసింది తనని తన అదుపులో పెట్టుకుంటూ "నన్ను పిన్నీ అని పిలు వమ్మా పిన్నివరస నేను" అంది. సుశీల "అలాగే నండి" అంది. "అండి అనకూడదు" అంది జయ. సుశీలకు కావలసినవి, ఇష్టమైనవి అన్నీ వండింది.

"బాబయ్యగారూ! ఇన్నిరోజులకు మనం రుచైన వంట తింటున్నాం కదూ వంట మనిషి చేసినా కూడా ఎన్నడూ రుచిగాలేదు. అందుకనే ఆప్యాయత, అనురాగం ఉండాలంటారు" అంది సుశీల.

జయ కొంగుతో కన్నీరు వత్తుకుంది.

నాకు కంట నీరు తిరిగింది

ఆ మర్నాడు జయ తను వెళ్ళిపోతానని చెప్పింది.

"దానిచేత అమ్మా అని పిలిపించుకోవాలని నాకు కోర్కెఉంది. కానీ అది తీరదు నాకా అదృష్టం వద్దు నాలాటిది దానికి తల్లి అని లోకానికి తెలియ

సాఫల్యం

గాడదు. దానికి కూడా తెలియకూడదు తెలిసినా మిస్తుందనే నమ్మకం నాకు లేదు

కడుపులో దేవినట్టయ్యింది. ఏ పాపం చేశానో దా ఫలితం అనుభవించాను ఇపుడు తల్లీ కూతుళ్ళ ధ్య నిలబడితే— మళ్లీ యీ పాపానికి శిక్ష ఎంతో నిపించింది. శరీరం జలదరించింది.

కానీ, జయ జీవితకథ సుశీలతో చెబితే సుశీల న్నిస్తుందా ! అలాటి వ్యక్తిని తల్లిగా అంగీక ంచుతుందా ? అంగీకరించకపోడమే గాకుండా ను తన తండ్రిని కాదని తెలియడంవల్ల నామీద గాడా మనస్సు విరిగి, తన జీవితాన్ని తలుచుకుని, అఘాయిత్యానికో పాల్పడితే !!

నా శరీరం గగుర్పొడిచింది.

వీల్లేదు. సుశీలకు ఎలాటి హాని జరగడానికి ల్లేదు. జయ విషయం సుశీలకి తెలియనివ్వ గాడదని కఠినంగా నిర్ణయించుకున్నాను జయతో ర్చించాను జయ కన్నీరు తుడుచుకుని నిట్టూర్చి, 'అవును. చేసిన పాపఫలం అనుభవించక తప్పదు. ను తిరునల్వేలి వెళ్తాను వచ్చేటప్పుడు మళ్లీ క్కసారి చూస్తాను పాపని అంతే ఆ తరువాత ళ్లీ దానికి కనుపించను. ఆ ఒక్క వరం యివ్వండి" ంది.

నా మనస్సు ఆమె మాటలతో నగిలిపోయింది

"జయా ! నువ్వు పరిస్థితుల్ని అర్థంచేసుకో. స్పైవ పీ యిష్టం." అన్నాను. అపూటే జయ ళ్లిపోయింది. ఏమిటో— సమస్య తీరేసరికి మరొక మస్య తయారవుతోంది నా జీవితమే యింతేమో సుకు.

* * *

ఆ మర్నాడు ఆఫీసుకు వెళ్లగానే నాకోసం వరో కుర్రాడు వచ్చాడని ప్యూను చెప్పాడు. జాఫర్ అయిఉంటా డనుకుని "రమ్మను" అన్నాను తను వచ్చాడు వస్తూనే నమస్కారం అంటూ ెండు చేతులూ కలిపాడు జాఫర్ కాదు.

"కూర్చోండి" అన్నాను

అతను కాస్త మొహమాటపడి కూర్చున్నాడు.

ఓ క్షణం ఆగి ప్రారంభించి తను వచ్చినపని మామూలే !! బీకామ్ చదివాడట ఉద్యోగం కావా ట. తండ్రి చనిపోయాడని,తన తల్లి కష్టపడి దివించిందని, ఇక తల్లిని కష్టపెట్టడం భావ్యం కాదని ఉద్యోగం చేయాలని ప్రయత్నిస్తే ఎక్కడా దొరకలేదని—కన్నీటితో చెప్పాడు.

ఇలాంటి గాథలు వినడం అలవాటే !! నిజం చెప్తారో, లేక ఉద్యోగంకోసం చెప్తారో తెలియదు. అతనికేసి తేరిపార చూశాను. మనిషి దబ్బపండు రంగులో చక్కగా ఉన్నాడు. మిలమిలా మెరిసే కళ్లతో అమాయకంగా ఉన్నాడు.

"అప్లికేషను యివ్వండి. ప్రయత్నిస్తాను" అన్నాను.

"తీసుకువచ్చానండి" అంటూ చేతులో పెట్టాడు. ఆ రకంగా ప్రయత్నించేవాళ్లందరూ అప్లికేషను, సిఫారసు కాగితాలు కూడా పట్టుకుని తిరుగు తారు అదే వాళ్ల రివాజు.

"శలవు తీసుకుంటాను" అంటూ లేచి నిల బడ్డాడు. 'మంచిది' అనడంతోనే వెళ్లిపోయాడు. నేను టేబులుమీదున్న అతని అప్లికేషన్ చూస్తూ కూర్చున్నాను

ఇంతలో ఫోను మోగింది

సినిమాకి స్నేహితురాళ్లతో వెళ్తున్నానని రాత్రికి ఆలస్యంగా వస్తానని, వెళ్లమంటారా సినిమాకి ?" అని సుశీల గొంతును ఫోను నా చెవిలో వేసింది.

"వెళ్లమ్మా ! జాగ్రత్తసుమా" అన్నాను.

ఫోను క్లిక్‌మంది పెట్టేశాను. సుశీలని ఎంత శాసించాలనుకున్నా అది నావల్లకాదు ఆ గొంతు వినడంతోనే నాలో కోపం చప్పున చల్లారి పోతుంది

ఏమిటో మనిషికి ఒక్కొక్క బలహీనత !!

నాకు సుశీలపై కోప్పడ్డం అంటే చేతగానిపని

నా బలహీనత అది

ఏం చేస్తాం ??

నవ్వుకున్నాను— నా అసమర్థతకేమో !

* * *

సాయంత్రం ఇంటికివెళ్లి స్నానంచేసి, ఆరు బయట కుర్చీ వేసుకుని కూర్చున్నాను. మళ్లీ శరీరం విశ్రమించడంవల్ల బుర్రలో ఆలోచనలు విజృంభించాయి

మళ్లీ జయ వస్తుంది. తనని అమ్మా అని సుశీల పిలవాలని, ఆ పిలుపు వినాలని జయకి కోర్కె ఉంది. అది తప్పుకాదు ఏనాటికయినా వాళ్లిద్దర్నీ కలిపితేనే నా శ్రమకి ఫలితం ఉంటుం దేమో ననిపించింది

కానీ సుశీల నన్ను పరాయివాణ్ణిగా చూస్తే భరించగలనా !

లేను.

సుశీలకి తల్లిని, తండ్రిని నేనే!

కుర్చీలోంచి లేచాను. లేచి ఏం చేయాలో తోచక కూర్చున్నాను. వంటమనిషి వంటచేసి వెళ్లి పోయింది.

పాపం వంటావిడ పద్దెనిమిదేళ్లనుంచి పని చేస్తోంది ఇంట్లో ఒక వ్యక్తిగా అయ్యింది.

నా జీవితంలో—రంగంలోకి జొరబడి ఏ తేడా లేక, అలా నిలిచిపోయింది ఒక్క వంటావిడనేమో అనిపించింది. అవును. వంటావిడ తప్ప నాకు తెలిసిన ఎవ్వరూ అంత స్థిరంగా లేరు

గడియారం ఎనిమిది కొట్టింది. కొంచెం కునుకు పట్టినట్టయ్యింది. లేచి, అటూ యిటూ తిరిగాను.

సుశీలకి వివాహం చెయ్యాలనే సమస్య ఒకటి ఉండనే ఉంది. సంబంధాలు ఎలా చూడాలో నాకు తెలియదు. నాకు సహాయం చేసేవారెవరూ లేరు. నా అన్నవాళ్లు లేని నాకు సహాయం చేసే దెవరు ?

పోనీ సుశీల ప్రేమించి నతన్నే పెళ్లి చేసేస్తే!!

"వీల్లేదు" అంది నా మనస్సు.

వీల్లేదు అనుకున్నాను, ప్రేమ మంచిదికాదన్న నిర్ణయంతో.

నాకు కొన్ని ఆలోచనలు చస్తే తెగవు. 'ఆలో చించినకొద్దీ అసలు తేలదు అలాటపుడు ఆలోచన మానెయ్యడమే మంచిది' అని ఆలోచించి తేల్చు కునేసరికి తొమ్మిది దాటింది

రేడియో పెట్టాను దడదడ ఎవరో బాకీ తీరుస్తున్నట్టు ఇంగ్లీషులో ఏదో చెప్పేస్తున్నారు. వార్తలయ్యుంటాయి నాకు వాటితో పనిలేదు. రేడియో ఆపేశాను చొక్కా తొడుక్కుని ఇంటికి తాళం వేశాను. కాస్సేపు గుమ్మందగ్గర నిలబడి, రోడ్డు చివరికి వెళ్లి, సోడా ఒక టీ తాగి, అక్కడ నిలబడ్డాను నా పక్కనుంచి టాక్సీ ఒకటి వెళ్లి కొంచెం దూరంలో ఆగింది నాకోసం ఎవరైనా వస్తున్నారేమో, నన్ను చూసి ఆగి ఉంటారని అటు చూశాను టాక్సీలోంచి సుశీల దిగింది. ఆమె వెనుక ఒక యువకుడు దిగాడు.


నా శరీరం కోపంతో వణికింది. ప్రయత్నం మీద నిగ్రహించుకుని, అలాగే నిలబడ్డాను. అతను సుశీలతో ఏదో మాట్లాడుతూ, తరువాత టాక్సీలో ఎక్కి వెళ్లిపోయాడు. నేను సుశీల వెనక ఇంటికి బయల్దేరాను. నన్ను చూసి సుశీల "ఎక్కడికి వెళ్లారు బాబయ్యగారూ" అంది.

"అలా సోడా తాగడానికి వెళ్లానమ్మా" అన్నాను.

"ఎటు వెళ్లారు" అంది.

"అదే యిటు రోడ్డు చివరకు" అన్నాను. సుశీల గతుక్కుమంది. భోజనందగ్గర కూడా నాతో తలెత్తి మాట్లాడలేకపోయింది. సినిమా ఎలా ఉంది అని అడిగితే పొడిగా చెప్పింది. ఇదివరలా కథంతా చెప్పలేకపోయింది. భోజనం అయ్యాక పక్కమీద చేరి కళ్ళు మూసుకుని నిద్ర కుపక్ర మించింది.

ఇన్నాళ్లూ కష్టపడి పెంచాను. పెద్ద చేశాను. మంచివాడికిచ్చి పెళ్లిచేసి, నా బాధ్యత తీర్చుకుందామను



కునేలోగానే యీ అవాంతరం వచ్చిపడిరది. నా బాధ్యత సరిగా నెరవేర్చకపోతే— నా ఆశయమే దెబ్బతింటుంది.

సైగా జయ వచ్చింది ఏదైనా తేడా వస్తే వాకూతుర్ని యింత చక్కగా పెంచారన్నమాట అన్నా అనవచ్చు పరాయి బాధ్యతలు తీసుకున్నాక, సరిగా నెరవేరిస్తే సరేసరి, లేకపోతే నిందపడి తీరాలి నేను సుశీలని ఎంత ప్రేమానురాగాలతో పెంచినా, నిజం బయటికి వస్తే సుశీల నా కూతురు కాదు నాకూ, సుశీలకూ ఆ అఘాతం ఎప్పుడూ ఉంది కనీసం దూరపు చుట్టాన్ని కూడా కాదు నేను

ఒక దాది నన్నమాట

నాలో పిచ్చి ఆవేశం పుట్టింది

మొక్కగా వంగనిది మానుగా విరగక, వంగుతుందా ఏమిటి అన్నారు ఆనాడు ప్రేమలేఖ చూసి నప్పుడే అడగవలసింది నేను పనికిమాలినవాడిని అనుకున్నాను సుశీలని నిద్రలేపి, ఆ చెంపా, యీ చెంపా వాయించి "ఎవడు వాడు ? ఇంత సాహసం నీకెలా వచ్చింది ?" అని నిలదీసి అడగాలనిపించింది

కానీ, ప్రథమ కోపంలో విచక్షణ ఉండదన్నారు

నిగ్రహించుకుని, మరో పద్ధతి అవలంభించడం మంచిదని నిర్ణయించుకున్నాను. మంచంమీదనుండి లేచాను సుశీల కూడా నిద్రపోనట్లుంది. "మంచినీళ్ళు కావాలా" అంటూ లేచింది

"అవునమ్మా" అన్నాను సుశీల గొంతు వినడంతోనే చప్పున నా ఆవేశం, కోపం చల్లారిపోయింది

మంచినీళ్ళు తాగి నిద్ర కుపక్రమించాను.

*　　　*　　　*

ఆఫీసులో కూర్చున్నా నన్నమాటే గాని, నెత్తిమీద ఫ్యానులా బుర్ర కూడా తిరుగుతోంది జాఫర్ వచ్చాడు "విశాఖపట్నంలో ఉద్యోగం యిస్తే వెళతావా" అన్నాను.

"వెళ్తానండి" అన్నాడు

"అయితే రేపురా !" అన్నాను అతనికి విశాఖపట్నం బ్రాంచిలో ఉద్యోగం యివ్వాలని నిర్ణయించుకున్నాను. కారణం అతని పేరేనేమో !

ఇక రెండో అప్లికెంటు

వెంకటరమణ !!

మా యిలవేల్పు. నా ఆరాధ్యదైవం.

మధ్యాహ్నానికి అతను వచ్చాడు. అతన్ని చూడ్డంతోనే నా కళ్ళు మెరిశాయి తర్వాత కోపంతో ఎర్రబడ్డాయి రాత్రి సుశీలతో టాక్సీ దిగింది వీడే !! గమ్మున ఎగిరి కాలరు పట్టుకుని, వీపుమీద వాకి లేవు పెట్టేద్దామనుకున్నాను

అతి కష్టంమీద నిగ్రహించుకున్నాను. నాలో తేడా చూసి, అతను భయపడిపోయాడు. "కూర్చోండి" అన్నాను. అతను కూర్చున్నాడు వూపిరి బిగపట్టాడు

"ఇక్కడ ప్రయత్నిస్తే మీకు ఉద్యోగం దొరుకుతుందని ఎవరు చెప్పారు ?" అన్నాను. అతను గతుక్కుమన్నాడు

"ఏం ? మాట్లాడరేం" అన్నాను.

[illegible] చెప్ప [illegible] నా [illegible]

అతను నీళ్ళు నమిలాడు. "సరే ! రేపు ఈపాటికి రండి" అన్నాను చిన్నగా నవ్వుతూ. నా ముఖంమీద నవ్వు చూసి, అతను కూడా నవ్వు ముఖం పెట్టి "శలవు తీసుకుంటాను" అంటూ శలవు తీసుకున్నాడు. నేను ముఖానికి [illegible] కున్నాను.

ఈ వెంకటరమణునికి సుశీలే చెప్పివుంటుందని పించింది.

(సశేషం)

మహేష్

వేల్పులకైనా మార్పులు తప్పవు

బ్రహ్మ వ్రాసిన వ్రాతకు తిరుగులేదు అని ఒక తెలుగు సామెతఉంది. ఒకవ్యక్తికి యెంతశక్తి సామర్థ్యాలుఉన్నా, తనకు బ్రహ్మ యెంతవ్రాసేడో అంతకంటే యెక్కువ సాధించలేడని అర్థం ఈ సామెత యితరులకు యెలాగఉన్నా, బ్రహ్మ స్వంత విషయంలో మాత్రం అక్షరాలా సరిపోతుంది హిందూదేవతలనగానే యెవరికైనా, బ్రహ్మవిష్ణు మహేశ్వరులు జ్ఞాపకానికి వస్తారు పేరుకు ముందుగా జ్ఞాపకానికి వచ్చినా, పూజ విషయంలో మాత్రం యెవరి జ్ఞాపకానికి బ్రహ్మరాడు

బ్రహ్మ అనే పదం సాధారణంగా రెండు అర్థాల్లో వాడబడుతుంది వేదాంతంలో జగత్తుకు మూలకారణమైన శక్తి బ్రహ్మ అని వ్యవహరింపబడుతుంది ఈబ్రహ్మను పొందడమే ఆధ్యాత్మిక విద్యలక్ష్యం రెండవ అర్థంలో త్రిమూర్తులలో సృష్టికారకుడైన చతుర్ముఖునకు బ్రహ్మ అనే పేరు వాడబడుతుంది

వేదాంతపరంగా వాడబడే బ్రహ్మ పురుషుడు అనిగాని స్త్రీ అనిగాని చెప్పుటకు అవకాశం లేదు కాబట్టి దీనినే కొందరు జగత్కారణమైన బ్రహ్మ పదార్థంగా వ్యవహరిస్తారు ఇది అనిర్వచనీయము, శాశ్వతము, స్వయంభువు, అవ్యక్తము, అజము, అవ్యయము, నిర్గుణము, నిర్ద్వంద్వము, సమస్త ప్రపంచము బ్రహ్మ వల్లనే జన్మించి, బ్రహ్మమందే లీనమగుచున్నది సత్యం జ్ఞానం అనంతం బ్రహ్మ అని తైత్తిరియోపనిషత్తులో చెప్పబడింది ఇంద్రియాలు దేనిని గ్రహించలేవో, దేనివల్ల యింద్రియాలు శక్తివంతములు అవుతున్నాయో అదే బ్రహ్మ అని కేనోపనిషత్తులో చెప్పబడింది కొంచెం యించుమించుగా యిదే అర్థంలో బ్రహ్మ అనే పదం చాలా ఉపనిషత్తులో వాడబడింది.

ఇటువంటి పరబ్రహ్మ పదార్థానికి పురుష రూపమే చతుర్ముఖ బ్రహ్మ అని కొందరి అభిప్రాయం బ్రహ్మవేదాలో బృహస్పతి బ్రహ్మణస్పతి అని పిలవబడినాడు వేదాల్లో చెప్పబడిన బృహస్పతి బంగారమువంటి రంగు కలిగినవాడు, ధనుర్బాణాలను ధరించినవాడు ఇతడు దేవతలకు తండ్రి అని వర్ణించబడినాడు మొట్టమొదట వేదాల్లో స్తుతించబడిన బృహస్పతియే తరువాత త్రిమూర్తుల్లో ఒకడైన బ్రహ్మగా భావించబడినాడని కొందరి అభిప్రాయం.

పద్మపురాణం

విష్ణువు తన నాభికమలమందు జన్మించిన బ్రహ్మకు, వేదవేదాంగములను ఉపదేశించి, సృష్టి చేయవలసినదిగా ఆదేశించేడు తరువాత బ్రహ్మ సమస్త చరాచర ప్రపంచాన్ని సృష్టించేడు భృగువు పులస్త్యుడు, పులహుడు, అంగిరుడు, అత్రి క్రతువు దక్షుడు, వసిష్ఠుడు, మరీచి అనే తొమ్మండుగురు ప్రజాపతులనుకూడా బ్రహ్మసృష్టించినట్లు చెప్పబడింది. వీరే నవబ్రహ్మలని పిలవబడుతున్నారు.

మత్స్యపురాణం

పరబ్రహ్మ, బ్రహ్మ, విష్ణు మహేశ్వరులను సృష్టించి వారలను సృష్టిస్థితిలయ కార్యాల్లో నియమించేడు. బ్రహ్మభార్య సరస్వతి. బ్రహ్మ యొక్క దినప్రమాణం యిందులో వివరించబడింది

కృతయుగం	సం	17,28,000
త్రేతాయుగం	సం	12,96,000
ద్వాపరయుగం	సం	8,64,000
కలియుగం	సం	4,32,000

నాలుగుయుగాలు కలిసి అనగా 43,20,000 సంవత్సరాలు ఒక మహాయుగం ఇటువంటివి



వెయ్యి మహాయుగాలు జరిగిన యెడల బ్రహ్మకు ఒక పగలు పూర్తి అవుతుంది వెయ్యి మహాయుగాలు జరిగిన యెడల ఒకరాత్రి కాగలదు.

స్కాందపురాణం

లింగము యొక్క ఆదిని కనుక్కొనుటకు విష్ణువు, అంతాన్ని కనుక్కోవడానికి బ్రహ్మ ప్రయత్నించి వ్యర్థులు అయ్యేరుకాని బ్రహ్మ తాను లింగము యొక్క అంతమును చూచినట్లు అబద్ధమాడగా శివుడు బ్రహ్మను పూజింపబడుటకు అర్హత లేనట్లుగా శపించేడు ఇదే వృత్తాంతము వరాహపురాణంలోకూడా చెప్పబడింది

బ్రహ్మచేసిన సృష్టిక్రమం కూర్మబ్రహ్మాండాది పురాణాల్లోను, భృగువు బ్రహ్మను శపించిన కథ లింగపురాణంలోను ఈశ్వరుడు బ్రహ్మ శిరస్సును ఖండించడం వామనపురాణంలోను, అగ్ని బ్రహ్మకు జన్మించడం అగ్నిపురాణంలోను, బ్రహ్మ కార్యవీర్యుని యాచించి విష్ణు కవచాన్ని గ్రహించడం శివపురాణంలోను వర్ణించ బడ్డాయి

బ్రహ్మ రక్తమువంటి శరీరఛాయకలవాడని కొన్నిచోట్ల చెప్పబడింది బ్రహ్మ రజోగుణ ప్రధానుడు కావడంవలన రక్తవర్ణుడు అయ్యేడని కొందరి అభిప్రాయం, కాని సత్వగుణ ప్రధానుడైన విష్ణువు నీలవర్ణుడు కావడం, తమోగుణ ప్రధానుడైన శివుడు శ్వేతవర్ణుడు కావడం యీ అభిప్రాయాన్ని వ్యతిరేకిస్తాయి.

బ్రహ్మ అక్షమాలను ధరించడం, అతనికిగల సృష్టించేశక్తి భక్తి మీద ఆధారపడినదనీ, కమండలాన్ని ధరించడం, ప్రపంచం నీటినుండి సృష్టింపబడినదనీ చెప్పడానికి చిహ్నాలని కొందరి అభిప్రాయం ఇతని నాలుగుముఖాలు నాలుగు దిశలను వేదాలు జ్ఞానాన్ని సూచిస్తున్నాయని కూడా మరికొందరి అభిప్రాయం

కూర్మవరాహ అవతారాలను బ్రహ్మయే యెత్తినట్లుగా మొదట చెప్పబడింది కాని తరువాత యీ అవతారాలను విష్ణువే యెత్తినట్లుగా భావించబడింది దక్షుడు, నారదుడు, విశ్వకర్మ బ్రహ్మ యొక్క అవతారాలని కొందరి అభిప్రాయం. విశ్వకర్మను పాశ్చాత్యుల వుల్కన్‌తో పోల్చవచ్చును. ఇతడే సకలసాధన సంపత్తిని సృష్టించేడు. ఇతడు శ్వేతవర్ణుడు, త్రినేత్రుడు, ఇతడు అనేక దేవాలయాలను నిర్మించినట్లుగా కథలు ఉన్నాయి దక్ష నారదుల కథలు జగద్విదితాలు బ్రహ్మయొక్క ముఖమునుండి బ్రాహ్మణులు, భుజములనుండి క్షత్రియులు, ఊరువులనుండి వైశ్యులు, పాదములనుండి శూద్రులు జన్మించేరని పురుషసూక్తంలో చెప్పబడింది

మొట్టమొదట హిందూ అగ్రదేవతాత్రయాలలో బ్రహ్మ ఒకడుగా భావించబడినా కాలక్రమంలో యితడు ఆస్థానాన్ని కోల్పోయేడు ఇతని స్థానాన్ని శక్తి ఆక్రమించింది శైవులు వైష్ణవులు కూడా శివ విష్ణువుల కంటే బ్రహ్మ తక్కువవాడని భావించేరు. శివుడు బ్రహ్మశిరస్సును ఖండించడం, బ్రహ్మ పూజింపబడడానికి అనర్హుడని శపించడం యీ భావనకు దారితీస్తాయి. విష్ణువుయొక్క నాభికమలమునుండి బ్రహ్మ ఉద్భవించడం, విష్ణు పాదమును బ్రహ్మ అభిషేకము చేయడం కూడా విష్ణువుకంటే బ్రహ్మ తక్కువవని ఊహించడానికి దారితీస్తాయి. కుమారస్వామి కూడా బ్రహ్మను శిక్షించినట్లు ఒకచోట చెప్పబడింది.

బ్రహ్మ

వేల్పులకైనా మార్పులు

బ్రహ్మ తన కుమార్తెను మోహించడం వల్ల పూజకు అనర్హుడయ్యేడని మరికొన్ని చోట్ల చెప్పబడింది బ్రహ్మ మతస్థులను శైవులు నాశనం చేసేరని మరికొందరి అభిప్రాయం. మిగిలిన మతస్థులందరితోపాటు బ్రహ్మమతస్థులను కూడా శంకరాచార్యులు ఓడించేరని చెప్పే వృత్తాంతాలు యీ అభిప్రాయాన్ని బలపరుస్తాయి కాని చారిత్రక సాక్ష్యం యేదీ యీ అభిప్రాయాన్ని బలపరచదు.


శివవిష్ణువుల చరిత్రలవలె బ్రహ్మచరిత్ర జనులను ఆకర్షించలేక పోయినది బ్రహ్మకు ప్రత్యేకమైన భక్తులు లేక పోవడానికి యిదే ప్రధాన కారణమని మరికొందరి అభిప్రాయం షట్చక్రాలు ఒకదానికి అధిపతిగా చేసి బ్రహ్మ యోగశాస్త్రం గౌరవించింది.

దేవతలకు మానవులకు తండ్రి తండ్రి అనే అర్థంలో పితామహుడని బ్రహ్మ పిలవబడుచున్నాడు ఈ సందర్భంలో యితనిని గ్రీకు, లాటిన్ దేవత అయిన శాటన్‌తో పోల్చవచ్చును జూపిటర్‌తో కూడా పోలికలు ఉన్నాయని మరికొందరి అభిప్రాయం. సృష్టికర్త అయిన బ్రహ్మను ఈజిప్షియన్ దేవతఅయిన హోరస్‌తో పోల్చవచ్చును. గ్రుడ్డునుండి బ్రహ్మ ఉద్భవించేడని కొన్నిచోట్ల చెప్పబడింది ఇక్కడ బ్రహ్మను ఈజిప్షియన్ సూర్యదేవత అయిన "రా"తో పోల్చవచ్చును. జరతుష్ట్రమతంలో కుజగ్రహం క్షత్ర అనే పేరుతో బ్రహ్మగా భావించబడుతుంది.

పూజింపబడడంలో బ్రహ్మ వెనకబడినా, వేదాంతంలో మాత్రం ద్వితీయస్థానాన్ని ఆక్రమించేడు. వేదాంతులకు బ్రహ్మను మించిన గమ్యంలేదు. ★



బ్యాటరీ చరిత్ర



వైజ్ఞానిక గాథాశతి

—20—

డాక్టర్

క్రీ. శ 1786 క్రితము లుయిజీ గాల్వనీ రాపిడివల్ల విద్యుదుత్పాదనచేసే యంత్ర సమీపములో ఉండి ఒక కప్ప కాలి కండరపు నరమును (లోహపు) కత్తితో తాకినట్లయితే ఆకండరము గభీమని కుంచించుకుంటుందని కనుక్కున్నాడు. విద్యుత్ చెణుకు (మెరుపు) రెండు విద్యుద్వాహకముల నడుమ దాటినప్పుడు కూడా చేరువన ఉన్న కోసి పెట్టిన కప్ప కండరములు కుంచించు కుంటాయని కూడా అంతకుముందు తెలుసును అంటే "విద్యుదావేశము (Electric Charge) వాటి చేరువన గాని ఉన్నట్లైతే కప్ప కండరపు నరములు దానిని కుంచింపజేస్తాయి" అని అనుకున్నారు పరిశోధకులు. గాల్వనీ చేసిన పనిలో విద్యుదుత్పాదక యంత్రము మీది విద్యుతావేశము అతని శరీరము ద్వారా కత్తికీ, తద్వారా కప్ప నరానికీ అందినదన్న మాట.

ఒకనాడు నుస్తీగా పడుక్కున్న భార్యకు తిండి తయారు చేస్తూ, గాల్వనీ— తన చుట్టూ ఏయంత్రముగాని లేని పరిస్థితులలో ఒక (కప్ప) కండకు రెండువైపులా ఉండే నరములను లోహపు తీగల పట్టుకారుతో తాకడము తటస్థించింది. వెంటనే విద్యుదావేశము తగిలినట్టుగా ఆ కండరము గభీమని కుంచించుకుని జలదరించింది "విద్యుదావేశమేదీ చేరువనలేదే, మరి ఎక్కడనుంచి ఆ నరము కొసలకు విద్యుత్తు అందినదీ?" అన్న ప్రశ్న పుట్టింది గాల్వనీ మనస్సులో. తర్వాత ప్రయోగములో, "కప్ప వెన్నుపాములో గుచ్చి పెట్టిన సూది కొసనీ, కప్పకాలు కండరము కొసనీ గుర్రపు లాడము ఆకారములో వంచిన తీగ రెండు కొసలతోనూ తాకితే చాలు, ఆ కండరము జలజల లాడుతుంది" అని తేటబడింది అసూదీ, ఈతీగే, వేర్వేరు లోహములైతే చాలును ఒకటీ, కండరము తడిగా ఉండవలెను రెండూ, దీనికి నియమాలు గేల్వనీ అనుకున్నాడుగదా, "తడికండరము కొనలయందున్న వేర్వేరు లోహపు తీగెలూ ఆ తడి కండరమూ చేరి, విద్యుత్తును ఉత్పాదనము చేసే చిన్నసాధనము" అని. అంతరవకూ విద్యుత్తును, గాజువంటి దుర్వాహక (Non—Conducting) పదార్థాలను పట్టు ఫ్లానలూ వంటి రుమాళ్లతో లేక దిమ్మలతో— రుద్ది ఉత్పాదన చేసేవారు. ఆ విద్యుత్తయినా ఎంతోసేపు నిలిచి వుండేది కాదు. గేల్వనీ, తన ప్రయోగము వల్ల జంతు సంబంధమైన విద్యుత్తును కనుక్కున్నా ననుకున్నాడు.

"వేర్వేరు లోహాల తీగెలు తడికండరపు కొనని తాకుతూ వుంటే, వాటి నడుమన విద్యుత్తు ప్రవర్తిస్తుంది" అన్న గేల్వనీ ప్రభావము (Galvani Effect) ను పరీక్షిస్తూ వోల్టా అన్న వైజ్ఞానికుడు "అక్కడ అవసరమైనది తడి మాత్రమేకాని జంతు కండరము కాదు" అని కనుక్కొని ప్రకటించాడు. గేల్వనీ అది జంతు సంబంధమైన విద్యుత్తు అని అనుకున్నాడు, ఉరుకోగలడా? వాదాలూ ప్రతివాదాలూ చెలరేగేయి. తొపాకి వోల్టా అన్నదే ఋజువైంది.

ఒక కర్రచెక్క పైన బిగించిన రాగిరేకు మీద వెండి నాణముపెట్టి, దానిపైన సముద్రపు (ఉప్పు) నీట తడిసిన ఫ్లానల్ ముక్కనూ, దాని పైన రాగినాణెమునూ పెట్టేడు వోల్టా. తరవాత,దానిపైన వెండినాణెమూ తడి ఫ్లానలు ముక్కా, రాగినాణెమూ, మళ్లీ వెండి బిళ్లా, తడి ముక్కా, రాగి బిళ్లా, మళ్లీ మరొకటీ, ఇంకొకటీ ఇలాగ ఒక ఇరవై సెట్లు పెట్టేడు. ఇప్పుడు అడుగున ఉన్న రాగిరేకుకి ఒక తీగా, పైన పెట్టిన రాగి నాణెమునకు వేరే తీగా అతికించినట్లైతే, చాలా సెట్లు కూర్చిన విద్యుద్ఘటము (Battary) ఏర్పడుతుంది. వోల్టా దీనిని మొట్టమొదట నిర్మించాడు కనుక ఇది వోల్టా ఘటమాల.


ఈనాడు వోల్టా ఘటము ఉప్పునీటితో కాక, నీరు బాగా కలిపిన గంధక ద్రావకము పోసిన గాజు పాత్రలో రాగి పలకా తుత్తునాగపు (Zinc) పలకా— ఒకదాన్ని ఒకటి తగలకుండా అమర్చి నిర్మిస్తున్నాము రాగీ— ఉప్పునీరూ— వెండీ బదులు, రాగీ— గంధక ద్రావకమూ— తుత్తునాగమూ ఏర్పరుస్తున్నాము ఇది ప్రాథమిక ఘటము . దీనిని మార్చి, డేనియల్ ఘటమనీ లెక్లాంచి ఘటమనీ, రకరకాల ఘటములు నిర్మించారు వైజ్ఞానికులు ఈ బేటరి అన్నది రూపు తేడానికి నూరు సంవత్సరాలు పట్టింది!

నెపోలియను ఫ్రెంచి వైజ్ఞానిక సంఘమువారికి రెండు నూర్ల (వేలా?) సెట్లు పేర్చి ఘటమాల బహూకరించాడట

ఘట నిర్మాణముతో స్థిర విద్యుత్తు వెనుకపోయి ప్రవాహ విద్యుత్తు తెలియ వచ్చిం లైడన్ సీసా మూలబడి విద్యుద్ఘటము వాడకలోకి వచ్చింది.

తెల్లగులాబీ

విశాఖి



లాల్‌బాగ్‌లోని ప్రకృతి సౌందర్యాన్ని తిలకిస్తున్న జానకి శీతాకాలపు చలిగాలి శరీరానికి చల్లగా సోకగానే భుజాలమీదున్న కాశ్మీరీ కుట్టు పని చేసిన శాలువని నిండుగా కప్పుకుంది గ్లాస్‌హవుస్‌నీ, వికసితపుష్పాలనీ, అరవిచ్చుతున్న గులాబీలనీ, ఈదర గాలిలో గర్వంతో రీవితో నిలుచుని తలయెత్తుకున్న జినియాలనీ చూస్తూ పులకాంకితయ్యి నిలుచుంది. ఆ ప్రకృతి సౌందర్యం, ఆ ప్రశాంతం, ఆ ఏకాంతం ఆమెకెంతో సుఖాన్నిచ్చాయి తెల్లగులాబీల ముందర నిలుచుని తదేకంగా చూడసాగింది తెల్లగులాబీ ఆమెకి అత్యంత ప్రియమైన పుష్పం

"జానకీ మీకీ తెల్లగులాబీలంటే ఎందుకింత మక్కువ?" చెవిలో స్పష్టంగా వినిపించిందా ప్రశ్న. కానీ ఆ ప్రశ్నవేసినది ఇప్పుడుకాదు అడిగిన వ్యక్తి దేశంలోనే లేరు పదిహేడు సంవత్సరాల క్రితం జానకి యవ్వనంతో మిసమిసలాడుతూ తుళ్ళుతూ తిరుగుతూండే దినాలవి తండ్రిని ఒప్పించి ఫిజిక్సు రిసెర్చిలో చేరింది ఎమ్మెస్సీ చాలన్న తండ్రితో వాదించి డాక్టరేటుకి చేరింది క్రిస్టలోగ్రఫీలో డాక్టరేటుకోసరం రిసెర్చి చేస్తున్న రోజుల్లో రిసెర్చి అసిస్టెంటు డాక్టరు చంద్రశేఖరం మాటలవి. ఇన్నేళ్ళయినా అవి యింకా చెవుల్లో మారుమ్రోగుతూనే వున్నాయి

"అమ్మా!" అన్న పిలుపువిని ఆలోచనా ప్రపంచం నుంచి మేల్కొంది ఎవరో పసిపాప. ముద్దులు మూటగడుతూ వుంది. తల్లితో బాటు పడవవేసిక

వెనుకబడి తల్లిని అందుకోవాలన్న తాపత్రయంతో 'అమ్మా!' అని పిల్చింది తన జీవితమూ అంతేకదా! తల్లినవాలని చంద్రశేఖరంతో జీవితపు బాటని మలుచుకోవాలని తాపత్రయ పడింది. కానీ సంసారపు నౌకని అందుకోలేకపోయింది చంద్రశేఖరాన్ని నావికుడుగా తన జీవితపు నౌకని నడుపుకోవాలను కున్న జానకి ఇంకెవర్నీ ఎంచుకోలేకపోయింది. వేళమించి పోయింది ఇప్పుడు తన జుత్తు నెరవనారంభించింది పూర్వపు అందం ఇప్పుడుందో లేదో?

మెల్లగా నడిచి వెళ్ళి టాక్సీని పిలిచింది మల్లేశ్వరానికి వెళ్ళమని చెప్పింది లెక్చరర్స్ క్వార్టర్సుకి వెళ్ళేసరికి కమల ఎదురుచూస్తూండింది కమలా జానకీ క్లాసుమేట్సు ఎమ్మెస్సీతో ఆపేసి అకాలంలోనే ఇన్‌స్టిట్యూట్‌లో ఉద్యోగంలో చేరిపోయింది జానకి నెలరోజుల సెలవు తీసుకుని వచ్చినందున ఒకవారం లీవుపెట్టి ఆరోజే డ్యూటీలోకి వెళ్ళింది

"ఏం కమలా! ఎక్కడికైనా వెళ్తున్నావా?" అని అడిగింది.

"ఊఁ! నువ్వురావాలి ఇవాళ ఇన్‌స్టిట్యూట్‌లో ఫారిన్ రిటర్న్‌డ్ డాక్టరు ఒకరు క్రిస్టలోగ్రఫీ గూర్చి లెక్చరిస్తారు. త్వరగా తెములు నేను లాబ్ నుంచి వచ్చేసరికి నువ్వులేవు పనిమనిషి బయటికి వెళ్ళావంది" అంది కమల.

"కమలా! నేను ఇప్పుడు సెలవుమీద వచ్చాను మళ్ళీ నాకు క్రిస్టలోగ్రఫీ, కాల్క్యులేటింగ్ మెషిన్ అ అన్నీ జ్ఞాపకం చెయ్యకు" అంది విసుగుతో జానకి

"అదికాదే జానీ! డాక్టరు చంద్రశేఖరంట మా యూనివర్సిటీలో పనిచేసే అమెరికా వెళ్ళారుట మంచి మేధావిటగా మంచి వక్త కూడాననీ ప్రొఫెసరు చెప్పారు. అందుకే రమ్మన్నాను" అంది మెల్లగా కమల.

"ఛీ, డర్టీ ఇండియా. ఇక్కడ రిసెర్చ్‌కి సౌకర్యాలేంలేవు. నేను అమెరికాలోనే ఉండిపోతాను" అని వెళ్ళిన చంద్రశేఖరం తిరిగి ఈదేశానికి వచ్చేడా!!

"వస్తావా?" అని మళ్ళీ అడిగిన కమలతో "ఊఁ" అని చెప్పి లోపలికి వెళ్ళింది. గదిలోకి వెళ్ళి తనబట్టల పెట్టె తెరిచింది అందులోంచి అట్ట అడుగున ఉన్న లేతగులాబీ రంగు చీరని తీసింది. ఆచీరని కట్టుకున్నప్పుడు చంద్రశేఖరం తనని చూసి మెచ్చుకున్నాడు తనకి ఆచీర చాలా నచ్చింది అని పొగడాడు అందుకే చంద్రశేఖరం వెళ్ళాక ఆచీరని కట్టలేదు ఇప్పటికీదాన్ని జాగ్రత్తగా అట్టే పెట్టుకుంది ఏవేవో జ్ఞాపకాలు. చీర కట్టుకుని అద్దం ముందర నిలుచుంది ఇప్పటికీ ఆచీర తనకో వింత అందాన్నిస్తోంది అది నిజమా? లేక భ్రమా? ముఖం అట్టే మారలేదు కాని తల మీద తెల్ల వెంట్రుకలు కన్పించి తన వయస్సుని జ్ఞాపకం చేస్తున్నాయి ఈచీరలో చంద్రశేఖరం తనని చూస్తే అతనికి కూడా పాత విషయాలు జ్ఞాపకానికి వస్తాయా? నవ్వుకుంది జానకి. వృద్ధాప్యం సమీపిస్తూంటే తనకీ వెర్రి ఆలోచనలెందుకో? ఆచంద్రశేఖరంపై ఇంకా ఈమమతెందుకో?

అద్దంలో కన్పించిన కమల రూపేం కంటబడగానే వెను తిరిగింది.

"జానీ! నువ్వు చాలా అందంగా ఉన్నావు సుమీ."

"చాలా బాగుందిలే. ఈ ముసలిదాని అందం నువ్వే వర్ణించాలి."

"కాదు జానీ. నువ్వేం ముసలిదానివి కావు. ఈ గులాబీ రంగుచీర నీ కెంతో బాగుంది"

మళ్ళీ అవే మాటలు.

"మిస్ జానకీ మీరు తప్పుగా అనుకోకుంటే చెప్తాను ఈ గులాబీరంగు చీర మీకెంతో బాగుంది" అని శేఖరం తన ఎడమచేతిలోని సిగరెట్టుని కాలేజీ గేటు దగ్గరే పడేసి లోనికి అడుగుపెట్టాడు కూడా నడుస్తున్న జానకి హృదయం గడగడ కొట్టుకుంది. ఇలాంటి చిన్న విషయాల్నే తాను సీరియస్‌గా తీసుకుందా? చంద్రశేఖరానికేం ఉద్దేశాలు లేకపోయినా తానే యవ్వనపు కలలో పారవడిందా! పొరపడిందో లేదో కానీ హృదయాన్ని మాత్రం పారవేసుకుంది. పొడుగ్గా, ఎర్రగా, చలాకీగా ఉండే చంద్రశేఖరం అంటే మమత ఏర్పరచుకుంది వద్దను కుంటూనే దగ్గరగా వెళ్ల జూచింది కానీ, చంద్రశేఖరం దగ్గరగా వచ్చినట్లే వచ్చి దూరమయ్యాడు

"ఏవిటే జానీ దీర్ఘాలోచనలో పడ్డావు. రా! వెళ్దాం అన్న కమల మాటలతో ఈ లోకంలోకి వచ్చింది జానకి. తోటలో అడుగు పెడుతూనే కళ్లు అప్రయత్నంగానే తెల్లగులాబీకేసి చూసింది ముద్దు మురిపెంతో మనోహరంగా మందహాసాలొలకబోస్తున్నాయి ఆ వికసిత సుమబాలలు దగ్గరగా వెళ్లివిరిసీ విరియని తెల్ల గులాబీని తీసి తల ముడిలో ఒక ప్రక్కగా పెట్టుకుంది.

ఇద్దరూ మెల్లగా లెక్చరు హాలులోకి వెళ్లారు ఇన్‌స్టిట్యూట్‌లోని ఫిజిక్సువాళ్లే గాక కెమిస్ట్రీ బయొ కెమిస్ట్రీ వాళ్లూ ఇంకా చాలామంది వచ్చినట్లున్నారు. జనం చాలామందే ఉన్నారు. కమలతో బాటు స్టాఫ్‌కని ప్రత్యేకించిన కుర్చీలకేసి నడిచింది. కూర్చున్నాక తలెత్తి చూసింది ప్లాట్‌ఫారంమీద కమలా వాళ్ల ప్రొఫెసరూ చంద్రశేఖరం మాట్లాడుకుంటున్నారు డార్క్ బ్లూ సూటు, బ్లాక్ షూస్, రెడ్ సాక్స్, రెడ్ టై. టేబిలుమీద చేయి ఆన్చి బుగ్గ మీద అరచేతిని మోపి ప్రొఫెసరుతో మాట్లాడుతున్నాడు. విదేశాలకి వెళ్లాక కాస్త చిక్కినట్లున్నాడు. రెండు చెంపల దగ్గరా జుట్టు నెరిసింది. కానీ, ఇంకేం మారలేదు. అదే నవ్వు అదే రూపు.

ప్రొఫెసరు పరిచయవాక్యాలయ్యాక చంద్రశేఖరం మాట్లాడసాగాడు. గంభీరంగా కంచు గొంతుతో లెక్చరిస్తున్నాడు సెమినార్లలోనూ, లెక్చర్లలోనూ ఎలా లెక్చరిచ్చేవాడో అలాగే అదే కంచు కంఠంలో స్పష్టంగా మాట్లాడుతున్నాడు ప్రేమ అన్నది మాయని వస్తువులాగుంది ఈ ఆకర్షణ ఇంకా తరగలేదు. చంద్రశేఖరాన్ని చూస్తూంటే తన వయస్సునీ మర్చి మళ్లీ యవ్వన ప్రాయంలో లాగే జానకి అనుభూతికి లోనయింది ఇప్పుడు అతన్ని చూస్తే యవ్వనపు తొలి రోజుల్లో కల్గిన అనుభూతే కల్గుతోంది అదే ఆకర్షణ. ఏవిటో ఎందుకో అర్థంలేని మమత. శేఖరం తనని ఎప్పుడో మర్చేపోయి ఉంటాడు. స్వతంత్రంగా బ్రతుకుతున్న తను మళ్లీ ఈ వయస్సులో ఇంకొకరి కనుగుణంగా సర్దుకోలేరదు కదా!

చంద్రశేఖరంతో కల్సి పనిచేస్తూంటే ఈ ఆకర్షణం మర్చి, తాను స్త్రీనన్న విషయం మర్చి నిమగ్నురాలవాలని విశ్వ ప్రయత్నంచేసే వోడిపోయేది ఆ మాటలతీరు ఆ నడక అన్నీ తనని ముగ్ధురాల్ని చేసేవి చంద్రశేఖరం చనువుగా ఉన్నట్లే ఉండి ఆఖర్న ఎంతలా హృదయాన్ని గాయపర్చి వెళ్లిపోయాడు! చంద్రశేఖరం విదేశాలకి స్కాలర్‌షిప్పుకోసం ప్రయత్నం చేస్తున్నాడని వినగానే తనకి బాధనిపించింది కానీ, వెళ్లేలోగా తనతో హృదయం విప్పి మాట్లాడతాడనీ, పెళ్లి చేసుకుని ఇద్దరూ కల్సి విదేశాలకు వెళ్లవచ్చనీ కలలు గంది కానీ అన్నీ పేకమేడలే అయ్యాయి. తన హృదయం ఒక కటికవానికి అర్పించింది

ఈరోజు ఆడది మాట్లాడకూడని విధంగా మాట్లాడినరోజు తన కింకా జ్ఞాపకం సెమినార్ అయ్యాక తానూ, శేఖరం మాట్లాడుకుంటూండి పోయారు చీకటి పడింది ఇద్దరూ లేబొరేటరీకి తాళంపెట్టి సార్జంటుకి తాళాలిచ్చి బస్సుస్టాండుకి వచ్చారు ఎంతకీ బస్సు రాలేదు వెన్నెల దినాలు. వెన్నెల వెలుగులో చంద్రశేఖరం ఇంకా ఆకర్షణీయంగా కన్పించాడు అప్పుడే అడిగింది జానకి శేఖరం ఫ్యూచర్ ప్రోగ్రాం వెళ్లేముందర వాళ్ల వాళ్లు పెళ్లిచేసుకోమని నిర్బంధించడంలేదా అని అడిగింది విదేశాలకి పిల్లాడు వెళ్తున్నాడనగానే ముందరే తల్లిదండ్రులు పెళ్లిచేసి (జాగ్రత్తపడా?) పంపడం రివాజు కదా! దానికి శేఖరం ఇచ్చిన జవాబు తన నెంత గాయపర్చింది

"పెళ్లా! నే నసలు పెళ్లే చేసుకోను. వివాహం విద్యానాశనంకి మూలం. నేను చాలాచాలా చదవాలనీ, ఎంతో రిసెర్చి చేయాలనీ కలలు గంటున్నాను. దానికి వివాహానికి కుదరదు సంసారం జంజాటం' అన్నాడు.

జానకి తెల్లబోయింది కానీ తమాయించుకు "సినీ చదువుకుని మీతోబాటు రిసెర్చి చేయగల్గే వారినే వివాహమాడితే?" అని ప్రశ్నించిం అల్పాకతో.

తేలికగా నవ్వేసాడు చంద్రశేఖరం.

"ఏం క్యూరీ దంపతుల్లాగా చంద్రశేఖర దంపతులనుకుంటున్నారా? ఎంత చదువుకున్నా ఆడది ఆడదే! అందులోనూ సరదాగా కాలక్షేప కోసరం ఏదో రిసెర్చి అని నామమాత్రంగా చేస్తు వారిని భార్యలుగా స్వీకరిస్తే కొంపలంటుకోవూ భార్యగా అవగానే అంతవరకూ క్రిస్టలు అన్న సగలూ, నాట్యాలూ, పిల్లలూ అంటుంది కా పోగా నిజం చెపుతున్నాను మీరు ఇంటలిజెంటు ఆ శ్రద్ధగా పనిచేస్తున్నారనీ నా అభిప్రాయం కా మీరుకూడా సన్యాసివిధంగా కదల్చలేదు నేను మిమ్మ వివాహం చేసుకోవడం శుద్ధ మూఢత్వం సా ప్లీజ్ వేరేవిధంగా అనుకోకండి నే నింతలా స్పష్టంగా చెప్పినందుకు కోపగించుకోకండి ఆ ద్దాలు నా కెప్పుడూ అలవాటులేదు. ఏదో తో కున్నది చెప్పెయ్యడమే నాకు అలవాటు" అ శేఖరంకి గట్టిగా "ఇప్పుడు మిమ్మల్నెవరూ వివాహ


[illegible] ఇప్పటికీ [illegible] [illegible] జానకికి నోటమాట రాలేదు. తన ఆశలన్నీ అడియాశలయ్యాయి. ఇంతలాగా కుండ బ్రద్దలు కొట్టినట్లు చెప్పకపోతే ఏనాటికైనా తన కోరిక నెరవేరుతుందేమోనన్న చిన్న ఆశ ఉండేది. ఎలాగో నిర్చుకుని "అయితే మీరు మళ్ళీ ఎప్పుడు ఇండియాకి వస్తారు ?" అంది మాట మార్చడానికి.

"ఛీ, డర్టీ ఇండియా. ఇక్కడ రిసెర్చికి

తెల్లగులాబీ

సౌకర్యాలేం లేవు. నేను అమెరికాలోనే ఉండిపోవాలనే వెళ్ళుతున్నాను" అన్నాడు తనకు తాన్నే. మగవారి దగ్గర కెప్పుడూ ఆడది వెళ్ళకూడదా అని బుద్ధిచెప్పుకుంది జానకి. బస్సు వచ్చి ఎక్కి ఎవరెవరి స్టాపింగుల్లో వారు దిగిపోయారు.

ఆతర్వాత శేఖరం ఫేర్వెల్ పార్టీలో విధ్వస్తంగా కూర్చుండిపోయింది. శేఖరం వెళ్ళేరోజున అందరితోబాటు విమానాశ్రయానికి వెళ్ళకూడదనుకుంటూనే తాను వెళ్ళింది. శేఖరం వెళ్ళిపోతూంటే ఆ విమానం గాలిలోకి లేస్తూంటే కూడా తన హృదయాన్ని చంపేసింది అప్పటినుంచి ఈనాటి వరకూ జీవచ్ఛవంలాగానే ఉండింది. తన తండ్రికంతా తెలుసు. అందుకే వివాహం చేసుకోమని అడగలేదు. తానూ వివాహం సంగతి మర్చిపోయి



తొపెర్చిచేస్తూనే ఉండింది. ప్రస్తుతం రీడరుగా ఉంది. జానకి దగ్గిర ఇప్పుడు అయిదుగురు స్టూడెంట్సు. వాళ్ళందరికీ జానకంటె గౌరవం. వాళ్ళ డిగ్రీలకోసరం వాళ్ళ భవిష్యత్తుకోసరం ఆమెనే నమ్ముకున్నారు.

చటుక్కున చీకటిగా అయ్యేసరికి ఆలోచనా ప్రవంతికి అడ్డుపడింది. చంద్రశేఖరం ఏవో స్లైడులు చూపిస్తున్నాడు. ఇంకో ఆలోచన రానీయక లెక్చరు శ్రద్ధగా విని చివరన ప్రశ్నలు వేయవచ్చని చెప్పి అందర్నీ కలయ జూసిన శేఖరం చూపులు తనమీదనే నిలిచినట్లనిపించింది, జానకికి. మళ్ళీ తనని తానే తిట్టుకుంది. ఆకాలంలో ఇలాగే శేఖరాన్ని అపార్థం చేసుకుంది. అతని చూపులు తనమీదనే ఉన్నాయనుకుంది. కానీ జానకిగా కాక కేవలం ఒక స్టూడెంటుగానే చూసేవాడేమో.

హాలంతా చప్పట్లతో నిండిపోయింది మెల్లగా లేచి కమలతో బాటు తాను బయటకి వచ్చింది కారిడార్‌లో నడుస్తూంటే విన్పించింది అదే కంఠం. అదే పిలుపు.

"డాక్టర్ జానకీ" వెనక్కి తిరిగింది.

"డాక్టర్ జానకీ. ఒక్కనిముషం ఆగండి" అంటూ వచ్చిన చంద్రశేఖరంకి కమలని పరిచయం చేసింది. ముగ్గురూ కమల యింటికి వెళ్ళారు. ముగ్గురూ క్వార్టర్సు చేరగానే తోటలో తెల్లగులాబీల దగ్గర కుర్చీలు వేసి టీ చెయ్యడానికి లోపలికి వెళ్ళింది కమల.

మౌనాన్ని చీలుస్తూ అన్నాడు శేఖరం.

"జానకీ. మీ తలలో తెల్లగులాబీ, మీ గులాబీ రంగు చీరా నాకు మొదటే కన్పించాయి. కానీ మిమ్మల్ని చూడ్డానికి ధైర్యం లేకపోయింది. లెక్చరు పూర్తయ్యాక చూశాను మీరు పదిహేడు సంవత్సరాల్రకితం ఎలాగుండేవారో అలాగే వున్నారు. మీకీ తెల్లగులాబీలంటె ఎందుకింత మక్కువ జానకీ" అన్నాడు. అవే మాటలు. పదిహేడు సంవత్సరాల తర్వాత మళ్ళీ వింటోంది. ఆశ్చర్యం, పూర్వం వాటికున్న ప్రభావమే ఈనాడూ ఉన్నాయి.


"ఇప్పు డర్థమవుతోంది జానకీ నేనెంత విలువైన వాటిని పారవేసుకున్నానో. ఆ యవ్వనంలో విచక్షణాజ్ఞానంలేక ఏవో నిర్ణయాలు చేసుకున్నాను. కానీ . . నేను ఎంత పొరబడ్డానో ఇప్పుడు గానీ అర్థమవలేదు. అక్కడికి వెళ్ళిన క్రొత్తలో పని బాగా ఉండేది. కానీ రోజులు గడవను గడవను ఈ కృషి ఎవరికోసరం ఇదంతా ఎందుకు చేయడం అన్పించింది. అపార్ట్‌మెంటులో అన్ని సౌకర్యాలూ ఉన్నాయి కానీ వాడేవారులేరే! ఏదో పోగొట్టుకున్నట్లు పరితపించేవాడిని. సహధర్మచారిణి లేని లోటు కొట్టొచ్చినట్లుండేది. మన దేశానికి వచ్చేద్దామని నిర్ణయించుకున్నాను బొంబాయిలో దిగగానే నాకు మన డిపార్టుమెంటు శంకర్ కన్పడ్డాడు. మీకు గుర్తుందికదూ! 'ఎప్పుడూ క్రిస్టల్సే అని వీడవకపోతే ఈ ప్రపంచంలో ఉండే వింతలు అనుభవించకూడదు!' అనేవాడు వాడిప్పుడు ట్రాంబేలో అటామిక్ ఎనర్జీ కమీషన్‌లో పని చేస్తున్నాడు. వాడే మీ సంగతి చెప్పాడు. మిస్ జానకి రీడరుగా మన యూనివర్శిటీలోనే ఉన్నారని మిస్ జానకి అని వినగానే ప్రాణం వచ్చింది"

అని చెప్పుకుపోతున్న చంద్రశేఖరం మాటలు వినగానే జానకి హృదయం పరవసించింది. గుండె వేగంగా కొట్టుకోసాగింది. అయితే తాను పొరబడలేదన్నమాట. కానీ అంతలోనే శేఖరం "నేను మిమ్మల్ని వివాహం చేసుకోవడం శుద్ధ మూర్ఖత్వం" అన్నమాటలు జ్ఞాపకానికి వచ్చాయి.

"ఈ గులాబీ రంగుచీర మీకెంతో బాగుంది జానకీ. అన్నాను మీకు గుర్తుందా. నేను వెళ్ళిన చోటల్లా ఈ గులాబీరంగు చీరతో నాలుబడలో ఒక ప్రక్కగా తురిమిన తెల్ల గులాబీతో నన్ను వెంటాడారు జానకీ. ఎక్కడున్నా మనశ్శాంతి ఉండేదికాదు. ఆఖరికి తెగించి తిరిగి వచ్చేద్దామనుకున్నాను. కానీ మీరు వివాహితులై ఉంటే నేను తిరిగిరావడం అంత పిచ్చిపని ఉండదు అనుకుని అలా అలా నా పని పూర్తి చేసుకుని దేశాలన్నీ చూసే వచ్చాను. కానీ మీరింకా ఈ గులాబీరంగు చీరని జాగ్రత్తగా ఉంచుకోవడం తెల్ల గులాబీ పెట్టుకోవడం చూడగానే వెర్రి ధైర్యం వచ్చి మీకు చెప్తున్నాను. నాకు అబద్ధంచెప్పే అలవాటులేదు. మీరుతప్ప నాకంటి కింకెవరూ నచ్చలేదు. ఇంగ్లీషులో అన్నట్లు బెటర్ లేట్ దాన్ నెవర్. జానకీ ఎప్పుడూ ఏదీ ఆలస్యంకాదు. ఇంతవరకూ చేసిన ఆలస్యం చాలు. ఇంకా ఆలస్యం కూడదు అని ఇప్పుడే మిమ్మల్ని అడుగుతున్నాను. మీ కభ్యంతరం లేకపోతే మిమ్మల్ని వివాహం చేసుకోవాలనిఉంది. ఏదో తల్చుకున్నది మొహమాట పడకుండా చెప్పడమే నా కలవాటు" అని ముగించిన శేఖరాన్నిచూసి జాలిపడింది జానకి. ఇవేమాటలు పదిహేడు సంవత్సరాల్రకితం అని ఉంటే!! తనని కూడా విదేశానికి తీసికెళ్ళి ఉంటే!! జంటగా విహరించిఉందురు కదా! అనుకున్నవన్నీ జరిగేటట్లుంటే విధిని మనుష్యులు గుర్తించుకుంటారా?

"మాట్లాడకూడదా జానకీ?" అని శేఖరం అడిగిన తర్వాత జానకి మెల్లగా తొణకకుండా స్పష్టంగా చెప్పింది.






BSA బియస్ఎ సైకిల్ తొక్కుతూ వెళ్లండి

ప్రఖ్యాతమైన బియస్ఎ-అతి తేలికైనది-బలిష్ఠమైనది-అతి వేగంతో కూడినది-తిరిగి వచ్చింది. జగద్విదితమైన సాంస్కృతిక సౌందర్యము బలిష్ఠముకూడిన బైక్ ఉత్సాహ పూరితులైన యువకులు సునాయాసంగా సైకిల్ తొక్కే ఆనందాన్ని తిరిగి కలిగించడానికి ఇది మళ్లీ నిర్మింపబడింది. ప్రపంచంలో ఈ దేశమందు మేలిరకపు సైకిళ్లను చేసేవారిచే ఇది కీర్తి కల్గిన అధిక ప్రమాణాలకు అనుగుణ్యంగా ఇప్పుడు తయారు చేయబడింది.

టి ఐ సైకిల్స్ ఆఫ్ ఇండియా, అంబత్తూరు, మద్రాసు-53
ప్రొప్రైటర్లు ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాసు

బైక్‌నుగురించి ఆలోచిస్తున్నారా?
బియస్ఎని జ్ఞాపకం ఉంచుకోండి



బియస్ఎ మీ ఇంటికి భూషణము

JWT/TIC/BSA/2949

తెల్ల గులాబీ

"చంద్రశేఖరంగారూ! మీరు ఈ మాటలనే ఫారిన్ వెళ్లేముందు అని ఉంటే ఈ జానికెంతో సంతోషించేది. కానీ ఇప్పటి జానకికి ఇవి అంత రుచించవు. ప్రస్తుతం నేను సలభయ్యోపడిని ప్రొక్కబోతున్నాను. ముసలితనం దగ్గర పడుతూంటే నా కిప్పుడు వివాహం ఏమిటి చెప్పండి మీరు మగవారు మీకు యాభై వయస్సు అయినా వరే పెళ్ళికొడుకులే అందులోనూ మీలాంటి క్వాలిఫికేషన్సు ఉన్నవారయితే కోకొల్లలు పిల్ల నివ్వడానికి వస్తారు.

"ఇక నా సంగతా! యవ్వనం అన్నది ఒక వన్‌వే ట్రాఫిక్కులాంటిది ఒకే దిక్కులో పయనించ గలమేగానీ తిరిగి వెళ్ళాలనుకున్నా వెళ్ళనేరం. నా యవ్వనం గడిచిపోయింది. నేనూ మీ కర్పించిన హృదయాన్ని వేరెవ్వరికీ ఇవ్వనేరక వివాహం మాట తలపెట్టలేదు నిజమే! తెల్ల గులాబీ చూడ్డానికి అందంగా ఉంటుంది. ముదిరితే రేకలు విడి క్రింద పడతాయి. అందువల్లే ఇప్పుడు నేను కెరీర్‌నే ఒక ధ్యేయంగా పెట్టుకున్నాను. నన్ను నమ్ముకున్న నా స్టూడెంట్సున్నారు వారి డిగ్రీలే వారి భవిష్యత్తుకి మొదటిమెట్టు ఆనాడు మీ రే ఉద్దేశాలతో వివాహం వద్దనుకున్నారో అవే నా స్టూడెంట్సుకీ ఉంటాయి. కష్టపడి పని చేస్తున్న నా స్టూడెంట్సుకి అన్యాయం చెయ్యనేరను ప్రస్తుతం మన ఫిజిక్సు డిపార్టుమెంటులో అందరూ థియొరిటికల్ వారే ఉన్నారు నేను ఇప్పుడు రాజీనామా చేసినా క్రొత్తవారికోసం అడ్వర్టయిజు చేసి వారు చేరేలోగా ఆలస్యం అవుతుంది. ఆగస్టులో థీసిస్ ఇవ్వాల్సినవారు కష్టపడతారు. వివాహం ఇంక నా జీవితంలో లేదు. ఇప్పుడు వేళ మించిపోయింది ఆలస్యం అమృతం విషం" అంది

చంద్రశేఖరం దెబ్బతిన్నట్లు చూసాడు.

"పెళ్లి చేసుకున్నంతమాత్రాన రాజీనామా ఎందు కివ్వాలి?" అన్నాడు.

"మీకూ ఆ వూరే అయితేగానీ ఇద్దరం పని చేయనేరం. మీకు తగ్గ పోస్టు మన వూర్లోలేదు. మీరో వూరులో నేనో వూరులో ఉద్యోగాలు చేయ్యడానికి మనం వివాహం చేసుకోవడం ఎందుకు? పెళ్ళికానంతవరకే మగవారు ఆడవాళ్ళు చదవాలి, సెర్వీసు చేయాలి అని ప్రగల్భాలు పల్కుతారు పెళ్ళయ్యాక మగవారా మగవారే భర్త అవగానే భార్య అతనికి అడుగు లొత్తాలని తలుస్తారు అందుకే ఆడవారికీ కెరీర్‌కీ వివాహానికీ కుదరదు సంసారం వో జంజాటం" అంది జానకి

తన మాటల్ని తనకే వప్పగించిన జానకికేసి చూసాడు శేఖరం

"మీ నిర్ణయం మారదా!" అన్నాడు.

"నాకు అబద్ధాలుచెప్పే అలవాటులేదు. కమలి టీ తీసుకొస్తుందేమో చూసివస్తాను" అని లేచి వెనుతిరిగి తన కన్నీళ్ళు శేఖరం చూడకుండా ఒత్తుకుంది ఆమె తలలోని తెల్ల గులాబీ శేఖరాన్ని చూసి పరిహాసం చేసింది గట్టిగా వీచిన గాలికి తెల్ల గులాబీలలో కొన్ని రేకల్ని విదల్చాయి. ★



'తోడూ_నీడా'లో ఒకదృశ్యం

తోడూ–నీడా

ఎన్నో రోజులకు ఒక మంచి చిత్రం!

చక్కనికథ, ఆహ్లాదకరమయిన సంగీతం, ప్రతిభావంతులయిన నటీనటుల సమ్మేళనం, నాలుగు మంచిపాటలు, నిర్మలమైన దర్శకత్వం మొదలయిన లక్షణాలను మూర్తీభవింప జేసికొంటూ, విజయభట్ మూవీస్‌వారి 'తోడూ—నీడా' చిత్రం ఆంధ్రదేశం అంతటా విడుదలయింది. ఈ చిత్రాన్ని ఇటీవలనే ఏ. వి. ఎం. స్టూడియోలో పత్రికా ప్రతినిధులకు ప్రత్యేకంగా చూపారు.

ధర్మారావు పేరు చెపితే, ఆ వూరిలో చేయెత్తి నమస్కరిస్తారు. పేరును సార్ధకం చేసికొంటూ రకరకాల సేవాసంస్థలను రూపొందించిన ధర్మారావు కూతురు రాధ, కొడుకు రాజాలను చూచుకొంటూ, ఆ వూరికంతా పెద్ద ఆసామిగా పేరు ప్రఖ్యాతులతో జీవిస్తూవుంటాడు.

యుక్తవయసు వచ్చిన రాధ, ఆ ఇంటిలో పెత్తనం చేస్తూ వుంటుంది. వినయమూ, విధేయత ఆమెకు పెట్టని ఆభరణాలు. పై చదువుల కోసం బస్తీ వెళ్లిన రాజా— అక్కడే ఒక రాణికి చిక్కిపోతాడు. రాణి తండ్రి నాగరాజు ఎలాగయినా వీరిద్దరి పెళ్లి చేసి ధర్మారావుగారి ఆస్తిని చేజిక్కించుకోవాలని తాపత్రయ పడుతూవుంటాడు. ఇది తెలిసికొన్న ధర్మారావు, మొదట్లో యిందుకు అంగీకరించకపోయినా, చివరకు గత్యంతరంలేక, రాణిని తన కోడలుగా చేసి కొంటాడు. అదే వూళ్లో వుండే బుద్ధిమంతుడు, వ్యవసాయంలో ఆరితేరిన వినయమూర్తి అయిన 'గోపి'కి తన కూతురు రాధను కూడా ఇచ్చి వివాహం జరిపిస్తాడు.

రాజా, రాణిలకు కొంతకాలానికి ఆడపిల్ల పుడుతుంది, అదే ఇంట్లోవున్న 'రాధ'తో పసిపాపకు బాగా మచ్చిక అవుతుంది. 'రాధ'ను అమ్మా అనీ,'గోపి'ని నాన్నా పిలిచేటంతగా ఆపాప ఆ ఇంటికి మచ్చిక అవుతుంది. ఇది నాగరాజుకు గిట్టదు. ఈ సమస్య మీదనే వచ్చిన చిన్న కీచులాట ఫలితంగా రాజా, రాణి, తమ పిల్లతో ఇల్లువిడిచి వెళ్లి పోవలసి వస్తుంది.

పాపకూడా వెళ్లి పోయేసరికి ఆ ఇంట్లో రాధ, రాధతో పాటు గోపీ కూడా దిగులు పడతారు. బిడ్డకోసం ప్రతిమాలుతూ రాణి ఇంటికి వెళుతున్న రాధను పోట్లెద్దు పొడవటం, తత్ఫలితంగా ఆమె మరణించటం జరుగుతుంది.

ధర్మారావు విచారానికి అంతులేదు. గోపీ జీవితంలో వెలుగు ఆరిపోతుంది. ఆ ఇంట్లో చీకటి మాత్రమే మిగులుతుంది. ఇక పసిపాప ఏడుపుకు అంతేలేదు.

గోపీ అంటే ధర్మారావుకు ఎనలేని అభిమానం. కూతురు చనిపోయినా, అల్లుని మీద మక్కువ మాత్రం చచ్చిపోదు. అతని జీవితంలో మళ్లీ ఆనందాన్ని చిగురింప చేయాలనే భావంతో రెండో పెళ్లి చేసికోమని చెపుతాడు. అందుకు గోపీ ఏమాత్రమూ సుముఖుడుకాలేదు.

తనను చేరదీసిన ధర్మారావుగారి ఆనందానికి తాను అడ్డువస్తున్నానన్న బాధ, పసిపిల్లను పెంచే దిక్కు కొరవయిందనే దిగులు, గోపిని మళ్లా పెళ్లిచేసికోమని ప్రోత్సహిస్తాయి.

ధర్మారావుకు చిన్ననాటి స్నేహితుడు, అప్తుడు అయిన కలెక్టరు కుమార్తె లక్ష్మికీ, గోపీకి వివాహం జరుగుతుంది. రాధ స్థానాన్ని ఆక్రమించుకోవాలని లక్ష్మి ఆశ. గోపీ అందుకు అవకాశం ఇవ్వడు. పాపకూడా లక్ష్మిని తన తల్లిగా స్వీకరించలేక పోతుంది. మళ్లీ పెళ్లి చేసినా పరిస్థితులు చక్కబడలేదనే బాధ ధర్మారావుకు మిగులుతుంది.

గోపి మీద కత్తి కట్టిన నాగరాజు అఘాయిత్యాన్ని అరికట్టాలనే భావంతో ముందుకు ఉరికిన లక్ష్మి కత్తి పోటుకు గురిఅవుతుంది.

ఆస్పత్రిలో లక్ష్మి ఒకమారు హృదయం విప్పి తన బాధనంతా చెప్పుకొంటుంది. భర్త అనురాగాన్ని పాప అభిమానాన్ని సంపాదించలేని తన జీవితానికి అర్ధమేమిటని కూడా ప్రశ్నిస్తుంది.

ఎన్నడూ 'అమ్మా' అనని పాప ఒక మారు 'అమ్మా' అనటంతో కథ సుఖాంతమవుతుంది.

తమిళంలో విజయవంతంగా నడిచిన 'కర్పగం' చిత్రానికి ఇది అనుకరణ.

ఏకోణం నుంచి చూచినా యీ చిత్రానికి ఒక ప్రత్యేకతవుంది. కారణం కథ ఉదాత్తమైనది. రసవత్తరమైన యీ కుటుంబగాథ కొన్ని దృశ్యాలతో హృదయాన్ని స్పందించేలావుంది. చిత్రం ఎక్కడా విసుగనిపించదు. పైగా, చిత్రాన్ని చూచినంత సేపూ చాలా కాలం తరువాత నిండైన కథ కలిగిన ఒక మంచి చిత్రాన్నే చూచామనే భావం స్ఫురిస్తుంటుంది.

దర్శకత్వం నిర్మలంగా వుంది. నీతైన చిత్రాలను నిర్మించగలడనే ఖ్యాతిగల ఆదుర్తి సుబ్బారావుగారు దీనికి దర్శకులు. సంభాషణలు బాగున్నాయి.

కె. వి. మహాదేవన్ సంగీతానికి ఆలంబనమయినవి ఆచార్య ఆత్రేయ గారి పాటలు. శ్రీమతి భానుమతి పాడిన ఇంగ్లీషుపాట యీచిత్రంలో ఒక గొప్ప ఆకర్షణ. శ్రీమతి సుశీల పాడిన రెండు పాటలు, భానుమతిగారు పాడిన రెండుపాటలూ ఎంతో హాయని పిస్తున్నాయి.

ధర్మారావుగా యస్. వి. రంగారావు, గోపిగా యన్. టి. రామారావు, లక్ష్మిగా భానుమతి రాధగా జమున, చక్కని నటనను ప్రదర్శించారు. రామకృష్ణ, గీతాంజలిల జంట బావుంది. నాగభూషణం ప్రత్యేకత అతని కెన్నడూ వుంటుంది. రమణారెడ్డిగారి హాస్యం బావుంది.

మొత్తం మీద, 'తోడూ—నీడా' మంచి చిత్రం. మంచి కథను తీసికొంటూ, అందుకు తగిన పాత్రధారులను ఎన్నిక చేసికొని, సాంఘిక సమస్యల మూసలో చిత్రాన్ని నిర్మిస్తే తప్పకుండా విజయవంతం అవుతుందనే నగ్న సత్యానికి నిదర్శనం 'తోడు—నీడా'.

—వాశిరాజు ప్రకాశం ★



'తోడూ_నీడా'లో జమున

ప్రేమా పురుషులూ నేనూ

సంక్రాంతి, నా పదిహేనవ పుట్టినరోజు అంతకు ముందే అయిపోయింది. కొందరు ఫిలిం మనుషులు గాలియంతా క్లబ్బుకి వచ్చారు. వారిలో 'ఫాక్స్' కంపెనీ ఉపాధ్యక్షుడు విన్‌ఫీల్డ్ షీహాన్ కూడావచ్చాడు. అనుకోకుండా వచ్చి పరిచయం చేసుకున్నాడు.

ఫొటోలలో బాగా పడినా భాష బాగా రాకపోతే ఎలాగ అన్నట్లు మాటాడాడు. నేను అమెరికన్‌ని, అని చెప్పగానే ఆశ్చర్యపోయాడు. నన్నూ నాన్న గారినీ తనతోబాటే వచ్చి భోజనానికి కూర్చో మన్నాడు.

డాంతెస్ ఇన్‌ఫెర్నో' అనే సినిమాలో నాట్యం కోసే పార్టి ఇస్తానన్నాడు షీహాన్. మానాన్న వెంటనే ఒప్పుకున్నాడు.

కంగారులో తడబడి పోయేదాన్ని!

నాకు 'స్క్రీన్ టెస్టు' ఇచ్చిన ఫొటోగ్రాఫర్ పేరు రూడీమేట్. తర్వాత గిల్డా' అనే సినిమా ఇతను కెమెరా మాన్‌గా పనిచేశాడు. అలా ఒకసారి నడవమన్నాడు, ఎడం కుడివైపులు తిరగమన్నాడు, బల్లమీద 'యాష్‌ట్రే' ఒకటి తియ్యమన్నాడు, కూర్చో మన్నాడు.

ఫిలిం పరీక్ష ఇంతేకాని ఉద్యోగం మాత్రం వెంటనే వచ్చింది. జీతం వారానికి 75 డాలర్లు అయితే మా నాన్న ఒప్పుకోలేదు. చివరికి, కొంత బేరంతో దాన్ని 200 డాలర్లకి హెచ్చించారు.



సలోమ్ చిత్రంలో స్టువర్ట్ గ్రేంజర్‌తో

అది నా యవ్వనంలోని తొలి మలుపు. ఆరాత్రి మా ఇంట్లో పెద్దపార్టీ జరిగింది. మా తాత నేను పెద్ద తారనయి పోతానన్నాడు. అందరూ నా భవిష్యత్తు బాగా ఉండాలని ఆశీర్వదించారు. మొదటసారిగా నన్ను మద్యం— షాంపేన్ వైన్ మాత్రమే అనుకోండి!—తాగనిచ్చారు.

ఆ సినిమాలో స్పెన్సర్ ట్రేసీ వేశాడు. ఒక పాటలో నాట్యకత్తె పాత్ర నాకు ఇచ్చారు. అంటే, నేనూ ఆ సినిమాలో కనిపించాననే తృప్తి తప్ప ప్రముఖపాత్ర నాకు దొరకలేదన్న మాట!

సంభాషణ లేనే లేదు. ఇదీ ఒకందుకు మంచిదే లేమో! ఎవరయినా నాపేరు అడిగినా సరే, అప్పుడు

నా పదహారవ ఏట 'నేనూ ఒక నటినే' అను కున్నాను. మా అమ్మ నా మేనేజర్. మా నాన్న నా ఏజంటు! నాకు సొంత కారు ఉండేది. ఒక షెవ్రోలెట్ కారు.

కాని నన్ను మగపిల్లలతో ఒంటరిగా తిరగనిచ్చే వారుకారు. ఇంటికి 11 30ముందు రావాలి.

త్వరలోనే నాకు ఒక 'వెస్టర్న్' చిత్రంలో పూర్తి 'రోల్' లభించింది. 'అండర్ ది పంపాస్ మూన్'లో (ఆ బొమ్మ పేరు) నాకొక క్లోసప్ కూడా ఇచ్చారు!

నాకప్పుడు చలనచిత్రసాంప్రదాయాలు బాగా తెలీవు. 9 గంటలకి కాల్' ఉంది రమ్మంటేను స్టూడియోకి సరిగ్గా 9గంటలకి వచ్చాను. కాని 'మేకప్' సంగతి మర్చిపోయాను. ఫలితం, రెండు గంటల ఆలస్యం. "మిస్ కాన్సినో లేదా?" అని అందరూ నా కోసం వెతకాలిం వచ్చింది చివరికి.

ఆ సంవత్సరమే నేను ఒక బేన్ విదర్స్ సినిమాలో (స్ట్రీట్ సింగర్‌గా) ఒక క్లైయిర్ ట్రెవర్ చిత్రంలో (రష్యన్ డాన్సర్‌గా), చార్లీచాన్ ఇన్ ఈజిప్ట్'లో (ఈజిప్షియన్ నటిగా) వేశాను. తర్వాత మిస్టర్ షీహాన్ నాకు పెద్ద పాత్రలు ఇవ్వాలని నిశ్చయించు కున్నాడు. రమోనా' అనే టెక్నికలర్ చిత్రంలో నాకు కథానాయిక పాత్ర వచ్చింది.

ఇది నా అదృష్టమనే చెప్పాలి. నా జీవితంలో పెద్దమార్పు వచ్చింది. అభ్యాసం, రిహార్సల్సు, కాస్ట్యూమ్ టెస్టులు, మేకప్ పరిశోధనలు, ఇవన్నీ చేసి నన్ను నూరి వేశారనే చెప్పాలి! కాని నా ఉత్సాహంతో ఇవన్నీ ఉల్లాసంగానే అనిపించాయి నాకు.

ఇలా ఉండగా ఒకరోజు షూటింగ్ ప్రారంభం అయ్యేరోజు మర్నాడు స్టూడియోకి వెళ్లనక్కర లేదని నాకు టెలిఫోను వచ్చింది.

కొన్ని గంటల తర్వాత షీహాన్ కూడా టెలిఫోను చేసి అదే సంగతి విచారణ చేశాడు. ఆయన ఆ కంపెనీలో మంచి మానివేశాడుట.

ఆయన స్థానంలో వచ్చిన డేరయిల్ ఎఫ్ జానక్‌కి నేను నచ్చలేదుట. నా పాత్రలో లోరెటా యంగ్‌ని వెయ్య దలుచుకున్నాడుట.

నాకు ఏడుపు కట్టలు తెంచుకుని వచ్చింది. ఈ మనుషులందరికీ పాఠం నేర్పాలనుకున్నాను. ప్రతిజ్ఞ చేశాను. బాగా కీర్తిగడించి బుద్ధి చెప్పాలని నిశ్చయించు కున్నాను.

నిజానికి అంతదాకా నాను చలన చిత్ర నాయిక అవాలనే కోరిక అంత బలంగా కలగలేదనే చెప్పాలి. ఈ దెబ్బతో నాకు రోషం వచ్చింది. నా నిశ్చయం మరింత దృఢం అయింది.

ఈ పరిశ్రమలో నావంటి అమ్మాయిలు ఎందరు! వీరంతా ఇలాగే కష్టపడు తున్నారు కదా, అనిపించింది.

అందరూ అందగత్తెలే, అందరికీ ఒకేరకం దుస్తులు అలవాటు, అందరూ ఒకే పరిభాష అల వాటయిన వారే!

అందుకనే ఈ అచ్చుపోతలో మంచి తప్పించు కుని 1) సరయిన అభ్యాసం, 2) మంచి వస్త్రధారణ కావాలని అనుకున్నాను.

రీటా హేవర్త్ ఆత్మకథలో రెండవభాగం

అయితే ఈ రెండిటికీ సరిపోయేటంత ఆదాయంలేదే! ఎలా? ముందు అభ్యాసం, తర్వాత ప్రదర్శనం అవసరం అని నిశ్చయించుకున్నాను

ఒక్కొక్కటిగా అనుశీలన మొదలు పెట్టాను 1) నా గొంతుక మరీ కీచుగా ఉంది 2) నా మాటల తీరు బాగా లేదు 3) నా 'నటన' కొంచెం ఎబ్బెట్టుగా ఉంది, అని కనుక్కున్నాను

వెంటనే 'ట్యూషన్లు' పెట్టుకున్నాను మాట తీరు మార్చటానికి వారానికి 10 డాలర్లు చొప్పున (నటన బాగు చెయ్యటానికి అంతకన్నా ఎక్కువ జీతం ఇచ్చి) మొదలు పెట్టాను ఇలా నా వారం ఖర్చు 90డా అయి గారుకుంది కాని నా ఆదాయం 100కి మించిలేదు!

కొన్ని వారాల తర్వాత నా పాఠాలు ఫలించి ఉంటాయను కున్నాను. మళ్లీ ఉద్యోగాల వేట మొదలు పెట్టాను. చివరికి 'యూనివర్సల్' కంపెనీలో కొన్ని 'వాంప్' పాత్రలు సంపాదించాను. జీతం సినిమాకి 100 డాలర్లు. రోజురోజుకి నా మీద నాకేమంచి నమ్మకంకుదిరింది.

ఒకనాడు, కొలంబియా పిక్చర్స్‌వారు వారి ఏ' రకం చిత్రాలకి ఒకరకం నటి కోసం వెతుకుతున్నారని విన్నాను ఆ నటిగా నేను కుదిరాను వారం జీతం 200డాలర్లు అంటే కొత్త వస్త్రాలు కొనుక్కోగలనన్న మాట!

ఆ స్టూడియో వాళ్ల నాకు 'మంచి' పబ్లిసిటీ ఇవ్వాలని నిర్ధారణ చేసుకున్నారు ఒక పేరు మోసిన మగవాడితో నన్ను ఒక షికారుకి పంపించాలనుకున్నారు

కాని మానాన్న ఒప్పుకోలేదు మగవాడితో ఏ మగవాడయినా సరే, షికారు వీల్లేదన్నాడు

నాకు ఆయన ధోరణి స కాదని పించింది "కాని ఇంత పెంచి పెద్ద చేసిన మనిషిని ఎదిరించటం ఏమి పని" అలవంచాను

ఇలా ఉండగా మాకు ఎడ్వార్డ్ జడ్సన్ అనే అతని పరిచయం లభించింది అతనికి మానాన్న వయసు అంతకుముందే ఒక ధనవంతురాలయిన భార్యకి విడాకులు ఇచ్చాడు మానాన్న, కావలిస్తే జడ్సన్‌తో బయటికి వెళ్ల వచ్చునని అనుమతి ఇచ్చాడు


ఎడ్వర్డ్ చాలా మంచివాడు, నాతో చాలా సౌమ్యంగా మాట్లాడి మంచి సలహా ఇస్తూ ఉండేవాడు చివరికి మేమిద్దరం పెళ్లి చేసుకున్నాము!

నా తలిదండ్రులకి పెళ్లి నచ్చలేదు నాకు తెలిసిన వాళ్ల ఇతరులు కూడా కనుబొమలు ఎగరవేశారు

కాని నాకు ఎడ్వర్డ్ (ఎడ్)చాలా గొప్ప పురుషుడుగా కనిపించాడు.

నా వయసు 17, అతని వయసు 44 ఇప్పుడు ఆలోచించి చూస్తే ఎందుకు పెళ్లి చేసుకున్నానో నాకే అర్థంకాదు చిన్నప్పటి నుంచీ నాకు వేషాలు వేసే వాళ్లతోనే పరిచయం కాని ఎడ్ ఈ బృందంలోని వాడే కాదు మా ఇద్దరి మధ్య ఏ విధమయిన 'సమానత్వమూ' లేదు ఎడ్‌కి చిన్న పెట్టుబడి మీద పెట్రోల్ కంపెనీలో ఆదాయం ఏదో ఉండేది కాని మే మిద్దరం నా ఆర్జన మీదనే జీవించే వాళ్లం

బ్రెంట్‌వుడ్‌లో ఒకచిన్న బంగళాకి మారాము ఇది హాలీవుడ్ పరిసరాల్లో ఉండేది అంతదాకా వివాహంలో ప్రేమించే భాగస్వామి లభిస్తాడనుకుంటే



'హేపీ లివ్స్'లో

నాకు వ్యాపారంలో భాగస్వామి దొరికాడు నా వైవాహికజీవితం మానసికంగా ఎలా సాగినా నావృత్తిలో మాత్రం పైకి వచ్చాను

'పెరల్‌హార్బర్' బాంబులు పడేముందు 'లైఫ్' పత్రికవారు నాబొమ్మలు కొన్ని వేశారు

అవన్నీ మా ఇంట్లో తీసినవే నల్లలేసు కొనుకుని మంచం మీద పడుకున్నట్టు తీశారు ఒకదానిలో

ఈబొమ్మ ప్రపంచంలో అమెరికన్ సోల్జర్ల 'ఫేవరిట్' అయి ఉరుకుంది!

దానివల్లనే నాకు 'లవ్‌గాడెస్' (ప్రేమదేవత?) అనే బిరుదు వచ్చింది

ప్రజలకి నేనొక కామ చిహ్నన్ని నాభర్తకి ఒక మంచి పెట్టుబడిని! నా వివాహం ఇంక ఎలా నిలుస్తుంది?

అందులో నాభర్త ఎన్నెప్పుడూ వ్యాపార దృష్టితో చూసే వాడుకాని ఆప్యాయంతో చూడలేదు మేమిద్దరం కలిసి ఒకసారి కూడా నవ్వలేదేమో!

1942, సెప్టెంబర్‌లో విడాకులు కోసం కేసు దాఖలు చేశాను హెడ్డాహాపర్ దానిని, "హాలీవుడ్‌లో కెల్లా తీవ్రమయిన విడాకులు యుద్ధం" అని వర్ణించింది

కాలిఫోర్నియాలో స్థిరాస్తి చట్టాల ప్రకారం భార్యాభర్తలలో ఎవరి సంపాదన ఎక్కువగా ఉంటే వారికి విడాకులు లాభంగా ఉంటుంది ఎడ్ ఈ చట్టాన్ని ఆధారంగా తీసుకుని మంచి లాయర్ల సహాయంతో మా ఆస్తిలో ఎక్కువ భాగం దక్కించుకున్నాడు నాకు ఇంట్లో సామాను కొంతా, కారూ మిగిలాయి

అయితేనేమి? ఇప్పుడు స్వేచ్ఛ లభించింది. ఇకపైన పెళ్లిచేసుకుంటే భర్త నన్నొక శిశువు లాగ చూస్తే సహించ కూడదనుకున్నాను

నేనూ వ్యక్తిత్వంగల స్త్రీనే నా జీవితంనాది దానిని అనుభవించే హక్కు నాకూ ఉంది

(సశేషం)

చిత్రలహరి

జ్వాలాద్వీప రహస్యం

మధు పిక్చర్స్‌వారి "జ్వాలాదీప రహస్యం" చిత్రం నిర్మాణం పూర్తయి విడుదలకు ముస్తాబులు సవరింపుకొంటున్నది కృష్ణకుమారి, కాంతారావు, రాజనాల, కె వి ఎస్ శర్మ, బాలకృష్ణ, వెల్లూరి కాంతారావు, సూర్యకళ, మీనాకుమారి, కుమారి సరస్వతి నటించారు రచన జి కృష్ణమూర్తి బి వి గీతాలు సి నారాయణరెడ్డి, జి కె మూర్తి, సంగీతం కోదండపాణి, నృత్యాలు చిన్నీ—సంపత్ ఎడిటింగ్ గోవిందస్వామి, కెమెరా వెంకటరత్నం, దర్శకత్వం విఠలాచార్య, నిర్మాత పి మల్లికార్జునరావు

స్త్రీ

అరుణాచల స్టూడియోస్ వారి "స్త్రీ" సాంఘిక చిత్రం ఇంతవరకు పదకొండు రీళ్ళు పూర్తి అయింది ఎన్ టి రామారావు, దేవిక, పద్మనాభం, రమణారెడ్డి, రమణమూర్తి, గీతాంజలి



'ప్రేమించి చూడు'లో కాంచన

హేమలత నిర్మల సీతారాం మున్నగువారు నటిస్తున్నారు సంభాషణలు పిని శెట్టి, గీతాలు శ్రీ శ్రీ, కొసరాజు, దాశరధి, సంగీతం టి చలపతి రావు కెమెరా జె సత్యన్నారాయణ నిర్మాత దర్శకుడు ఏ కె వేలన్, అసోసియేట్స్ గౌతమ్ వెంకట్రామన్ రికార్డింగ్ అయిన అయిదు పాటల్లోను రెండు—ఒకటి రామారావుగారిమీద మరొకటి దేవికపైన చిత్రీకరణ జరిపారు షూటింగు జరుగుతున్నది

ఆకాశరామన్న

"చంద్రా !" అన్నది కళావతి ఆశ్చర్యంగా చూస్తూ

"ఎవరూ, కళా వదినా !" అన్నది అంత ఆశ్చర్యంగాను చంద్రావతి

"చంద్రా, ఎన్నాళ్ళకు చూశానమ్మా ! కులాసాగా ఉన్నావా ? మీ అన్నగారు క్షేమంగా ఉన్నారా? అడిగింది

"ఆ విషయం అడక్కు' నువ్వూ మామయ్యా వెళ్ళి పోయిన దగ్గరనుండి అన్నయ్య పూర్తిగా పాడైపోయాడు '

చంద్రావతి మొహంలో వేదన ప్రస్ఫుటంగా కనిపిస్తున్నది

"ఆఁ !" అన్నది కళావతి కృంగిపోతూ

"అవునుగాని, వదినా ! నువ్విక్కడి కెలా వచ్చావ్ ? నిన్నుకూడా నాలాగే యిక్కడికి తీసుకొచ్చాడా, ఆకాశరామన్న?"

"కాదమ్మా ! నేను నాన్నా అంతా యిక్కడే ఉంటున్నాం నిన్ను తీసికొచ్చినట్టు ఆకాశరామన్న చెబితే "

" అంటే ఆ ఆకాశరామన్న నీకు బాగా తెలుసా ?" అడిగింది కుతూహలంగా చంద్రావతి

"అతను మా రామదండుకు నాయకుడమ్మా !"

"కళా ! అయితే యిన్నాళ్ళూ రాజ్యంలో జరుగుతున్న అరాచకాలకు, కారకులు మీరేనన్నమాట !

"కాదమ్మా !' అన్నది కళ—ఆమె అపోహ పడుతున్నదని

'నా కంతా అర్థమయింది ! రాజ్యంమీద ఆశతో ఇలా అజ్ఞాతంగా ఉంటూ విప్లవం సాగిస్తున్నారు దేశద్రోహులై దోపిడీలు చేస్తూ ప్రజల్ని పీడిస్తున్నారు అందరి మాటకేం— నువ్వు మా అన్నను అమితంగా ప్రేమించావే ! ఆ అనురాగమంతా ఏమయింది ?" ఆవేశంగా అడిగింది చంద్రావతి

ఈ అభాండం విని అవమాన భారంతో కళావతి హృదయం కృంగిపోయింది ' చంద్రా !" అన్నది బాధగా.

"అయితే చెప్పు ! ఆకాశరామన్న ఎవరు ?" "

ఓ క్షణంపాటు ఆమె కళ్ళలోకి చూసి "క్షమించు, ఆ విషయం మాత్రం చెప్పను చెప్పలేను" అన్నది కళావతి

"ఎందుకు చెబుతావ్, చెబితే నీ ప్రియుం ప్రాణాలు పోతాయని భయం !"

కళావతి కోపంతో భగ్గుమన్నది "చంద్రా, ఏమన్నావ్ ?"

"అవును ' వాడికీ నీకూ ఏదో సంబంధముంది, లేకపోతే అని చంద్రావతి అంటుండగా— ఆవేశంతో ఆమె చెంపను చెళ్ళుమని పించింది కళ

"చంద్రా ఎంత దారుణమైన మాటన్నావ్, చెబుతాను ! ఆకాశరామన్న ఎవరో చెబుతాను విను

ఆయన " చెప్పబోయేంతలో వారు వాదులాడుకుంటున్న ఆ ఆకాశరామన్న రానే వచ్చాడు. వస్తూ కళావతిని చూసి "చెల్లీ !" అన్నాడు ఆప్యాయంగా

కళావతి తన తొందరపాటుకు సిగ్గుపడ్డది "అన్నా ! ఆవేశంతో తొందరపడ్డాను, క్షమించన్నా !"

చంద్రావతికేసి చూస్తూ "రాకుమారీ ! అమంగునికీ, నీకూ ఎటువంటి సంబంధ ముందో నాకూ, కళావతికీ అటువంటి పవిత్రమైన బాంధవ్యమే ఉంది " వివరించాడు ఆకాశరామన్న

చంద్రావతి అనుమానాలు పటాపంచలయినవి "వదినా ! నన్ను క్షమించు అనవసరంగా నిన్ను అపార్థం చేసుకుని, నీ మనస్సు నొప్పించాను నన్ను క్షమించు !" అన్నది నిర్మలచిత్తంతో

కళావతి కళ్ళు ఆనందంతో వెలిగినవి "ఫరవా లేదమ్మా ! నిజం తెలుసుకున్నావ్, అంతే చాలు !" అన్నది తృప్తిగా


ఆకాశరామన్న మందహాసంచేసి "ఆమె తెలుసుకోవలసింది చాలా ఉంది ! తీసుకెళ్ళి అన్నీ చూపించమ్మా !" అన్నాడు

"రా, వదినా !" అన్నది ముందుకు అడుగు వేస్తూ కళావతి

—ఈ సన్నివేశం గౌరీ ప్రొడక్షన్స్‌వారి 'ఆకాశరామన్న' చిత్రంలోనిది చంద్రావతిగా రాజశ్రీ, కళావతిగా ఎల్. విజయలక్ష్మి, ఆకాశరామన్నగా



'శ్రీకాకుళ ఆంధ్రమహావిష్ణుకథ" ప్రారంభించి నాటి ఫొటో ఇందులో శ్రీ యార్లగడ్డ వెంకన్న చౌదరి, యన్ టి ఆర్, బి. యన్ రెడ్డి, దర్శకులు ఏ కె శే, కవి. పింగళి, నిర్మాత దగ్గుబాటి లక్ష్మీనారాయణచౌదరిలను చూడవచ్చు



MONARCH **Talc is created exclusively for you**

It keeps you cool, clean, fresh all day, acts as a deodorant too! Prepare for a hectic day with a generous sprinkling of MONARCH Talc. Its discreet, rugged fragrance will make you feel more masculine than ever! ■ Use MONARCH Talc regularly after bath, shower or swim.

J.K. Helene Curtis

Sole distributors in India: **SPENCER & CO. LTD.** □ 70 Diamond Harbour Road, Kidderpore, Calcutta 23 □ Spencers Building, Forjett Street, Bombay 26 □ 153 Mount Road, Madras 2 □ 19A Alipore Road, Delhi 6



'హారిశ్చంద్ర'లో ఒక దృశ్యం.

చిత్రలహరి

కాంతారావు నటించారు. మిగతా ముఖ్య భూమిక లలో ప్రభాకరరెడ్డి, రామకృష్ణ, రాజ్ బాబు, రాజనాల, మీనాకుమారి, గీతాంజలి, వాణిశ్రీ ఉన్నారు. రచన : వీటూరి, సంగీతం : కోదండ పాణి, దర్శకుడు : జి. విశ్వనాథం, నిర్వహణ : ఎస్. భావనారాయణ. వీరు యిటీవలనే వారం రోజుల పాటు నాగార్జునసాగర్‌లో ఔట్‌డోర్ షూటింగు జరిపి వచ్చారు. కాంతారావు యీ చిత్రంలో ఏడు రకాల పాత్ర పోషణ చెయ్యడం ఒక విశేషం !

శ్రీకాకుళ ఆంధ్ర మహావిష్ణు కథ

శ్రీ శంభూ ఫిలిమ్స్‌వారి "శ్రీకాకుళ ఆంధ్ర మహావిష్ణు కథ" చిత్రం తాలూకు మొదటి షూటింగు షెడ్యూలు పూర్తి అయింది వాలుగు రోజులపాటు జరిగిన యీ దేవాలయం సెట్లో ఎన్ టి రామారావు, ఎస్ వి రంగారావు, రేలంగి జమున ఎల్ విజయలక్ష్మి గిరిజ, బాలయ్య మిక్కిలినేని దశరధరామిరెడ్డి దగుబాటి రాఘవయ్య చౌదరి పాల్గొన్నారు 'జయ శ్రీకాకుళ దేవా' అనే గీతం పి లీల బృందం పాడినది ఎల్ విజయలక్ష్మిపైనా, శ్రీరాగముతో మాధవపెద్ది సత్యం పాడిన సుజనరక్షా దీక్ష అనే పద్యం ఎస్ వి రంగారావుపైనా చిత్రీకరించారు చిత్రం కథలో వచ్చే మూడు ముఖ్య దృశ్యాలను కూడా యీ సెట్లో తీశారు

శ్రీ కృష్ణ పాండవీయం

హిడింబి, భీముల కళ్యాణం శ్రీకృష్ణభగవానుని సన్నిధిలో అగ్నిసాక్షిగా జరుగుతున్నది ధర్మజుడు, అర్జునుడు నకుల సహదేవులు అక్కడ ఉన్నారు కుంతీదేవి వస్తూ, "కృష్ణయ్యా, భీమయ్యను ఆశీర్వదించి అక్షింతలు వేయించావా ! సర్వలోక కళ్యాణ కారణుడ మయిన నీ కళ్యాణ మెప్పుడు ? కళ్ళారా చూచి మేము తరించే దెప్పుడు ?" అడిగింది శ్రీ కృష్ణపరమాత్మ మందహాసం చేశాడు

ఈనెల మొదటి తేదీన యిది వాహినీలోని ఆరవ ఫ్లోర్‌లో చిత్రీకరించారు రుక్మిణిగా కె ఆర్ విజయ ఆమె అంతరంగిక సఖిగా గీతాంజలి, కుంతిదేవిగా ఎస్ వరలక్ష్మి, హిడింబిగా కుమారి రత్న, ధర్మజునిగా బాలయ్య, భీమునిగా ఉదయ కుమార్, అర్జునుడిగా శోభన్‌బాబు, శ్రీకృష్ణ—దుర్యోధన భూమికలను ఎన్ టి ఆర్ పోషిస్తున్నారు ఈ చిత్రం తాలూకు షూటింగు ప్రతినెల మొదటితేదీ నుంచి పదవ తేదీ వరకు జరుగుతున్నదీ ఇంతవరకు పది రీళ్ళు పూర్తయింది రచన సముద్రాల రాఘవాచార్య, సంగీతం టి వి రాజు, నృత్యాలు : వెంపటి సత్యం. కళ టి వి ఎస్ శర్మ, కెమెరా : రవికాంత్, దర్శకత్వం



'ప్రతిజ్ఞా పాలన'లో రాజశ్రీ

చిత్రలహరి

ఎన్ టి రామారావు, నిర్మాత ఎస్ త్రివిక్రమ రావు ఈ చిత్రం తమిళంలో కూడ తయారవుతున్నది

చంద్రహాస

సైన్యాధిపతి భేతాళవర్మ చంద్రహాసుని మహారాజ సమక్షానికి తీసుకువచ్చాడు

రాజ మొహం ఆనందంతో వెలిగింది "భేతాళ వర్మా, సమయానికి వచ్చావు" అన్నాడు

దుష్టబుద్ధి తెల్లబోయినాడు ఆశ్చర్యం అతడిని అలుముకున్నది "చంద్రహాసా !" అంటూ దగ్గరికి వచ్చి పదే పదే చూడసాగాడు

"మామయ్యగారూ !" అన్నాడు చంద్రహాస

"నే నాజా ఎంచిన కార్యం నిర్వర్తించకుండా నీవెందుకొచ్చావు ఇక్కడికి ?" తీవ్రంగా చూస్తూ అడిగాడు

"నేనుగా రాలేదు మామయ్యగారూ ! కాళికాలయానికి వెళ్తుంటే ఈ సేనానాయకుడు, రాజభటులు నన్ను నిర్బంధించి మహారాజాగారి ఆజ్ఞ అని తీసుకొచ్చారు"

తను తలచింది ఒకటయితే, జరిగినది వేరొకటి మాట చెదురుతున్నది దుష్టబుద్ధికి "మరి నీ కర్తవ్యం ?" అడిగాడు

"మహారాజుగారి నిర్బంధం ఎందుకో తెలుసుకు ఇప్పుడే వెళ్లి మదనుని కలుసుకుంటాను" వివరించాడు చంద్రహాస

"మదనుణ్ణి కలుసుకోవడం ఏమిటి ?"

"నేను రాజాజ్ఞ తిరస్కరించబోతే, మదనుడు నన్ను పొమ్మని, తానే కాళికాలయానికి వెళ్లాడు !"

దుష్టబుద్ధికి ప్రాణం పోతున్నట్లయింది "ఆఁ, మా మదనుడా ! కాళికాలయానికి వెళ్లాడా ?" ఆతృత పెరిగిపోతున్నది

"అవును, మామయ్యగారూ !"

"మదనా, మదనా !" అంటూ కేకలుపెడుతూ, పడిపడిగా బయటికి పరుగెత్తాడు దుష్టబుద్ధి

చంద్రహాసకు ఏమీ స్ఫురించడంలేదు జరుగుతున్నదంతా గజిబిజిగా కనిపించుతున్నది "ఏమిటీ అన్యాయం మహారాజా ! మామగారు ఎందుకు ఆక్రోశిస్తూ వెళ్లిపోయారో నాకు అర్థం కావడం లేదు"

"ఏ దుర్మార్గానికో ?" అన్నాడు రాజు

"నన్ను క్షమించండి ముందు నా కర్తవ్యం నిర్వర్తించి, తర్వాత మీ దర్శనానికి వస్తాను శలవు !" అంటూ చంద్రహాస ఆతృతగా వీధివేపు బయలుదేరాడు



'ముగ్గురు మొనగాళ్లు–మూడు హత్యలు'లో సావిత్రి, ఎం జి ఆర్.

ఈ సన్నివేశం విక్రమ్ ప్రొడక్షన్స్ వారి "చంద్రహాస" చిత్రంలోనిది గుమ్మడి, హరనాథ్, కృష్ణకుమారి పండరీబాయి, సత్యనారాయణ ముఖ్య భూమికలు పోషించిన ఈ చిత్రం విక్రమ్ స్టూడియోలో నిర్మించబడింది నిర్మాత, దర్శకుడు బి ఎస్ రంగా, అసోసియేట్ డైరెక్టర్స్ టి దయాసాగర్ కె ధర్మరాజ్, సంగీతం యస్ హనుమంతరావు.

రాజభక్తి

శివశక్తి మూవీస్‌వారు కొత్త తరహాలో నిర్మించుతున్న సాహసోపేత జానపద చిత్రానికి "రాజభక్తి" అని నామకరణం చేశారు గతంలో

వటోన్ అని పేరు పెట్టారు. అది మార్చి ప్పుడు 'రాజభక్తి' పేరు ఖాయం చేశారు.

"జాబిలి, చీకట్లో వందమామ
విచ్చిడిం పోతావా మందయ్యామామ"

కొనరాజు వ్రాసిన యీ గీతం ఎ. పుశీల పాడి ఏప్రిల్ 11, 12 తేదీలలో వీనస్ స్టూడి లో రాజశ్రీ, బాలకృష్ణలపై చిత్రీకరించారు రాజభక్తిలోనిదే మరొక పాట "రమ్మంటే వాడు మగవాడేనా, రాను పొమ్మంటే విడిచేది గాలేనా!" అనేది తన సహజ మధురగళముతో వయ్యాల నూపే సంగతులు వేసి జానకి ఆల పించింది—13 వ తేదీన రాజశ్రీ, కాంతారావులపై చిత్రీకరించారు ఈ రెండు పాటలకు స్వరకర్త, చిత్ర దర్శకుడు ఎస్ వి కోదండపాణి ప్రతిభా వంతంగా వాటిని చిత్రీకరించినది యువదర్శకుడు ఎస్. ఆర్. పుట్టన్న (శర్మ).



'సింగపూర్ సి. ఐ. డి.' లో సరోజాదేవి.

రాజశ్రీ, కాంతారావు, నాగభూషణం, బాల కృష్ణ, రాజ్ బాబు, ధూళిపాళ, ఏ. వి. సుబ్బారావు (జూ), ఉదయలక్ష్మి, వాణిశ్రీ, కొత్తనటి దేవిక మదలయినవారు నటించుతున్న యీ చిత్రానికి సంభాషణలు : ఆదుర్తి నరసింహమూర్తి, పాటలు: మల్లాది రామకృష్ణశాస్త్రి, ముళ్ళపూడి వెంకట రమణ, ఆరుద్ర, దాశరథి, కొసరాజు వ్రాశారు. ఇందులో ఈజిప్ట్ వస్తాదు యూసఫ్‌ను పరి చయం చేస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శ్రీ డి. బి. నారాయణ. యూసఫ్‌తో నటుడు శ్రీ కాంతారావు నిర్విరామంగా పోరాడే సన్ని వేశం ఈ చిత్రంలో గల ప్రత్యేకతల్లో ఒకటి!

ప్రభాకర రెడ్డి

శ్రీ ఎం. ప్రభాకరరెడ్డి ఉత్సాహవంతుడయిన యువనటుడు. ఇచ్చిన పాత్రను అర్థం చేసుకుని అవధుల మేరకు పోషించగల నేర్పూ, పాత్రోచిత కృషి ఉన్నవి. ఇపుడు రాబోతున్న పిలువాహా,


వస్తున్నది
యస్.ఆర్.మూవీస్ వారి
ప్రమీలార్జునీయము
దర్శకుడు
యం.మల్లిఖార్జునరావు
నిర్మాతలు
ఆదిబాబు • నాగమణి
రచన పింగళినాగేంద్రరావు • సంగీతం పెండ్యాల • ఛాయ రవికాంత్, రహిమాన్
కళ గోఖలే • నృత్యం-వెంపటి, హీరాలాల్
వాహిని విడుదల
నైజాం: ఉషా ఫిలిమ్స్, సికింద్రాబాద్ - మైసూరు, శారదా మూవీస్ బెంగుళూరు.

చిత్రలహరి

పి ఏ పి చిత్రం, ఇల్లాలు చిత్రాలలో ఆయన ధరించిన పాత్రలు విశిష్టమైనవి, వైవిధ్యం గలవీను. వాటిలో ముఖ్యంగా "వీలునామా"లో శ్రీ ప్రభాకరరెడ్డి పోషించిన వేషం కొత్త తరహాకు చెందినదనీ, పోషణలో దానికొక ప్రత్యేకత తెనుక వచ్చారనీ, రషెస్ చూసిన వారు అంటున్నారు అలాంటి సమర్థత ఈ యువకునిలో వున్నది

పరమానందయ్య శిష్యులు

శ్రీదేవి ప్రొడక్షన్స్‌వారి "పరమానందయ్య శిష్యుల కథ" చిత్రానికి మే నెల 10 వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు వీనస్ స్టూడియోలో ప్రారంభం జరిగింది పరిశ్రమకు సంబంధించిన పలువురు ప్రముఖులు ప్రారంభానికి హాజరయినారు శ్రీ యస్ త్రివిక్రమరావు పూజచేసి, హారతి వెలిగించారు పూర్ణా పిక్చర్స్ అధినేత శ్రీ కామరాజు కెమెరా స్విచ్ ఆన్ చేయగా ప్రధాన నటుడు శ్రీ యన్ టి రామారావు క్లాప్ కొట్టారు

కైలాసగిరిపై పరమశివుడు తపోనిష్ఠలో ధ్యానమగ్నుడయి వున్నాడు ప్రక్కన వున్న పార్వతి ప్రశాంత దృక్కులతో పరి ఘటిస్తున్నది. యక్షకన్య చిత్రలేఖ తన చెలులతో వచ్చి, పుష్పార్చనము చేస్తూ నటనమాడు తున్నది ముహూర్తపు షాట్‌లో యీ దృశ్యం చిత్రీకరించారు

పరమేశునిగా యువనటుడు శోభన్‌బాబు, పార్వతిగా కొత్తనటి లక్ష్మిదేవి, చిత్రలేఖగా వర్ధమానతార కుమారి కె ఆర్ విజయ నటిస్తున్నారు శివుడు యిలానే వుండే వాడేమో అనిపించేంత హుందాగా, చక్కగా వున్నాడు శోభన్ చిత్రంలో నటిస్తున్న నటీనటులకు నిర్మాత శ్రీ తోట సుబ్బారావు పూలమాలలు వేసి సత్కరించారు

పద్మశ్రీ నాగయ్య, ముక్కామల, పద్మనాభం, రాజబాబు, అల్లురామలింగయ్య, రామకోటి, రామచంద్రరావు, సత్యం, ప్రసాద్, వంగర, సత్యనారాయణ, జగ్గారావు ఎల్ విజయలక్ష్మి, ఛాయాదేవి, సబితాదేవి మొదలయిన వారు కూడ తారాగణంలో వున్నారు రచన సదాశివబ్రహ్మం, సంగీతం: ఘంటసాల, నృత్యాలు వెంపటి సత్యం, కూర్పు: బి గోపాలరావు, ప్రొడక్షన్ నిర్వహణ చిట్టూరి శాంతి, కళ: వాలి, కెమెరా పి నాగేశ్వరరావు నిర్వహిస్తున్న యీ జానపద పౌరాణిక చిత్రానికి దర్శకులు శ్రీ సి పుల్లయ్య యక్షకన్య చిత్రలేఖకు వేసిన కాస్ట్యూమ్స్‌లో ప్రత్యేకత గోచరిస్తుంది నారాయణమూర్తిగారి (కాస్ట్యూమ్స్)లో పని తనం కనిపిస్తున్నది.

సి ఐ డి

మే 8వ తేదీన వాహినీ స్టూడియోలోని నాలుగవ ఫ్లోర్‌లోకి వెళ్లాను అక్కడ విజయా ప్రొడక్షన్స్ వారి కొత్త సాంఘిక చిత్రం "సి ఐ డి" షూటింగ్ జరుగుతున్నది సెట్లో కుమారి జమున కనిపించింది అప్పుడే తలంటి పోసుకున్నట్లున్న కురులతో, గోధుమ రంగు సిల్కు చీరలో మామూలు కన్న మరింత అందంగా అగుపించింది "బావున్నారా?" అంటూ వచ్చింది ఆమె యీచిత్రంలో కథానాయికి యింటి వెనుక భాగం సెట్ అది. [illegible]




ఉగాది ఉత్సవసందర్భమున శ్రీ ఎన్ టి రామారావు ఐ సి ఎఫ్ లో ఏర్పరచిన సమావేశమునుద్దేశించి మాట్లాడారు

కెన్స్‌తో ప్రకృతి అంతా అక్కడే వున్నట్లుంది కళా దర్శకుడు కృష్ణారావు ఆ అందానికి కారకుడు

మొదటి షూటింగ్ షెడ్యూలు ఐదు రోజులపాటు సాగింది ఇందులో రెండు గీతాలు పింగళి నాగేంద్రరావు వ్రాసినవి కుమారి జమునతో చిత్రీకరించారు యస్ వి రంగారావు, గుమ్మడి, రమణారెడ్డి, పండరీబాయి తారాగణంలో మిగిలిన ముఖ్యులు సంభాషణలు, డి వి నరసరాజు వ్రాశారు సంగీతం ఘంటసాల, కెమెరా మాధవ్ బుల్‌బులే దర్శకత్వం తాపీచాణక్య, నిర్మాతలు: శ్రీయుతుల నాగిరెడ్డి, చక్రపాణి

—మోహన్ కుమార్



భారతప్రభుత్వం వార్తాపత్రికల రిజిస్ట్రార్ బ్రిగేడియర్ శ్రీ ఆర్ శ్రీనివాసన్ కుమార్తె బి హెచ్ సావిత్రి (బి ఎ)కి, కలకత్తాలోవున్న ఇండియన్ ఆయిల్ రిఫైనరీలో అసిస్టెంట్ ఇంజనీర్ బి టి కె బాలసుబ్రహ్మణ్యన్‌కు వివాహం ఎడ్వర్డ్స్ ఎలియట్స్ రోడ్డులోని ఒక హోటల్‌లో వైభవోపేతంగా ఇటీవలనే జరిగింది పుర ప్రముఖులు వివాహానికివచ్చి వధూవరులను ఆశీర్వదించారు [illegible]

చిత్తరంజన్‌లో ఆంధ్రసేవాసమితి వారు ఉగాది సందర్భంలో జరిగిన వేడుకలతోపాటు తెలుగు ప్రయిమరీ స్కూలు ఒకటి ప్రారంభించారు. దాని పేరు 'శారదా విద్యాలయం'

*   *   *

ఉయ్యూరు శ్రీ లలితకళాసమితి 8వ వార్షికోత్సవమునకు అరుదెంచిన ఆంధ్రప్రదేశ్ సాంస్కృతికశాఖామాత్యులు, వుయ్యూరు కుమార

వార్తలు-విశేషాలు

రాజా శ్రీ యం. ఆర్. అప్పారావుగారికి వుయ్యూరు ప్రజానీకం ఘనస్వాగతమిచ్చింది. అనేక సంస్థలు, వ్యక్తులు సన్మానపత్రాలు సమర్పించి పూలమాలలతో ముంచివేసిరి. (ఒ. వి.)

అభినందన సభ

స్థానిక శ్రీ సూర్యరాయా ఆర్ట్స్‌వారు ఇటీవల వేవారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో నాణ్యతకు ప్రథమ బహుమతి పొందిన శ్రీ దేవరపల్లి సత్యనారాయణరావు (సూర్యహౌస్ పెంట్సు, పిఠాపురం)ను, ఆంధ్రసచిత్ర వారపత్రిక దీపావళి కథల పోటీలో ప్రథమ బహుమతి అందుకున్న శ్రీ నలాది ప్రభంజనస్వామిని అభినందించారు.

సభాధ్యక్షులు డా. తణికెళ్ళ సత్యనారాయణగారు శ్రీ సూర్యరాయ ఆర్ట్స్ ఇలాంటి అభినందన సభలు ఏర్పాటు చేస్తున్నందుకు తమ హర్షం వెలిబుచ్చారు.

శ్రీ ఆవంత్స సోమసుందరం, గత ఇరవై యేళ్ళుగా శ్రీ సత్యనారాయణరావు చేస్తున్న కృషిని సమీక్షిస్తూ, అఖిల భారత స్థాయిలో ప్రథమ బహుమతి పొందడం, మొత్తం ఆంధ్రదేశమంతా ప్రత్యేకంగా పిఠాపురవాసులమైన మనం, గర్వించదగిన విషయం అన్నారు. శ్రీ ప్రభంజనస్వామికి తమ కథకు ప్రథమ బహుమతి పొందినందుకు అభినందించారు

శ్రీ కామఋషి సత్యనారాయణవర్మ ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు తమ హర్షామోదాలు వెలిబుచ్చి గ్రహీతలను అభినందించారు

సుమారు 100 మంది పట్టణ ప్రముఖులూ, కళాకారులూ హాజరైన ఈ అభినందన సభ శ్రీ వడ్డాది వందన సమర్పణతో ముగిసింది ★



"ఆకాశరామన్న"లో

ఎల్. విజయలక్ష్మి

రచయితలకు మనవి

మా కార్యాలయం చేరే ప్రతి రచనతోనూ దాని రచయితగాని, రచయిత్రిగాని అది తమ స్వంత రచనేననీ, దేనికీ అనుకరణ కాదనీ, హామీ వ్రాసి పంపాలి. ఇటువంటి హామీలేని రచనలను ప్రచురణకి స్వీకరించలేము.

సంపాదకుడు
ఆంధ్రసచిత్రవారపత్రిక

ప్రత్యుపకారం
(మరికొన్ని కథలు)

(రచన : వి. యస్. అవధాని, ప్రచురణ : ఎం. శేషాచలం అండ్ కో, మద్రాసు—మచిలీపట్టణం—సికింద్రాబాదు. పన్నెండు కథలు సాదా ప్రతి : రు. 2—00 మేలు ప్రతి. రు. 3—00)

డిసెంబరు, 1964 లో ప్రచురించి ఈ పుస్తకాన్ని సంక్రాంతి శుభాకాంక్షలతో పాఠకులకు సమర్పించారు రచయిత

'ప్రత్యుపకారం' అని పుస్తకం పైన టైటిలు పెట్టటంతోను, లోపల 'ప్రత్యుపకారం—మరికొన్ని కథలూ' అని వ్రాయడంవల్లనూ—రచయితకు యీ సంపుటిలో నచ్చిన కథ అదనీ, దానిని ఆయన గొప్పదని భావించి ఉండాలేమోనని వూహించాను. లేక మొట్ట మొదటి కథ గనుక ఆపేరు పెట్టి ఉండవచ్చు

'ప్రత్యుపకారం' చాలా లోపాలున్న కథ ఈ సంపుటిలో ఉన్న కథల్లో అది మంచిదికాదు. ఇంతకన్న 'కరణంగారి కథ' అంత్యంలో తొందరపాటు చూపినా—మంచి కథ. తన పాలం తనఖా వ్యవహారంలో ఫోర్జరీ చేశాడని, జమీందారు కరణంమీద కేసు పెడతాడు—అన్ని సాక్ష్యాలు కరణంకు వ్యతిరేకంగానే ఉంటై. అతనికి శిక్ష పడుతుంది జమీందారు తను పొరపడ్డానని హైకోర్టుకు అర్జీ పెడ్తాడు అప్పటికే కరణం జైలులో మరణిస్తాడు

ఈకథ ఆసాంతం చక్కని వేగంతో నడుస్తుంది అనవసరపు విషయాలేవీ యిందులో లేవు

మిగతా కథల్లో మూడు కథలు తండ్రులు, పరిగా చూడక బాధలకు గురి అయ్యేకొడుకులకథలు

'హంసపాదు' కూతురికి సంబంధం కుదిరినా గాని, పెళ్లి చేయటానికి యిష్టపడని తండ్రి కథ—ఆమెను చదివించి ఆమెను తన కాళ్లమీద తనని నిలబెట్టాలని

'సంక్రాంతి పురుషుడు రైతు రామయ్య' అన్న కథలో—క్రైస్తవుల ఆస్పత్రికి పురుడు పోసుకోవటానికి వెళ్లిన హిందూస్త్రీకి మతం యివ్వటం సంగతి ప్రస్తావించారు దానికీ మూల కథకూ ఎక్కువ సంబంధం ఉన్నట్లు లేదు అలా ఉంటే బాగుండేది

మిగతా కథలు చదివినంతసేపూ విసుగుపుట్టేవి కావు

రచయితకు భాషమీద ప్రాబల్యం ఉంది భావాన్ని వ్యక్తపరచటానికి ఎక్కడా కుస్తీ పట్టినట్లు కనిపించదు మాటలకోసం వెతుకులాడినట్లు కనపడదు

నిత్యజీవితంలో ఎన్నో రకాల సంఘటనలను చూస్తూంటాం మనం వాటిల్లోంచే మంచి కథలకూ యితివృత్తాలు పుడతయ్ అలాటి సంఘటనలను, అలా మన మెరిగిఉన్న వ్యక్తులను తీసుకునే విసుగు పుట్టకుండా కథా కథనం సాగించారు అవధానిగారు

మనం నిత్యం చూసే సంఘటన మంచి కథ కావాలంటే భాషా చాతురి మాత్రం చాలదు దాన్ని కథగా మలిచే నేర్పు కావాలి.

స. ★

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6&7 Thambuchetty Stre[et]
Madras-1. Phone: 29766 & 23713. Chief Editor S. Sambhu Prasad.



పల్లెపడుచు

ఫోటో: [illegible]

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.